
ఆంధ్రసచిత్రవారపత్రిక



ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY



చిత్రకథ : బాపు

మంచిగ మంచిరె మాధవం మాధవం......


వస్తున్నది
వాహినీ వారి
విశిష్ట
జానపద చిత్రం
రాజమకుటం
నిర్మాత · దర్శకుడు
బి.యన్.రెడ్డి

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 20

27-1-60
బుధవారం

వికారి పుష్య బహుళ చతుర్దశి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం

శ్రీప్రొడక్షన్స్‌వారి 'శాంతినివాసం'లో

రాజసులోచన.

ప్రతిక్రియలో ప్రణయం	— 5
మారిపోయిన వ్యక్తి	— 8
చిన్న సమస్య	— 9
మా ఢిల్లీ లేఖ	— 14
తెలుగువెలుగులు	— 16
దొంగ	— 17
సుభద్రాసదన్	— 24
హరివంశము	— 28
ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రివర్గం	— 32
అక్షరవనం	— ?4
బాలసాహితి	— 40
కథలాంటి కథ	— 43
రాశిఫలాలు	— 45
వనితాలోకం	— 48
సుందరత. సజీవనం	— 49
అత్తా కోడళ్ళు	— 51
పాకశాల	— 53
సినిమా	— 56
పుస్తకసమీక్ష	— 62
క్రీడారంగం	— 63
నుడికట్టు	— 64

ఉత్తరాలు

సంక్రాంతి సంచిక

ఆర్ట్స్ సంక్రాంతి ప్రత్యేక సంచిక ముఖ్యంగా సినీ నటీనటులకే ప్రత్యేకించబడిన దనుకుంటాను. వెండితెర నటీనటులంటే పాఠకులలో ఎక్కువ మందికి మోజెక్కువని మీరు ఎలాగయితేనేం గ్రహించేరు. బొమ్మలెన్నో వేయించి, అచ్చు కొట్టేసినారు.

ఏడాదికేడాదికీ పత్రిక స్థాయి దిగజారిపోతూంది. ఇప్పుడు ప్రచురింపబడుతున్నవి కథలేనా అని అనుమానంగా ఉంది. మంచి కథలు ప్రచురించరాదూ?

పి. శ్రీ వేంకటేశ్వరరావు,
బొబ్బిలి.

* * *

ఈ సంవత్సరపు సంక్రాంతి సంచిక అద్భుతమైనదిగా నున్నది.

చక్రవర్తి సంతానం,
తిరుచ్చిరపల్లి.

* * *

సంక్రాంతి సంచిక చాలా బాగున్నది. వేంకటేశ్వరుని చిత్రాలు చాలా బాగున్నాయి. నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, భానుమతిగార్ల వ్యాసాలు మంచిరసవంతముగా ఉన్నాయి.

ఎమ్. వి. గోపాలరావు,
మద్రాసు.

* * *

దైవం, స్వర్గం

"దైవం - స్వర్గం" అనే శీర్షిక చూడగానే నాగేశ్వరరావుగారు ఏదో వేదాంత ధోరణిలో వ్రాశారనుకున్నాను. తీరా చదివిన తర్వాత నా అభిప్రాయం సరికాదని తెలిసింది. ప్రతివారూ తమ వృత్తి బాగా లేదనీ ఎదటివారి వృత్తి ఉత్తమమైందని అనుకునే ఈ రోజులలో శ్రీ నాగేశ్వరరావుగారు గర్వంగా తమ వృత్తి తమకు నచ్చిందని వ్రాయడం మెచ్చుకోదగినది.

[illegible],
[illegible].

* * *


నాగేశ్వరరావుగారు వ్రాసిన "దైవం - స్వర్గం" లో "నా కళ నాకు సర్వస్వం, నేను నా కళను ఆరాధించే ప్రదేశమే స్వర్గం" అను మాటలు చదవగానే [illegible] [illegible] [illegible]. [illegible] అత్యంత [illegible], [illegible] నాగేశ్వరరావుగారిలో కూడ [illegible] ఒక [illegible]. [illegible] వ్యాసాలను [illegible] మీ పత్రికను [illegible].

[illegible],
[illegible].

* * *

మీరు ప్రత్యేక ఆకర్షణతో ప్రచురించిన సంక్రాంతి సంచిక మాని

(55-పేజీ చూడండి)



65 వ కాంగ్రెస్ మహాసభ బెంగుళూరులో జరిగింది. కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లుతున్న శ్రీమతి ఇందిరాగాంధీ, కొత్తఅధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రధాని శ్రీ స్వామీ, శ్రీ హెచ్. కె. వీరన్నగా

65 వ కాంగ్రెసు మహాసభ



[illegible]

ప్రతిక్రియలో ప్రణయం

ఎమ్. లీలాకుమారి

పందిట్లో భోజనాలకి విస్తళ్ళు వేస్తున్నారు. పెద్దమనుషులు హడావిడిగా ఇటూఅటూ తిరుగుతున్నారు. "ఏమండీ, పెళ్ళివారిని పిలిచివచ్చారా ఎవరన్నా?" మోహనరావు గారు కేకేశారు. అదివిన్న రుక్మిణమ్మ గబగబా లోపలికిపోయి చిన్నకూతురు లలితని పిలిచి "నువ్వెళ్ళి కాస్త విడిదిలో వాళ్ళందరికీ బొట్టు పెట్టి భోజనానికి రమ్మని చెప్పిరామ్మా. నేను పనిలో వున్నాను," అన్నది. "సరే" నని బయలుదేరింది లలిత.

మోహనరావుగారికి ఇద్దరు కూతుళ్ళు. కొడుకులు లేరు. పెద్దకూతురు పద్మ. పెళ్ళి రాత్రే జరిగింది. పద్మ ఇంటరుప్యాసైంది. చిన్నమ్మాయి లలిత ఆయేడే స్కూలు ఫైనలు ప్యాసై కాలేజీలో చేరింది. లలిత ఒక్కముక్కలో చెప్పాలంటే చక్కనిచుక్క. పద్మకంటే బాగా పసిమిఛాయ కలది. పదహారేళ్ళ పడుచు. నీలం జరీగళ్ళ పావడామీద జరీపూల పచ్చటి వోణీవేసుకుంది. పొడుగాటిజడ చివరకుచ్చులు బరువుగా వేళ్ళాడుతున్నాయి. తలత్రిప్పినప్పుడల్లా జూకాలు తాళం వేస్తున్నట్లు కదులుతున్నాయి. మెళ్ళో చిన్న నెక్లెసు, చేతులకి రెండేసి జతలగాజులు వున్నాయి. పెద్ద పెద్దకళ్ళు సూటిగా చూస్తూ వుంటాయి. పచ్చనిపాదాలపై పావడాకుచ్చెళ్ళు నాట్యమాడుతుండగా ఒక చేత్తో కుంకుమ భరిణ పట్టుకుని, రెండో చేత్తో ముందుకి వేసుకున్న కుచ్చిళ్ళు సర్దుకుంటూ విడిదికి బయలుదేరింది. విడిది ఎక్కువదూరం లేకపోయినా మండుటెండలో నడిచిరావటంవల్ల మొహమంతా చెమట పట్టింది. నుదుటఉన్న చెమట తుడుచుకుంటూ విడిదిలో అడుగుపెట్టింది లలిత. పెళ్ళివారందరూ ఇంకా భోజనానికి పిలుపు రాలేదేమా అని ఎదురుచూస్తూ తలోమూలా కూచుని కబుర్లు చెప్పుకుంటున్నారు. పెళ్ళికొడుకు మధ్య మధ్య కాఫీపానీయం సేవిస్తూ స్నేహితులతో పేకాట ఆడుతున్నాడు.

లలిత మెల్లిగా ఆడవాళ్ళున్నచోటికి వెళ్ళి పెళ్ళికొడుకు తల్లిగారితో "భోజనాలకి రమ్మన్నారండీ మిమ్మల్ని" అంటూ అందరికి బొట్టు పెట్టింది. 'అలాగే వస్తున్నామమ్మా" అన్నదావిడ. అమ్మయ్య వచ్చిన పని అయింది కదా అని వెనుతిరిగి బయలుదేరింది లలిత. గుమ్మం దగ్గర బల్లమీద పెళ్ళికొడుకు పినతండ్రి కొడుకు కృష్ణ కూచుని వున్నాడు. మొన్నీమధ్యనే బి. ఏ. ప్యాసయ్యాడు. ఎప్పుడూ అందర్నీ నవ్విస్తూ నవ్వుతూ చలాకీగా వుంటాడు. కృష్ణ తల వంచుకుని పోతున్న లలితను చూసి "ఏమండీ ఆడవాళ్ళని పిలిచి వెళ్ళిపోతున్నారు. మాకు ఇవాళ శివరాత్రేనా?" అన్నాడు నవ్వుతూ. పోతున్నదల్లా చటుక్కున ఆగి తలెత్తి చూసింది లలిత. అతను భారీగా, చామనచాయగా వున్నాడు. కళ్ళలో చిలిపితనం చిందులుత్రొక్కుతోంది. బ్లూ పాంట్ లైట్ బ్లూ బుష్‌కోటు వేసుకొని ఆమె కళ్ళకి ఎంతో అందంగా కనిపించాడు. చెదరిన జుట్టు మొహంమీద పడుతోంది. లలిత చాలా గడసరి. మాటకి మాట తకిమని మొహంమీద కొట్టినట్లు జవాబు చెప్తుంది, ఎవరితోనూ మాట పడదు.

వెంటనే "ఆడవాళ్ళకయితే బొట్టు పెట్టాను. మరి మీకూ కూడా"... అంది. "ఆ–ఆ...దయచేసి ఆ పనిమాత్రం చెయ్యకండి. ఊరికే రమ్మని చెప్పే [illegible]" అన్నాడు కృష్ణ. మరేమీ మాట్లాడకుండా వెళ్ళిపోయింది ఇంటికి. కాని ఆ అబ్బాయే మనసులో మెదులుతున్నాడు. 'ఎంత చిలిపివాడు' అని నవ్వుకుంది లలిత.

భోజనాలు అయాయి. అందరూ చేతులు కడుక్కుని వస్తున్నారు. అక్కడే ద్వారం దగ్గరనుంచుని లలితే అందరికీ కిళ్ళీలను అందిస్తోంది. ఇంతలో పెళ్ళికొడుకూ, కృష్ణ ఒకరి వెనుక ఒకరు వచ్చారు. వాళ్ళిద్దరికి తను ప్రత్యేకంగా పచ్చిమిరపకాయలు వేసి కట్టిన కిళ్ళీ లందించింది ఇంకా చిలిపితనం పోని లలిత. అతను ఆమె కళ్ళల్లోకి సూటిగా చూసి కిళ్ళీ తీసుకుని వెళ్ళిపోయాడు. ఆమె వళ్ళు ఝల్లుమంది ఎందుకో.

అందరూ విడిదికి చేరారు. కృష్ణ ఆలోచిస్తూ కిళ్ళీ నోట్లో వేసుకుని నములుతున్నాడు. 'అబ్బా! ఇదేమిటి కిళ్ళీ ఇంత కారంగావుంది' అని చటుక్కున ఉమ్మేశాడు. అందులో సీమ మిరపకాయ అతన్ని వెక్కిరిస్తూ కనిపించింది. "హాయ్. భగవాన్" అనుకున్నాడు కృష్ణ. ఈ పనిచేసినదెవరో తెలుసుకోటానికి ఎక్కువసేపు పట్టలేదతనికి. [illegible]అయ్యిమంటోంది. సీమ మిరపకాయ అయ్యో. సామాన్యమా మరి?



★ ప్రతిక్రియలో ప్రణయం ★

పంచదార తినగాతినగా ఒక గంటకి కొద్దిగా బాధ ఉపశమించింది. పెళ్ళికొడుకు తెలివి కలవాడవటంవల్ల కొద్దిగా కారం తగలగానే వుమ్మేశాడు. లలితని తలుచుకుంటూ తినటం వల్ల కృష్ణ బాగా నమిలేశాడు పాపం. 'ఈ పిల్ల ఏమో అనుకున్నానుకాని భలే గడుసుదే. నా దుంప తెంపింది. దీనికి ప్రతిక్రియచేసి తీరవలసిందే' అని నిశ్చయించుకున్నాడు.

మూడో రోజు అక్కతో మూడునిద్రలకి పెళ్ళివారి వూరు వెళ్ళింది లలిత. కృష్ణకి ఎప్పుడూ ఒకటే ఆలోచన, ఎలా ఆమెనేడిపించటం. ఇంతకంటె మంచిసమయం దొరకదు. ఆ వూరెళ్ళిన మరునాడు మధ్యాహ్నం పద్మ నిద్రపోతోంది. పెళ్లికొడుకు స్నేహితులు కారమ్స్ ఆడుతున్నారు. చుట్టాలందరూ ఎండకి చాపచుట్టల్లా పడ్డారు. లలితకి నిద్ర రాలేదు. ఏమీ తోచటల్లేదు. హాల్లో వాలుకుర్చీలో పడుకుని ఏదో పుస్తకం చదువుకుంటోంది. ఇంతలో ఏదో పనిమీద హాల్లోకి రాబోయి కృష్ణ ఆమెను చూస్తూ అలాగే నిలబడిపోయాడు. తెల్లటి పట్టు పరికిణీ జార్జెటువోణీ వేసుకుంది. ఎఱ్ఱటి జాకెట్టు తొడిగి ఒయ్యారంగా వరిగి కూర్చుంది. తలనిండా మల్లెపూలు పరిమళాన్ని నలుదిక్కుల వెదజల్లుతున్నాయి. తెరచివున్న తలుపులోనించి వెచ్చటిగాలి వస్తోంది. ఆ గాలికి ఆమె ముంగురులు ఫాలభాగంతో సయ్యాటలాడుతున్నాయి. కథ రసపట్టులో వుండటంవల్ల ఆమె దాదాపు పరిసరాల్నే మర్చిపోయింది. సోగదేలిన ఆమె కాటుక కళ్లు పుస్తకంలోని అక్షరాల్నే దీక్షగా చూస్తున్నాయి. అబ్బ! అజంతాశిల్పాన్ని జ్ఞప్తికి తెస్తోంది. ఈ అందం అంతా ఎవరిసొత్తో, ఆ అదృష్టవంతుడెవరో అనుకుని నిట్టూర్చాడు కృష్ణ. వెంటనే అతనికి తన నిశ్చయం గుర్తుకొచ్చింది. తనవంత ఏడిపించింది ఈమేగా! అతని చిలిపిబుద్ధిలో ఒక ఆలోచన తటుక్కుమంది. నెమ్మదిగా అడుగులు వేస్తూ ఆమె వెనక్కి వచ్చి జడరిబ్బను కుర్చీ కోడుకి ముడివేసి గప్ చిప్ గా వెళ్ళిపోయాడు. కొంచెం సేపటికి ఏమీ ఎరగనట్టు హాల్లోకి వచ్చాడు. అతన్ని చూసి గబుక్కున లేవబోయింది లలిత. కాని జడ వెనక్కి లాగటంవల్ల కాలు మెలికపడి కుర్చీతో సహా క్రిందపడిపోయింది. కుర్చీకోడు నుదుటికి కొట్టుకుని కొద్దిగా రక్తం వచ్చింది. అరెరె, అంటూ వచ్చి ఆమెని లేవదీసి రిబ్బను విప్పేశాడు కృష్ణ. ఆమెకు తెలుసు ఈ పని ఎవరు చేసిందీ. మొహం కందగడ్డయింది. కళ్ళనించి రెండు కన్నీటి చుక్కలు కూడా రాలాయి పాపం! కృష్ణకూడా ఇంత జరుగుతుందనుకోలేదు. ఏదో తమాషా చేద్దామనుకున్నాడు కాని. వెంటనే తడిగుడ్డతో రక్తాన్ని తుడుస్తూ 'బాగా దెబ్బ తగిలిందా లలితా' అన్నాడు. 'ఏం సంతోషంగా వుందా? అన్నది ఉక్రోషంగా, అతని చేతిని విదిలిస్తూ. "లేదు లలితా! నన్ను క్షమించు" అన్నాడు కృష్ణ. అతనికళ్ళలో బాధతొంగిచూస్తోంది. ఆమెకి బాధ కలిగింది. "అయ్యో నేను చేస్తేకదా, అతను కూడా ఇలా చేశాడు" అనుకుని అక్కడినించి లేచిపోయింది దెబ్బ తడుముకుంటూ.

ఆరోజునించి కృష్ణ దిగులుగా వుంటున్నాడు. మునుపటిలాగ చలాకీగా మాట్లాడడం మానేశాడు. అతని మొహంలో చిలిపితనం స్థానే గాంభీర్యం ఆవరించింది. రేపు లలిత వెళ్ళిపోతుందనగా రాత్రి చల్లగాలికి ఆరుబయట మంచం వేసుకుని పడుకుంది. అప్పుడే బయటనుంచి వస్తున్న కృష్ణ ఆమెని చూసి దగ్గరకి వెళ్ళాడు. చందమామని చూస్తున్న లలిత ఉలిక్కిపడి అతన్ని చూసి లేచికూచుంది. భయంగా చుట్టుపక్కల చూడసాగింది ఎవరన్నా వున్నారేమోనని. "భయపడకు లలితా! నిన్ను నేనేమీ చెయ్యను. కాని నీకింకా నామీదకోపంపోలేదా! నీవు నన్ను క్షమిస్తే కాని నా మనసు శాంతించదు" అంటూ మంచంమీద కూచున్నాడు కృష్ణ. లలిత చటుక్కున లేచి నుంచుని "ఏమిటండీ ఇది ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారు?" అన్నది కోపంగా. "ఏమీ అనుకోరు గాని నా ప్రశ్నకు జవాబు చెప్పు లలితా!" అన్నాడు. అతని కళ్లల్లో ఎంతో ప్రాధేయత కనిపిస్తోంది. లలిత మాట్లాడకుండా నుంచుంది. "ఏం లలితా" అన్నాడు. ఆమెకన్నులు రెపరెపలాడాయి. పెదవుల మీద చిరునవ్వు విరిసింది. వెన్నెల కన్న మిన్నగావున్న ఆమె మధుర మందహాసం అతనికి స్పష్టంగా గోచరించింది. దాన్నిబట్టి ఆమె తన్ను క్షమించిందని గ్రహించి "నిజంగా....నిజంగా...నన్ను క్షమించావా లలితా!" అంటూ ఆమెచేతిని హృదయానికి హత్తుకున్నాడు. "ఎవరన్నా చూస్తారు. విడవండీ," అంటూ విడిలించుకుని లోపలికి తుర్రుమంది. కృష్ణ హృదయంలో వేయి వీణ లొక్కసారి మ్రోగినట్లయింది. చల్లని మలయమారుత మొకటి అతన్ని మృదువుగా తాకింది. అలాగే చిరునవ్వుతో నిద్రపోయాడు కృష్ణ.

* * *

లలితని తప్ప ఎవరినీ చేసుకోనని కృష్ణ పట్టుపట్టటంవల్ల ఆమెకూడా ఇష్టపడటం వల్ల రెండేళ్ళ తరువాత పెద్దల సమక్షంలో వైభవంగా వివాహం జరిగింది. శోభనం నాటరాత్రి మంచాన్నానుకుని తలవంచుకు నుంచున్న లలితను తన పక్కన కూర్చోపెట్టుకుంటూ "లలితా! నీవు చేసినదానికి కోపంవచ్చి నీకు ప్రతిక్రియ చేద్దామనుకున్నాను. అదే ప్రణయంగా మారి మన పరిణయం జరిపిస్తుందనుకోలేదు సుమా! నేను ఏ యువతికోసమయితే కలవరించానో ఆమె నాకు లభించింది. ఈ జీవితానికి ఇదిచాలు" అన్నాడు. ఆమె సిగ్గుతో తలవంచుకుంది. ఆకాశంలో ఒక తార తళుకుమంది చంద్రుణ్ణి చూసి. ★

మీకు నచ్చిన వ్యక్తి!


వ్యాసరచన పోటీ

ఉత్తమ వ్యాసాలకు 150 రూ. బహుమతి

మొదటి బహుమతి రూ. 75

రెండవ బహుమతి రూ. 50

మూడవ బహుమతి రూ. 25



భారత స్వాతంత్ర్య సమరకాలంలో ఆంధ్రదేశంలో రాజకీయరంగంలోనే కాక, మిగతా సాంస్కృతికరంగాలలో కూడా ఎందరో మహత్తరవ్యక్తు లుద్భవించి నిద్రాణమైన జాతిలో నవచైతన్యం పొడుకొలిపారు. వీరి కృషిఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం, ఆంధ్రులకు స్వరాష్ట్రం సిద్ధించాయి. పూర్వతరం నాయకులు, ఇతర మహావ్యక్తులు ఒకొక్కరే జీవనరంగంనుంచి నిష్క్రమించారు, నిష్క్రమిస్తున్నారు. అతిరథ, మహారథులలో ఒకరైన డా॥ పట్టాభిగారి మరణంతో ఈ నిష్క్రమణ దాదాపు పూర్తయినట్లే. ఇప్పుడు కొత్తతరం వచ్చింది. కొత్త నాయకులు వస్తున్నారు. వీరంతా యువకులు. వీరి పద్ధతులు, ఆలోచనలు ఈ కాలానివి, ఈనాటి పరిస్థితులకు సంబంధించినవి.

ఈ క్రొత్తతరం ప్రముఖులనుగూర్చి ప్రజాభిప్రాయం ఏమను

లెటువంటివి? ప్రజా హృదయాలలో వారికున్న స్థానం ఏమిటి? అధిక సంఖ్యాకులకు ఆదరణపాత్రులైన వ్యక్తి ఎవరు? అయా ప్రశ్నలకు సమాధానాలు సేకరించాలని, అనన్య బహుళ ప్రచారం కలిగిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంకల్పించింది. మీకు నచ్చిన వ్యక్తి—అనే శీర్షికతో ఒక వ్యాసరచనపోటీ నిర్వహించదలచాము. ఇప్పుడు సజీవులుగా ఉన్న ఆంధ్ర స్త్రీ పురుష ప్రముఖులలో (రాజకీయ సాహిత్యాది వివిధ రంగాలలో) మీకు నచ్చిన వ్యక్తి ఎవరో నిర్ణయించుకుని, మీ నిర్ణయానికి తగిన కారణాధారాలు చూపిస్తూ అరఠావులో ఒకవైపు మించకుండ వ్యాసం వ్రాసిపంపండి. మాకు వచ్చిన రచనలనుబట్టి అధిక సంఖ్యాకులకు ఆదరపాత్రులైన వ్యక్తు లెవరైంది నిర్ణయించి, ఫలితాన్ని తెలుగు సంవత్సరాదికి వెలువడే ఆంధ్ర సచిత్రవారపత్రిక ప్రత్యేక సంచికలో వెలువరుస్తాము. ఇది కాక—ఆ వచ్చిన వ్యాసాలలో—భావ, శైలి, విషయ వివేచన శక్తి మొదలగువాటినిబట్టి ఉత్తమ వ్యాసాలను నిర్ణయించి వాటికి బహుమతు లిస్తాము. బహుమతి నిర్ణయానికి, అధిక సంఖ్యాకుల అభిప్రాయానికి సంబంధం లేదు. బహుమతిపొందిన వ్యాసంలోని వ్యక్తి అధిక సంఖ్యాకులకు నచ్చిన వ్యక్తి కావచ్చు, కాకపోవచ్చు అని దీని అర్థం. బహుమతి నిర్ణయం కూడా సంవత్సరాది సంచికలోనే ప్రకటిస్తాము. వ్యాసాలు 18-2-60 లోగా మాకు చేరాలి. రచయితలు ఈ దిగువ షరతులు విధిగా పాటించాలి.

పోటీ షరతులు

1. వ్యాసరచనపోటీకి వ్యాసంపంపేవారు పోటీకూపన్ పూర్తిచేసి రచనతో జతపరిచి పంపాలి.
2. రచన అరఠావుకు మించకుండా, ఒకవైపునే వ్రాసిపంపాలి
3. దస్తూరి స్పష్టంగా, శుభ్రంగా ఉండాలి.
4. ప్రతిరచనకు వెనుకవైపున రచయిత పూర్తిపేరు, చిరునామా వ్రాయాలి.
5. రచనలపై తుదినిర్ణయం సంపాదకులదే. దీని విషయమై ఎట్టి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. బహుమతికి నిరాకరించిన రచనలు త్రిప్పిపంపుటకు వీలుపడదు.
6. సజీవులైఉన్న ఏ ప్రముఖ ఆంధ్ర స్త్రీ, పురుషులగూర్చి అయినా వ్రాయవచ్చును.
7. బహుమతి నిర్ణయం వ్యాసాలలో ఎవరినిగూర్చి వ్రాశారనేదానిపై కాక, వ్యాసాలయొక్క మంచిచెడ్డలను బట్టి ఉంటుంది. ఇది ముఖ్యంగా గమనింపప్రార్థన.
8. 13-2-1960 తేదీవరకూ మా కార్యాలయానికి చేరినవాటిని మాత్రమే పోటీకి స్వీకరిస్తాము.
9. రచన పంపే కవరుపైన "వ్యాసరచనపోటీకి" అని వ్రాయాలి.

సమాజ శ్రేయస్సు దృష్ట్యా సెక్సు సమస్య

మన సమాజంలో సెక్సును గూర్చి అనేక సందేహాలు, అనంతమైన అజ్ఞానం వ్యాపించి ఉన్నాయి. సెక్సునుగూర్చి వైజ్ఞానికంగానైనా నరే నలుగురిలో మాట్లాడడానికి, చర్చించడానికి వీల్లేనిస్థితి ఉండడం, సెక్సునుగూర్చి సరైన ఆధునిక విజ్ఞానం అందించే శాస్త్రీయగ్రంథాలు తెలుగులో లేకపోవడందీనికి కారణాలుకావచ్చు ఈ సమస్యను కూలంకషంగా కాకపోయినా, స్థూలంగానైనా చర్చించడం అవసరమనే అభిప్రాయంతో పాఠకులు ఏకీభవిస్తారని, ఈ చర్చను సహృదయంతో గ్రహించగలరని ఆశిస్తున్నాము.

ప్రాణికోటికి సహజమైన సెక్స్ ప్రవృత్తి మానవ సమాజంలో సమస్యగా ఎందుకు పరిణమించింది? స్త్రీ పురుష సంబంధాలు ఎలాఉంటే దాంపత్యజీవనం, తద్వారా సంఘజీవనం సుఖవంతం కాగలవు? మొదలైన విషయాలను క్లుప్తంగా చర్చిస్తూ "చంద్ర" వ్రాసిన వ్యాసాలలో పీఠికగా ఈ వారం మొదటివ్యాసం ప్రచురిస్తున్నాము.

1

స్త్రీ పురుషులను పరస్పరం ఆకర్షించి సన్నిహితులను చేసే అంతఃప్రవృత్తి కామం. పంచజ్ఞానేంద్రియాలు ఆత్మసంయుక్తమైన మనస్సుతో కలిసి తమతమ పనులలో అనుకూల్యాన్ని బట్టి ప్రవర్తించడం సామాన్యకామమని, ఇది స్పర్శ విశేష విషయంకావడంవల్ల కలిగేసుఖప్రతీతివిశేష కామమని వాత్స్యాయనుడు నిర్వచించాడు. ఈ కామప్రవృత్తి ప్రాణి సామాన్యం.

నిజానికి దీని మూలం సంతానోత్పత్తే. మానవేతరప్రాణులలో ఋతుకాలానుగుణంగా కామవాంఛకలగడం, గర్భాధానం, ప్రసవం మొదలయినవి తమంతటవే జరిగిపోతాయి. మానవజాతి వికసించినంతవరకు కామప్రవృత్తి ప్రకృతిగతమైన సృష్టికార్యకలాపమాత్రంగానే పర్యవసితమైంది. నేటికీ తక్కిన జీవరాశిలో ఇది అంతఃప్రవృత్తిగానే ఉంది. మానవుడు జీవజాతం నుండి ఉద్బుద్ధం కాగానే. మనస్సనే పదార్థం ఆకాశంలోని చంద్రునిలాగా, వెన్నముద్దలాగ తేలగానే కామప్రవృత్తి క్లిష్టంగా పరిణమించింది.

దీనిని నేటి పరిభాషలో 'సెక్స్' అనే

ఈ సెక్స్ మొదటినుంచీవ్యష్టిసమస్యగాను సమష్టిసమస్యగాను చిక్కులు పెడుతూ ఉంది. మానవుడు 'ఏమీబా' వంటివాడు కాడు. సంఘజీవి. సంఘమంటే నైకమానవమనే అనుకుందాం. రెండవవ్యక్తి అనగానే సంఘమన్నమాట. మానవుడు తన వ్యష్టివాంఛలను సమష్టి వాంఛలకు, నియమ నిబంధనలకూ లోనవుతూనే తీర్చుకోక తప్పదు. వ్యక్తి క్షేమానికీ, సంఘ క్షేమానికీ వైరుధ్యం కలుగకుండా ప్రవర్తించడం అవసరం. కనుక సంతానోత్పత్తే లక్ష్యమైన జీవరాశికి, మనిషికీ ఈ విషయంలో చాలభేదం ఉంది. కనుకనే ఆహార విహారాలలో జాగ్రత అవసరమన్నారు పూర్వులు. తదనుగుణంగానే కామానికి పురుషార్థ స్థాయి యిచ్చి జీవితంలోని ప్రధాన సిద్ధులలో ఒక్కటిగా చేసుకున్నారు.

ప్రాచ్యుల లక్ష్యం దాంపత్య జీవితం. దాంపత్యజీవితం పరమార్థం సంఘశ్రేయస్సే. ఎవరికివారు విశృంఖలత అవలంబిస్తే సంఘం విచ్ఛిన్నం, దుఃఖభాజనం అవుతుంది. 'ఆహార నిద్రాభయ మైథునాలు పశువులకు, మనుష్యులకు సమానంకదా! వాటినుండి వేరుచేసేది వివేకమే' కనుక లక్ష్యం ధర్మ

యించుకున్నారు. ప్రజకోసమే గృహస్థాశ్రమమన్నారు. చతుర్వర్గసాధనకు కామమే ప్రధానం. "కామి గాక మోక్షకామి గాడు." కాని ఈ సెక్స్-కామం-అదుపులో వుండాలి. దీనికి కుమారసంభవగాథ చక్కని ఉదాహరణగా చూపుతారు. పరమేశ్వరుడు మన్మథుణ్ణి దహించి అనంగుడుగా అవతరింపజేశాడు. అంటే సెక్సును నిగ్రహించడమన్నమాట. నిజమైన నిగ్రహం తపస్సుతోగాని రాదు. పార్వతి తన సహజ సౌందర్యంతోనే శంకరుణ్ణి వలపింపవచ్చుననుకుంది. కాని, సాఫల్యం కాలేదు - తపస్సు చేసేవరకూ. దీనికైనా పరిష్కారం కావాలంటే తపస్సు అవసరం. తపస్సంటే నిగ్రహం - అదుపు. శకుంతల ముందు రాజునుచూచి మోహంతో మనసు అప్పగించింది. తపస్సుతోగాక తుది కలయిక సిద్ధించలేదు. నిగ్రహంలేక ఉదరపరాయణులైనవారిని ధర్మదూరులని భావించి దేవతలు పరిత్యజిస్తారని శాంతిపర్వంలో భీష్ముడంటాడు. నిగ్రహంవల్ల కలిగే ఫలాలను భారతం అనుశాసనపర్వం "ఇంద్రియ నిరోధంవల్ల, దానంవల్ల, దమంవల్ల మానవుడు కోరినదంతా సంపాదించగలడు" అన్నది. కామమన్నది ఎంత అనుభవించినా తీరదు. అగ్ని హవిస్సువేసిన కొద్దీ మండుతూనే ఉంటుంది కదా - అంటాడు మనువు.

ఈ నిగ్రహంకోసమే వివాహ వ్యవస్థ ఏర్పడింది. సంఘశ్రేయస్సు దృష్టితో మన పూర్వులు వివాహ వ్యవస్థను కట్టుదిట్టం చేశారు. ఉత్తమ సంస్కారం గల స్త్రీ అధమ సంస్కారంగల పురుషుని పొరపాటుతో వశ్యా పొందితే, వాడితో ఆమెను వివాహం కావడం శ్రేయస్కరమన్నారు ధర్మశాస్త్రకారులు. ఇది కొంత విడ్డూరంగానే ఉన్నా విజ్ఞానశాస్త్రదృష్టితో సరైనదని తోస్తుంది.

పాశ్చాత్యులలోను దాంపత్య జీవనానికి ప్రాధాన్యం కనిపిస్తున్నా, విశృంఖలత ఉందని చెప్పాలి. దానికి కారణం దేశకాల పరిస్థితులు, ఆచారవ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు కావచ్చు. ప్రాచ్యదేశాలలో లాగ స్త్రీ పురుషులు అక్కడ దూరదూరంగా ఉండడానికి వీలులేదు. పారిశ్రామిక నాగరికత మరీ పెరిగిన ప్రాంతమది. ఉభయులకూ సన్నిహితత్వం, కొంత వైశృంఖల్యం తప్పదేమో! అయినా పెద్దవారు, సంస్కృతికలవారూ దాంపత్య జీవనాకాంక్షులే. హెన్రీఫోర్డును "మీ దాంపత్య జీవితం ఇంత సుందరంగాను, సఫలంగాను ఉండడానికి కారణమేమిటి?" అని ఎవరో అడిగారట. "మరేమీ లేదు. వాణిజ్యరంగంలో అనుసరించిన ఫార్ములానే గార్హస్థ్యజీవితంలోను అనుసరిస్తున్నాను.

సెక్సు సమస్య

అని సమాధాన మిచ్చాడట ఆయన.

కట్టుబాట్లున్నకొద్దీ కుతూహలం పెల్లుబుకడం సామాన్య మానవుల సహజం. అప్పుడు అతిచారం, వ్యభిచారం చెలరేగుతాయి. అపత్యలోభంతో అతిచరించడం కూడా తగదన్నాడు మనువు. సెక్సు విజృంభించి, ఉపభోగార్హ అయిన స్త్రీని స్వంత ఆస్తిగా చూసుకోనే తలపు రావడంతో - స్త్రీ అన్ని వికారాలకు పుట్టినిల్లు; కామం క్రోధం కపటం ద్రోహభావం పుట్టుకతోనే స్త్రీకి అబ్బే గుణాలు, పిల్లలు కనడం, కన్నవారిని పెంచడం ఇవే స్త్రీ పనులు, గర్భధారణకు స్త్రీలు పుట్టారు, గర్భం చేయడానికి పురుషులు పుట్టారు, కనక, స్త్రీ ఇతరుల వల్ల సంతానం పొంది తన కులాన్ని సంకరం చేయకుండా ఎన్ని ఉచ్చులు బిగించాలో— పాపభీతితో, అనునయంతో, మర్యాదతో— అన్నీ చెప్పాడు మనువు.

సత్సంతానం, ధర్మకార్యాలు, శుశ్రూష, ఉత్తమమైన రతి, స్వర్గం దారాధీనాలు. కనుక స్త్రీని భద్రపరచుకోవాలి. నీ భార్య పరులదగ్గరకుపోకుండా చూడడానికి నీవు పరస్త్రీలతో పోవద్దు, పరక్షేత్రంలో విత్తితే పంట క్షేత్రస్వామికిగాని నీకు కాదుకదా! ఆకాశంలో బాణం వదిలితే ఏమిటి ప్రయోజనం? అట్లాగే పరదారను పొందితే నీకు సంతానం దక్కుతుందా? భర్తతో భార్య, భార్యతో భర్త సంతృప్తిపడిన కులంలో కల్యాణం అవిచ్ఛిన్నంగా ఉంటుంది—ఇదీ మనువు ధోరణి.

ఇంత కట్టుదిట్టాలు, అష్టదిగ్బంధాలు చేయడం స్త్రీసుఖంకోసమే. నాకేమి సుఖం. సంప్రయోగంలో (మిథునకర్మలో) ఎక్కువ సుఖం కలిగేది ఎవరికి? స్త్రీకే. అనుభూతి కలిగేది ఆమెకే ఎక్కువ—అని తమ నిర్బంధాలను సరిపెట్టుకున్నారు మన పూర్వులు.

ఈ భావానికి కామశాస్త్రకారులు చిలవలు పలవలు అల్లారు.

"సంయోగే యోషితః పుంసాం
కండూతి రపనుద్యతే,
తచ్చాభిమాన సంసృష్టం
సుఖమిత్యభిధీయతే" అని.

ఈ పరిశీలన మరొక పాయ వేసి, స్త్రీకి భావప్రాప్తి (క్లైమాక్స్) మొదట కలగడం అవసరమనే కొత్త విషయం కనుగొన్నది. ప్రపంచంలో పలువురు స్త్రీలకు భావప్రాప్తి అంటే ఏమో తెలీదని పెక్కుమంది ఆధునిక కామశాస్త్రజ్ఞులూ తెలిపారు. గర్భధారణకు క్లైమాక్సుకు సంబంధం లేదు. కనుక, పురుషుడు తన ఆత్రంలో తన సహసంప్రయోగిని మనస్థితి తెలుసుకొనే ఓపికతో ఉండడు. అందువల్ల తన వేగం మందమైపోగా స్త్రీ చెక్కుచెదరకుండా వుండడం చూచి విసుపోతాడు. దంపతు లిద్దరికీ సమానమైన సుఖం కావాలి, కనుక స్త్రీకి మొదట భావప్రాప్తి కలిగేట్టు ఉపచరించాలంటాడు వాత్స్యాయనుడు.

ఈ వైషమ్యం తొలగించడానికి సెక్సు విజ్ఞానం నేర్పాలి: సంప్రయోగం జీవి సహజం. ప్రత్యేకంగా విశదపరచి చెప్పనక్కర్లేదు. జంతువులకు ఎవరు నేర్పుతున్నారు? ఆబోతుకు నీవే నేర్పావా?— అని వాదించేవారున్నారు. వాటికి నేర్పనక్కర్లేదు. అంతఃప్రవృత్తితోనే ప్రజననకర్మ

సాగిపోతుంది. మానవునికి మనస్సు అనేది ఒక కొత్త పదార్థం. అది కోతివంటిది. దానిని కట్టివేసి పెట్టితేనేగాని నిలకడగా ఉండదు. నేడు అనాదికాలపు పరిస్థితులు తప్పాయి. మన దేశంలోనూ పారిశ్రామిక నాగరికత ప్రబలుతున్నది. కార్ఖానాలు, కళాశాలలు స్త్రీ పురుషులతో కిటకిటలాడుతున్నాయి. జీవితవిధానం మారడంతో కొత్త సమస్యలు ఉత్పన్నం కావడం సహజం. తదనుగుణంగా సులభంగా సెక్సు విజ్ఞానం, సంఘనీతి బోధించడం ఆవశ్యకం. అప్పుడే బుద్ధిలో మెల్లగా వ్యవస్థ ఏర్పడుతుంది అనేదే పెవారికి సమాధానం

ఈ సెక్సు విజ్ఞానం ప్రాయం పొటమరిస్తున్నప్పుడే అవసరమనడం నిర్వివాదం. ఆ విజ్ఞానం మన ప్రాచీన కామశాస్త్ర గ్రంథాలవల్ల అంతగా కలగడంలేదంటే అసత్యం అనంతైనాలేదు. అవి పెడదారి పట్టాయన్నా తప్పులేదు. స్త్రీ విషయైక స్థానం. మగవారి సొంత ఆస్తి-అనే భావం మన సంఘంలో ప్రబలంగా పాదుకున్న రోజులలో, తియ్యని గార్హస్థ్య జీవనం అందని మానిపండైన కాలంలో మన కామశాస్త్ర గ్రంథాలు పుట్టాయి. పవిత్రమైన పరిణయానందాన్ని గురించి, "ప్రజయాహి మనుష్యః పూర్ణః" అని సత్సంతానాన్ని గురించి వేదాలు చేసిన ఘోష "కాలానికే కారణమైన" రాజుల కొలువుకూటాలకు వినబడలేదు.

రాజరికం స్థిరపడిన నాటి దురాచారాలను, రాజుల గుహ్యమాన్ని సమర్థించడానికి పూనుకున్న మేధావులలో వాత్స్యాయనుడొకడు. తనకుముందు కామశాస్త్రాన్ని సూత్రించినవారు తొమ్మండుగురు ఆచార్యులు ఉన్నారని వాత్స్యాయనుడు పేర్కొన్నాడు. ఆ మహనీయులలో దత్తకుడనే ఆచార్యుడు పాటలీపుత్రంలోని వేశ్యలకోసం ప్రత్యేకంగా వైశికాధికరణము వ్రాసి లోకసేవ చేశాడట. కూచిమారుడనే మరొక ఆచార్యుడు అసహజంగా కామాన్ని విజృంభింపజేయడానికి కావలసిన మందులు, మాకులు చెప్పి ఔపనిషదాధికరణాన్ని నిర్వచించాడు. కనుక వాత్స్యాయనుడు ఈ రెండు విషయాల జోలికి ఎక్కువగా పోక కొంచెంగా స్పృశించి, సామాన్య, కన్యా, భార్యా, పారదారికాధికరణాలను సూత్రించాడు.

పారదారిక మనగానే, మన కామశాస్త్ర గ్రంథాలలో తియ్యని ఆలుమగల నెయ్యం కన్నా విటవిటీ, చేటచేటీ విషయం హెచ్చుగా ఉండడం సహజమే. ప్రేమ, రాగాతిరేకం చచ్చి కేవలం కళేబర ప్రాయమైన విషయసుఖం మసలుతూండడంలో వింతలేదు. మొట్టమొదటి మన కామశాస్త్రజ్ఞులు కొందరు సమీచీన కామవిజ్ఞానం అవసరమని గుర్తించినా, తర్వాతివారు దానిని శారీరశాస్త్రానుసారంగా వివరించక కామ



కొద్ది సన్‌లైట్
చాలా బట్టలను ఉతికింది
అట్లు చేసినట్టిది దాని అధిక నురగ
SUNLIGHT SOAP
సన్‌లైట్ పెళ్లు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

తృష్ణను ఉద్దీప్తం చేయడానికి వినియోగించారు. వాత్స్యాయనుడు గార్హస్థ్య జీవితాన్ని కొంతవరకు చక్కగానే వివరించినా వ్యభిచారానికిగల కారణాలను పారదారికాధికరణంలో చర్చించినా, వేశ్యలను అప్పటి పరిస్థితినిబట్టి పెద్దగా సమర్థించడం అసహ్యపద్ధతులను తప్పు లేదనడంవల్ల అతని వాదం మొగ్గరాజుల దుశ్చరితాలను బలపరచడంపైనే కాని, ఖిలపరచడంపైన కాదనడం స్పష్టం.


ఆయన పారదారికాధికరణాన్ని నేడు ఆచరణలో పెడితే ఎలాంటి ప్రతిఫలం లభిస్తుందో మన మనస్సుకే తెలుసు. వాత్స్యాయనుడు అన్నీ చెప్పి, "వైద్యుడు కుక్క మాంసం రసవీర్య విపాకాలనుకూడా శాస్త్ర దృష్టితో చెబుతాడు. అంతమాత్రాన అది భోజ్యమనికాదు. అలాగే నేను చెడ్డవిషయాలు చెప్పాను. అన్నిటినీ పతితులు ఆచరించాలనికాదు" అని తెలివితో తప్పుకున్నాడు.

అయినా, ఇవన్నీ చాలవరకు పురుష దృష్టితో వ్రాసినవే. స్త్రీ దృక్పథమేమిటో పూర్తిగా ఆలోచించినవారు చాలతక్కువ. ఉభయుల మనస్తత్వం పూర్తిగా చర్చించి కామశాస్త్రగ్రంథాలు వ్రాయడం 19వ శతాబ్దిలో ప్రారంభమైనదనవచ్చు; అదీని పడమటిగడ్డన. పాశ్చాత్య కామశాస్త్ర విజ్ఞానానికి 'బూలిపిపా' అనే ఆగబ్బు వైజ్ఞానికుడే. వాత్స్యాయన కామసూత్రాలను క్షుణ్ణంగా పరిశీలించినవాడు ప్రథముడు. అయినా, జీవితంలో కామప్రవృత్తికి గల ప్రాధాన్యం సిద్ధాంతంగా ప్రతిపాదించినవాడు ఫ్రాయిడ్. అతడు ఆటవికులవంటి అనాది జాతులతో కలిసి మెలిసి తిరుగుతూ ఎన్నో విషయాలు సేకరించి "టోటెం అండ్ టాబూ" అనే గ్రంథం వ్రాశాడు. మనం ఉపాకర్మనాడు ఉదయం "కామోకార్షీత్, మన్యురకార్షీత్, కామఃకర్తా, నాహంకర్తా కామః కారయితా. నాహం కారయితా, ఏతత్తే కామ కామాయస్వాహా" అని కామమే నన్ను అన్నిపనులూ చేయమంది, అన్నిటికీ అదేమూలం అని జపం చేస్తున్నట్లు, ఫ్రాయిడ్ అన్నిటికీ కామప్రవృత్తే కారణమని, తల్లి పిల్లకు పాలివ్వడంకూడా కామప్రవృత్తే అని అన్నాడు. పిదప కామవిజ్ఞానానికి విశదంగా డాక్టర్ హావలాక్ ఎల్లిస్ 'సైకాలజీ ఆఫ్ సెక్స్" అనే ఉద్గ్రంథం వెలువడింది. "టెక్నిక్ ఆఫ్ మేరేజ్"లో వైట్ గేట్ వివాహవ్యవస్థను చక్కగా చర్చించాడు. ఆంద్రె మోర్వా వ్రాసిన "ఆర్ట్ ఆఫ్ లివింగ్"లోని "ఆర్ట్ ఆఫ్ మేరేజ్," "ఆర్ట్ ఆఫ్ హాపీనెస్" ప్రకరణాలు అమూల్యమైనవి. మన పాత పుస్తకాలలోని విపరీత బంధాలవలెగాక మేరీస్టోప్స్ తన గ్రంథంలో ఆరోగ్యకరమైన విషయాలను శారీరశాస్త్రానుగుణంగా వర్ణించింది. "సిన్ అండ్ సెక్స్" అతిచార, వ్యభిచార నిర్మూలనానికి ఎంతో ఉపయోగకరం.

ప్రేమ కామాలవిలువ తెలియనివారు వాటినిగురించి చౌకగా వ్రాస్తారు. విజ్ఞానశాస్త్రం మూడాకులు ఆరు పూవులుగా వికసిస్తున్న ఈ రోజులలో ప్రాచీన ప్రాచ్య కామశాస్త్రగ్రంథాలవల్ల కలిగే ప్రయోజనం అత్యల్పం. ఈ కామశాస్త్ర విజ్ఞానాన్ని, ప్రతీచీన సంస్కృతిని జీర్ణించుకున్న పండితులు శారీరశాస్త్రానుగుణంగా ఉత్తమ గ్రంథాలు రచించి సంఘసేవ చేయవలసి ఉంది.

"చంద్ర" ★

బహుమతి పొందిన కార్టూన్



చిత్రకారుడు: కె. ఎస్. రంగా, రాజమండ్రి.

కొత్త మంత్రివర్గంలో కొన్ని విశేషాలు

శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఒకరైన శ్రీ నూకల రామచంద్రారెడ్డి మంత్రిగా ప్రమాణం స్వీకరించేరోజున సరిగా ఆయనపుట్టిన రోజు. ఆ వేళ ఆయన 41-వ జన్మదినం. మంత్రి కావడం ఇదే ఆయనకు ప్రథమం. శ్రీ రెడ్డి వరంగల్ జిల్లా, మహబూబాబాద్ తాలూకా జమ్మలపల్లిలో 11-1-1919న జన్మించారు.

శ్రీ పి. వి. జి. రాజాగారు మంత్రులందరిలోకి వయస్సులో చాలా చిన్నవారు; ఆయన మే, 1924 లో జన్మించారు. శ్రీ రాజా, శ్రీ కల్లూరి చంద్రమౌళి గార్లు విదేశాలలో విద్యనభ్యసించిన వారే.

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం భారతదేశంలో కల్లా యువకమంత్రివర్గం. అందరిలోకి పెద్దవారు కొండా వెంకటరంగారెడ్డి (68). కాగా సగటున మంత్రివయస్సు 49 సం॥ల 10 నెలల 20 రోజులు. శ్రీ చంద్రమౌళి వయస్సు 60 అనుకుంటే సగటువయసు 50 సం॥ల 8 నెలల 8 రోజులు. ఉన్న యువక మంత్రులనుబట్టి చూస్తే ప్రపంచంలోనే మన మంత్రివర్గం సగటు వయస్సు చాలాతక్కువ. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మనదేశంలో ఉన్న ముఖ్యమంత్రులందరికంటె చిన్నవారు. ఆయన వయస్సు 38 సం॥ 11 నెలలు. కాగా 'కాసు' బ్రహ్మానందరెడ్డి, 'నూకల' రామచంద్రారెడ్డిగార్లు ఆర్థిక, ఆహారశాఖలు వారింటి పేర్లకు తగ్గట్లే నిర్వహించడం చక్కగా సరిపోయింది. ★

'ఆత్మపరిశీలనం'; ప్రగతికాములకు మనవి

పెరిగిపోతున్న ధరవరలు-చైనా కమ్యూనిస్టుల విధానాలు

భారత రాజకీయరాజధాని ఢిల్లీనుంచి బెంగుళూరుకు మారింది ఈ వారం. ఈ సమయంలో సోషలిజం నినాదాలు కొంచెం ఆపి, ఆత్మ పరిశీలన చేసుకోనడం ప్రతి కాంగ్రెస్ సేవకుడికీ చాలా అవసరం.

ఈవారం భారత రాజకీయ రాజధాని బెంగుళూరు అయిందనవచ్చు. అఖిల భారత కాంగ్రెసు వార్షిక మహాసభలు ఇప్పుడు అక్కడ జరుగుతున్నాయి. జాతీయ పురోగతిలో మరోసారి ముందుకు దూకడానికి ఈ మహాసభలు దోహదం చేయగలవని అంతా ఆశతో ఎదురుచూస్తున్నారు

కాంగ్రెసు ఒకసారి గతం పరిశీలించి చూసుకుని ఆత్మశోధన చేసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. సోషలిజం తన లక్ష్యంగా ప్రకటించింది కాంగ్రెస్. అయితే అది ఏ పద్ధతి సోషలిజమో మాత్రం నిర్ణయం చేసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ విధానాలు మాచినా అలాగే ఉన్నాయి. చేతలూ అలాగే ఉన్నాయి. వీటివల్ల ధనవంతులు మరింతధనవంతులుగానూ, బీదలు కడుబీదలుగా తయారవటం తప్ప ఫలితమేం కనపడడంలేదు. ఒకవైపు పెట్టుబడి దారుల మూలధనం రక్షణ. మరోవైపు విస్తృతమైన పన్నుల విధింపు పెట్టుతున్నది ప్రభుత్వం. ఈ విధానం పూర్తిగా విఫలమయింది. ఇటీవలి సంవత్సరాల్లో లాగా ఏనాడూ (యుద్ధం లేనప్పుడు) ఇంతగా ధరవరలు మిన్ను ముట్టేటట్లు పెరిగిపోలేదు. భావిభాగ్యోదయానికి 'పొదుపు' 'పొదుపు' అంటూ చర్చలు వినిపిస్తున్నాయ్. అయితే ఈ ధరవరలు పొదుపు చేసేందుకు ఏమాత్రం అవకాశం యివ్వడం లేదనే మూల సత్యం మరచిపోయి అలా మాట్లాడటంవల్ల ప్రయోజనం లేదు.

రష్యన్ పద్ధతిప్రకారం పబ్లిక్ రంగంలో లాభాలన్నీ అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించాలని ప్రభుత్వ సంకల్పం. అయితే రష్యాలో అన్నియూనిట్లు కూడా



'సెలానివాస్' (బెంగుళూరు)లో జనవరి 12 న కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం సమావేశమైనది. శ్రీ సంజీవరెడ్డికి ఇరువైపులా శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీమతి ఇందిరాగాంధీ.

ప్రభుత్వానివే - ప్రభుత్వమే వాటికి స్వంతదారు. భారత్‌లో ఇటీవల కొన్ని వ్యాపార సంస్థలు జాతీయం చేశారు. వీటిలో నష్టాలు వచ్చే సంస్థలెక్కువ ఉన్నాయి. ఎయిర్ లైన్స్, నౌకా నిర్మాణ కేంద్రము అటువంటివే. వీటికి ప్రభుత్వం పెట్టే పెట్టుబడి ఖర్చుగాని వెంటనే నదరుగా లాభాలు కనిపించవు. చాలా నష్టం వచ్చిన తరువాత హిందుస్థాని గృహనిర్మాణపథకంవల్ల ఇప్పుడిప్పుడే లాభాలు వస్తున్నాయి. విద్యుచ్ఛక్తి, రైల్వేలు, సమాచార రవాణా, ఇవన్నీ ప్రజోపయోగశాఖలు. రైల్వే రవాణా ఛార్జీలు ఎక్కువయినకొద్దీ వస్తువుల ధరలు కూడా పెరిగిపోతాయి. ఇది ఒకరకంగా పరోక్షపు పన్ను విధింపు కావటమూ, పబ్లిక్ రంగంలో గొప్ప లాభాలు రావడం, ఆ లాభాలలో తమకు వాటా కావాలని కార్మిక నాయకులు ఆందోళన చేయడం జరుగుతుంది.

నాగపూర్ కాంగ్రెస్ రాజకీయంగా 'త్రిపిటకాలు' ప్రవచించిందని చెప్పవచ్చు. ప్రభుత్వంచే ఆహారధాన్యాల విక్రయం, సహకార వ్యవసాయం, భూవసతికి గరిష్ఠ పరిమితి అనే మూడూను. కాగా ప్రభుత్వంచే ఆహారధాన్యాల విక్రయం ఏనాడో విఫలమైంది. ఒకవేళ రేపు అది మళ్లీ అమలులోకి వచ్చినా 'నేల తక్కువ పుటక' లాంటిదే! సూత్రానికి కట్టుబడి కాక కేవలం ప్రధానమంత్రిని సంతోషపెట్టడానికి భూవసతి గరిష్ఠపరిమితి అనేది బలవంతంగా మీద అమలు జరపబడుతోంది. ఇక సహకార సంస్థలు; బెంగుళూరులో వీటిపై చర్చ జరగగలదని అనుకొంటున్నారు. అయితే ఈ 'రాజకీయ త్రిపిటకాల' ప్రవక్తలలో ఒకరైన శ్రీ గోవిందవల్లభ్ పంత్ బెంగుళూర్ వచ్చే స్థితిలో ప్రస్తుతం లేకపోవడం విచారకరం.

* * *

చైనా దురాక్రమణనుండి తన స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకొనడానికి భారత్ పాటుపడుతున్నది. అయితే లడక్ ప్రాంతం దరికి అలవాటుపడ్డ మార్గాలను, టిబెటన్ శరణార్థులను ఎందుకు సైన్యంలోకి కొత్తగా తీసుకోనరో అర్థంకాదు. ప్రభుత్వం చిత్తగిస్తే ఇరవై వేలమంది టిబెటన్ శరణార్థులు భారతసరిహద్దుల రక్షణకు ఆయత్తులై ఉన్నారు.

చైనా బూటకాలు ఇటీవల చైనీస్ పీపుల్స్ డైలీ సమీక్షించింది. చైనీస్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సంఖ్య అంటూ ప్రత్యేకంగా పేర్కొన్నందువల్ల ఆ సమీక్షకు ఒక క్రొత్త ప్రాధాన్యం కల్గింది. ఆ సమీక్ష ప్రకారం పార్టీ సభ్యుల సంఖ్య 1,34,50,000. చైనా జనాభాలో నూటికి ఇద్దరు పార్టీ సభ్యులన్నమాట! ఇంతటి విస్తృత సభ్యత్వం, బలం చైనాలో కమ్యూనిస్టులకు ఉండడం ముఖ్యవిషయం. దీనికి కారణం పార్టీలో సభ్యుడైన ప్రతివాడూ అహర్నిశం పార్టీలక్ష్యాలకు పాటుపడుతూ ఉంటాడు.

సోవియట్‌తోసహా, సోవియట్‌రష్యా కూటమిలోని కమ్యూనిస్టు దేశాల సమష్టిపార్టీ సభ్యత్వంకన్న చైనా కమ్యూనిస్టు సభ్యుల సంఖ్య ఎక్కువ. 1921 లో చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యులసంఖ్య 27. 1959 లో ఇంతవరకు పెరిగిపోయింది. కాగా మరికొన్ని వివరాలు తెలియవచ్చాయి.

"సోషలిజం ధ్యేయానికి ప్రతిబంధకంగా ఉన్న పెట్టుబడిదారీ సిద్ధాంతాలను త్రోసిరాజని, రాజకీయ పునర్వ్యవస్థీకరణకు వలసిన కార్యక్రమాలు గతపదేళ్లుగాను ఎన్నో జరిగాయి. కమ్యూనిస్టు వ్యతిరేకశక్తులను, పెట్టుబడిదారీ ప్రతినిధులను వేలకొలదిమందిని తొలగించి కమ్యూనిస్టు ఉద్యమం పటిష్ఠం చేయబడింది. మార్క్సు-లెనిన్ సిద్ధాంతాలు ఆకళింపు చేసికొని చైనా మహాజనసందోహాన్ని తీసుకువచ్చే పెద్ద విప్లవం మేము నడిపాము." కమ్యూనిస్టుపార్టీ విధానాలనుగురించికూడా మరికొన్ని వివరాలు మనకు లభిస్తాయి.

'పార్టీని పరిశుద్ధం చేయడం చాలా అవసరమన్న సంగతి స్పష్టం. ప్రస్తుతం కార్మికులకిచ్చే దినభత్యం చాలా స్వల్పం. అయినా 'రేపు' మీద దృష్టితో నిద్రాహారాలుకూడా సరిగా మానుకొనకుండా దేశ పునర్నిర్మాణానికి కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. కార్మికులలో ఉత్తమ ఫలితాలు సాధించిన వర్గాలకు ఎర్రజెండాలు బహుమతి ఇస్తారు. ఈ వివరాలు ఇస్తూ లియూషాన్‌టావో చైనాలో కమ్యూనిస్టు సోషలిస్టు లక్ష్యాలసాధనకు నిరంతర పురోగతి జరుగుతున్నదని, ఇందుకు ప్రతివ్యక్తి పార్టీవిధానాలు తెలుసుకుని తానే పార్టీలో ఒక విశ్వాసపాత్రుడైన సభ్యుడు కావలసి ఉంటాడని పేర్కొన్నారు.


"చైనాలో పార్టీ ప్రభుత్వం పైదిగా ఉంటుంది. అంతిమ నిర్ణయం పార్టీదే! కొందరు అనుకవచ్చు-పార్టీని, ప్రభుత్వాన్నీ కలుపుతున్నారే - అని. అవసరమైనచోట ఈ కలయిక ఎంతఅవసరమో, కొన్నిచోట్ల అంత అనవసరము. సోషలిస్టు దేశాలలో 'రాజకీయ ప్రణాళికా శాఖ' అనేది ఒకటే ఉంటుంది. రెండుకాదు. విస్తృతాధికారాలు దానికే ఉంటాయి."

దేశ రక్షణ విషయంలో సైన్యాధికారులకు, పార్టీనాయకులకు మధ్య బాధ్యతల పంపకం జరుగుతుంది. ఈ సమిష్టి బాధ్యతలు అన్ని రంగాలలోను పార్టీకి ఉన్నాయి. పారిశ్రామిక రంగానికి కమ్యూనిస్టు పార్టీకి కలసి సమిష్టి బాధ్యతలంటూ ఉండనే ఉన్నాయి. పనిమూలాన పార్టీ కేంద్రకార్యవర్గం అధికారాలు భద్రంగా ఉంటాయి.

ఇటు ప్రజావిప్లవానికి, దేశ నిర్మాణానికి కూడా కమ్యూనిస్టు పార్టీదే అధికారం.

బౌద్ధమతంపై చైనా కమ్యూనిస్టులు 'మతయుద్ధం' ప్రకటించారు. ఈ సందర్భంలో వారు కొన్ని కరపత్రాలు పంచిపెట్టారు. వాటిలో ఉన్న కొన్ని విషయాలు మనం గమనించడం చాలా అవసరం.

"మతం అనేది ఎలా ప్రారంభమైనది అంటే ప్రాచీన కాలంలో భారతదేశానికి చెందిన శుద్ధోధనుడనే రాజుయొక్క కుమారుడైన 'శాక్యముని' జ్ఞాపకం వస్తాడు. 'మతం' అనే దానికి అతడే స్థాపకుడు. ఆ కాలంలో భారత్ అంతటా ఎన్నో సామ్రాజ్యాలుండేవి. అందులో 'శాక్యముని' పుట్టినరాజ్యం చాలా అనాగరికమైనది. ఇరుగు పొరుగు రాజ్యాలను ఈ రాజులు చాలా బాధ పెట్టేవారు. తరువాత 'శాక్యముని' రాజ్యానికి వచ్చినప్పుడు ప్రజలలో వ్యతిరేకత ఉండేది. వీరితో చుట్టుపట్ల రాజులు చేతులుకలిపారు. ఒక్కసారిగా తిరుగుబాటు జరిగింది. 'శాక్యముని' పరాజితుడై పలాయనం చిత్తగించాడు. ఎటు పోవాలో తోచక ఒక తపోవనం ప్రవేశించి ధ్యాన నిమగ్నుడైనాడు. 'బౌద్ధమతం' కనుగొన్నాక మూఢప్రజలంతా ఆ మతం స్వీకరించడంతో, జన విశ్వాసం చూరగొని తిరిగి అతడులోకంలోకివచ్చాడు. ఇదీ మతం పుటుక!! ★



ఆరడుగుల అతిగంభీరాకృతి; కండలు తిరిగిన వంటిమీద దండిగ నిండుదనము; పల్లెటూరి పెద్దతనం ఉట్టిపడే మురికి ఉడుపులు; తెనుగుతనం తొణికిసలాడే ముఖవర్చస్సు; ముసిముసి నవ్వులతో చూపరులను మోహితులను చేసే సౌజన్యం; పలుకరించినవారికి ప్రత్యయం కలిగించే ప్రవర్తన; ఆత్మవిశ్వాసం, అంతశ్శుద్ధి అక్షరం అక్షరాన హోరుతో, హొయలుతో పరుగులువారే కంఠధ్వని; గుప్పెడు కారప్పొడితో, చేరెడు నేయితో మొదటి కబళం కలిపే తిండిపుష్టి- ఇదే శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరి గారు. ఈయన కావ్యాలు ఎన్ని తిరగవేసినా కానవచ్చే కమనీయగుణాలకు ఇవే మూల ద్రవ్యాలు.

* * *

మోహనదాస్ కరమ్‌చంద్ గాంధీ ప్రవచన సాధించి, చౌదరిగారు కావ్యఖండములుగా, ఖండకావ్యములుగా గ్రథించారు. రాష్ట్రము, దేశము, జీవితము, స్వాతంత్ర్యము మెట్లుగా తీర్చి, కవిత్వ విపంచిని పారించి అనుభవజ్ఞానం గానం చేశారు. అట్లా కవులై, కవుల చేత సెబాసనిపించుకున్నారు.

కవులకు ఉండవలసిన లక్షణాలన్నీ శ్రీ సీతారామమూర్తిగారిలో పుష్కలంగా ఉన్నాయి. "పరమేశ్వరానుగ్రహము, పూర్వజన్మ సంస్కారము కవితాశక్తికి మూలహేతువులుగా" చెప్పబడినా, వాటిని నమ్మేవారు ఈ కాలంలో అరుదుగనుక, కవికి ఉండవలసిన ఇతరముఖ్యలక్షణాలు ఏమో చూచుకున్నా, శ్రీ చౌదరిగారిలో అవి మెండుగా కన్పిస్తాయి. చౌదరిగారికి భాషమీద అధికారం వుంది. పాండిత్యం ఉంది. రమ్యంగా ప్రౌఢంగా, శబ్దాలను కూర్చగలశక్తి వుంది. ఊహాబలము ఉంది. అన్నింటికిమించిన గాఢశీలం ఉంది.

శ్రీ చౌదరిగారికి అభినవతిక్కన బిరుదం ఉంది. అయితే చౌదరిగారి కవిత్వంలో తిక్కనముద్రతక్కువ. శ్రీనాథుడు, పోతన్న పెద్దన్న గారల ముద్ర ఎక్కువ. ఇందులో శ్రీనాథుని ముద్రను పట్టుట కొంతకష్టపడిన పక్షంలో తేలికకావచ్చునుగాని, పోతన్నగారు అట్లాసాధ్యంకారు. శ్రీ చౌదరిగారు కొన్ని పట్టులలో పోతన్నగారి పట్టును బాగా పట్టుకున్నారు. ఎంతో తపశ్శక్తి ఉంటేనేగాని ఇది సాధ్యంకాదు.

చౌదరిగారిని నిజంగా కవితాతపస్వి అన్నా తప్పు లేదు. మహాత్ముని సత్యాగ్రహయోగాన్ని ఆయన సాధనచేశారు. సిద్ధిపొందారు. భారతదేశంలో గాంధియుగాన్ని తమకవిత్వంలో ప్రతిబింబింపచేశారు. ఏమివ్రాసినా, ఆయన అనుభవం పరమార్థమై, రసం పిచ్చిలిస్తూ వుంటుంది. చౌదరిగారు వ్రాసిన "సంక్రాంతి తలపులు" తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణములు. ఆ సంగతి కవికికూడ తెలుసు. అందుకే ఆయన "ఇవి బుక్కల మీద బుక్కలు" అని చెప్పుకున్నారు.

చౌదరిగారు ముందు రైతు. తరువాత బడిపంతులు. "ఒక మరకైవడిన్ గదలుచున్న రొయిడల్ కురిచీకి దత్తం"చేశారు. కాని ఆయన ఆ పంతులు అవడంచేతనే "కవిత పండింది. "సముజ్జ్వల కావ్యసృష్టికిన్ సంతన కట్టిగల్పితివి" అని ఎవరో అన్నట్లు కవిగారు కూడా చెప్పుకున్నారు.

ఎన్నిసారు చదివినా విసువుపుట్టనిది, ఎంత ఆకళించుకొన్నా ఆకలి తీరనిది ఈయన రచన. "రాష్ట్రగానం" చేసి, తెనుగుకైతమాగాణిలో "పెద్దకాపు" కాపించి, "పరిగపంట" ఏరి, "ధర్మజ్యోతి" వెలిగించి, మానవత్వానికి "అమరజ్యోతి" అయిన బాపూజీ "ఆత్మకథ"ను తెనుగు పద్యంచేసి "తపస్సిద్ధి" పొంది, "శిబిల"తో తన రచనలకు శిబిత చేకూర్చి [illegible] ప్రజాస్థానకవి. ఈ [illegible] అ[illegible] న,వ

“ఇనప కలాఖండాలు కూడా తెలుసుకునేవారికి ఎక్కు సం వాళ్ళ చాకచక్యం ఆ కళం తెలుసుకోగలిగిన ప్రతివాడు దొంగ అయ్యేందుకే ప్రయత్నిస్తాడు. అరకే కలల కొక రాత్రింతుకుని పనిచేస్తే చాలు...ఆ విద్య కరతలామలకం అయిపోతుంది. ఏ విద్య అయినా సరే పట్టుపట్టాక పరమావధి మయినా మార్పించడం బ్రహ్మతరం కాదు” అంటాడు చిట్టాడు. “సంకల్ప, వికల్పాలు మానవుని మనః ప్రవృత్తులమీద ఆధారపడి ఉంటాయి. మానసిక శక్తుల్ని మలుచుకోగల శక్తి మానవ చాకచక్యం. మైనం ముద్ద లాంటి మనస్సుని కోరిన రూపంలో దిద్ది తీర్చుకోగలదు” అంటుంది చిలకమ్మ.

ఇవి వారి మనఃప్రవృత్తులు. వారిద్దరూ తమ ప్రవృత్తుల్ని అధిగమించలేకపోతున్నారు. చిట్టాడికి చోరకళ యిట్టే అలవడి పోయింది. ఆ కళలో అతనిది అందెవేసిన చెయ్యి. చిలకమ్మగాజులు చిట్టాడే దొంగిలించాడనడానికి ఇంతకన్న వేరే ప్రత్యక్ష ప్రమాణం ఏం కావాలి? పోలీసుల దాకా పొక్కింది ఈ ఖబురు. చిటికలో చిట్టాడిచేతికి బేడీలు వేసేసి చిలకమ్మముందు నుంచోబెట్టి ‘ఈ కేడయేనా నీ గాజులు దొంగిలించింది!” అని అడిగాడు పోలీసు కానిస్టేబుల్ చిట్టాడిరెక్క పట్టుకొని ముందుకిలాగి. చిలకమ్మ భయంతో తల్లిని గట్టిగా పట్టుకుంది.

“చెప్పమ్మా చెప్పు! భయపడకు! వీణ్ణి నిలువునా చీరేసినా పాపంలేదు. వీడి చర్మం ఒలిపించేస్తాను. జైలులోకి పంపించేస్తాను. నువ్వుగనక ‘ఊఁ, అన్నావా! దుమ్ముగులి పోమే! పోలీసోళ్ళ కళ్ళల్లో దుమ్ముకొట్టేస్తావా దొంగవా”... అని మెడ పట్టుకొని ముందుకి గెంటుకొచ్చాడు పోలీసోడు చిట్టాణ్ణి. చిట్టాడు పిల్లవాడిచేతిలో బంతిలా ఉన్నాడు పోలీసువాడిచేతిలో.

“అమ్మబాబోయ్! చిట్టాడు జైలుకి వెళ్ళిపోతే ఎలా? కొరడాతో కొట్టేసి కొట్లో పారేస్తారా? దొంగాటలోకూడా తను ఎప్పుడూ చిట్టాడిని పోలీసాడికప్పగించలేదు. ఇప్పుడు మాత్రం ఎలా ఒప్పుకుంటుంది? “ఊహూ... వీడు. కాదు...” అని గట్టిగా అరిచింది చిట్టాడి కేసి చూడకుండానే పదేళ్ళ చిలకమ్మ కాటుకకళ్ళు నులుపుకుంటూ! దాంతో కథ అడ్డం తిరిగింది. సి. ఐ. డి. సిగ్గుపడి పోయాడు. పోలీసువాడు పళ్ళు పటపటా కొరికేడు చిట్టాడిని విడిచిపెట్టేసి. పోలీసు డిపార్టుమెంటుకే తలవంపులు తెచ్చిపెట్టింది చిలకమ్మ! అందరూ వెళ్ళి పోయారు. చేతులు విసురుకుంటూ వెళ్ళి పోతూన్న చిట్టాడిని తీక్షణంగా చూస్తూ నిలబడిపోయింది చిలకమ్మ. “పచ్చిదొంగ!” ఔను అదే విగ్రహం! ఆ కాకి నిక్కరు, అనువచ్చు గళ్ళచొక్కా, నుదుటి ముందరికి



★ హోంగ ★

పడిపోతూన్న ఆ క్రాపు ప్రత్యక్షంగా నిద్ర పోతూన్న తనమీదికివంగి చెవిపట్టిలాగి రాళ్ల జూకాలు తీసేసుకుంటున్నాడు. "తను నిద్రలో "అమ్మోయ్!" అని అరవబోయింది. గట్టిగా నోరు నొక్కేసి "అమ్మాళ్ళతో చెప్పకేం!" అని జాలిగా చూస్తూ వెళ్ళిపోయాడు.

చిలకమ్మ చిన్నపిల్ల అయినా హృదయం గంభీరమైంది. తను ఎవ్వరికీ అర్థంకాదు. అంత చిన్నపిల్లని అర్థంచేసుకుందుకు ఎవరు ప్రయత్నిస్తారు? ఆ లేతహృదయం లోతులు ఎవరికి కావాలి? కళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగాయి. ఆ నీళ్ళల్లో చిట్టాడుకూడ రివ్వున తిరుగుతున్నాడు. అర్థరాత్రి వేళ కూడ, లక్ష మందిలో ఉన్నా, తను అతన్ని కనుక్కో కలదు.

రాత్రి తెల్లవార్లూ ఒకటే కలవరింతలు. కలలోకూడ పోలీసుచేతిలో ఉన్న చిట్టాడే కళ్ళకు కట్టినట్లు ఉన్నాడు. "అమ్మాళ్ళతో, చెప్పకేం" అన్న మాటలు చెవుల్లో గింగురుమంటున్నాయి. ఇవి తప్ప వేరే ప్రపంచమేమీ తనకి కనిపించడమే లేదు. ఒళ్ళు సలసలా మసిలిపోతూంది. కూతురు భయపడిపోయిందని చెల్లమ్మ దిష్టి తీయించింది. విభూతులు పెట్టించింది. రక్షరేకులు కట్టించింది. మొక్కులు మొక్కింది. మూడు రోజులు మూసినకన్ను విప్పలేదు చిలకమ్మ! దాంతో జూకాలసంగతి మాసిపోయింది.

చెల్లమ్మ చాలా చమత్కారంగల మనిషి. మిల్లులో కూలిపనిచేసి ... బియ్యాలుదంపి, కారాలుకొట్టి, తాకట్లుపట్టి తూరుపేటలో ఒక చిన్న పూరిపాక వేసుకుంది. చేతికి బంగారు మురుగులు, మెళ్లో పులిచేరునాను, శంఖాలతావళం, పుస్తెలతాడు, చెవులకి దుద్దులు, చెంపస్వరాలు... నెత్తిమీద నాగరం, చేమంతిపువ్వు ... కాళ్ళకి కడియాలు, గొలుసులు, చేయించుకుంది. చిలకమ్మకి తెల్లరాళ్ళ దుద్దులు రాళ్ళజూకాలు, ముక్కుకి 'శ్రీ, శ్రీ' బేసర్లు, చేతికి ఉంగరాలు... కాళ్ళకి పాంజేబుపట్టాలు... జెడకి కుచ్చులు అవీ చేయించింది. గుట్టుగా, పొదుపుగా సంసారం నడుపుకుని కూతురికి గొప్ప సంబంధంచూసి పెళ్ళి చేయాలని కోరిక. చెల్లమ్మ కున్నదల్లా ఆ ఒక్క కూతురే! చెల్లమ్మ మొగుడు చిలకమ్మ పుట్టగానే మిలిటరీలోకి వెళ్ళిపోయి ఎవత్తెనో పెళ్ళిచేసుకొని అక్కడే ఉండిపోయాడు. అందుచేత ఆ ఒక్కగానొక్క కూతుర్ని పెన్నిధిలా చూసుకుని మురిసిపోతూంది చెల్లమ్మ. ఆ మాటకొస్తే చెల్లమ్మే కాదు. ఆ పేటపేటంతా, చూసినవాళ్ళంతా మురిసి

పోతారు. చిట్టాడికయితే పంచప్రాణా లూను. పుట్టగానే చిలకమ్మ పేరుపెట్టింది చిట్టాడే! కానీ చిలకమ్మ తలిదండ్రులికి నోచిపుట్టలేదు. తల్లిని మింగేసింది 16 వ యేట. తండ్రి ఉండీ లేనివాళ్ళల్లోనే జమ. తల్లి పోగానే ఆస్పత్రిలో ఆయాగా చేరి ఒక యాభైకి తక్కువ కాకుండా సంపాదించు కుంటూంది. కానీ ఆ చిట్టాడే తనకి గొంతుకి పట్టుకుని కూర్చున్నాడు. చిక్కు విడని ప్రశ్నే! గాలిదుమారంలాగే వచ్చి పడ తాడు.

అల్లంత దూరాన్నుంచి వస్తున్నా డంటేనే తనకి ఆనవాలు. అతను నడు స్తూంటే చిటుకుచిటుకు చప్పుడవుతుంది. దగ్గ రకువచ్చేవరకు లేసుఅల్లుకుంటూనే కూర్చుం టుంది. చిట్టాడితో వచ్చిన సెంటువాసనలు గుడిశంతా గుమ్మెత్తిపోయింది నిముషంలో.

"హలో! మైడియర్ చిలకా!" ఈల భాషతో పిలుస్తూ దగ్గరకు వచ్చాడు చిట్టాడు చిటికెలు వేసుకుంటూ.

"ఏమిటి ఈ గోరువంక భాష నువ్వూను ...ఎక్కడికి పోగ్గాతయారయ్యావు!" అంది కనుబొమ్మ లెగరేస్తూ లేసు అల్లుకుంటూనే.

"ఈ సిపాయీ కూతుర్ని తీసుకొని... మాయింటి మహాలక్ష్మిని చేసుకొని ... గృహ ప్రవేశమవుదామని!"

తన మెడచుట్టూ ఉన్న రుమాల్ని తీసి చిలకమ్మ మెడకేసిలాగుతూ అన్నాడు.

చిలకమ్మ కదలలేదు.. మెదలలేదు. నోరు విప్పకుండా అలాగే కూర్చుని అతని అందాన్ని పోసువిదోచుకుంటూంది కళ్ళతో. ఆ కాకినిక్కరు, నిలంరంగుబద్దీల చొక్కా కాలరుచుట్టూ పొగ్గా మెడకి చుట్టుకున్న గళ్ళరుమాలు. చేతికివాచీ...అంతా యన్. టి. రామారావులా...దొరతనమేగానీ దొంగతనం అతనిలో ఏమూల దాగిఉందో. అమాట తలంపుకి రాగానే ఆమె గుడ్లురిమి చూస్తున్నట్లే ఉంది. ఆమెలో ఏమేమి భావాలు, కోరికలు, తలంపులు కలియదీస్తున్నాయోమరి!...

"ఏమిటి ఆలోచిస్తున్నావు మైడియర్ స్వీట్ !"...అని ఒక్కసారి మొహం మీదికివచ్చి ఊదాడు చిట్టాడు చిలిపిగా.

"అహా ఏమీ లేదు!..."

"అయితే...త్వరగా పదమరి!..."

"నేను నీతో ఇకమీద ఎక్కడికీ రాను!...

తలవని తలంపుగా విన్న ఈమాటకి చిట్టాడు తట్టుకోలేక పోయాడు.

"ఏం?

'నువ్వు ముందు దొంగతనం మానె య్యాలి!

"మరినిన్ను దొరసానిని చెయ్యొద్దా చిలక రాణీ!

"నేను చెయ్యద్దు మొందుకు. దొంగాడి పెళ్ళాం దొరసానే! అందుకే నీతో..."

"మరి జీవనం?"

"ఉద్యోగం చెయ్యి!"

"ఔను. తేరగా కుప్పగా పోసుకొని కూర్చున్నారు ఉద్యోగాలు...! ఒకవేళ దొరికితేమాత్రం కడుపునిండని కూలిడబ్బు లేగా దక్కేవి. కష్టానికి కాలం కాదిది. న్యాయానికి మనం నోచుకోలేదు. నీకేంది తెల్సు! శ్రీరంగనీతులు చెప్పే ఆడేగానీ... గువ్వపిట్టలా గూట్లో కూకుంటే కూడొ స్తుందా! మూడురోజులుచేసే ముప్ఫయి రోజులు పస్తే...దొరలా బ్రతకాలంటే!... దొంగతనమే... చెయ్యాలి!... చిలకమ్మ గుడ్లు ఉరిమి చూస్తున్నాయి!

"కోటియిద్దెలు కూటికొరకే! సాలీసాలని కూటితో బతికే బదులు పస్తేనయం!" అతడు తేల్చిన సారాంశం అది.

"ఎందుకు చాలదు... నేను డాక్టరమ్మ దగ్గర ఆయాపని చేస్తున్నాను. నువ్వ కాంపౌండరుగా ఉండు...మనకుంటే మనుగడకేమీ లోటు లేదు...పరువు ప్రతి ష్టతో బ్రతకాలని అనుకోవాలే గానీ...


చిలకమ్మ ఆవేశం అతణ్ణి హతాశుణ్ణి చేసింది. చిట్టాడు చిలకమ్మని సీతాకోక చిలుకని చెయ్యలేక పోతున్నాడు...కాని ...చిలకమ్మ అతని మనుగడనే మార్చెయ్యా లనిగదా చూస్తూంది...అతని అహం దెబ్బ తింది. "సరే...అయితే నువ్వురావద్దులే... నే వెళ్ళిపోతున్నాను. ఈ చిట్టాడికి పట్ట ణంలో యిదేనా చిలక!" అంటూ విసు రుగా వెళ్ళిపోయాడు చిట్టాడు.

చిలకమ్మ వదురూ బెదురూ లేకుండా అలాగే కూర్చుని లేసు అల్లుకుంటూంది. తన జీవితమంతా చావుబ్రతుకుల మధ్య పెలగాటంలాఉంది! తను అతనిమీద పెట్టు కున్న ఆశాలతని త్రెంపుకోలేక పోతూంది. ఉజ్జ్వలంగా ఉద్యోగం చేసుకొని పొట్ట పోసుకుంటే ఎంతసంతోషంగా ఉంటుంది! ఎంతో వాన మారిమారి వచ్చినట్లు చిట్టాడు ఊరికి...ఊచలకీ మధ్యన మారిమారి తిరుగు తున్నాడు. కాని అతను అందరిలాంటివాడు కాడు. ఒక్క దొంగతనం మినహాయిస్తే... అతనికి తనమీదఉన్న ప్రేమలో తనదెన్నో వంతు! కాని ఇద్దరి ఆశయాలు...ఆశలు ఏకదృక్పథంలో నడిచినాగానీ 'పెళ్ళి' అనే ఫుల్ స్టాప్, దగ్గరకు వచ్చిచేరేలా కనిపిం చడం లేదు దానికి మూలకారకురాలు "చిల కమ్మే" అంటాడు చిట్టాడు.

"చిట్టాడే!" అంటుంది చిలకమ్మ.

"నువ్వా జీవనం విడిచిపెట్టెయ్యి! చిన్న తిరుపతి వెళ్ళి పెళ్ళి చేసుకుందాం" మంటుంది. చిలకమ్మ.

"పెళ్ళి చేసుకోవాలని అనుకుంటే నా జీవితాన్ని గురించి అడగవద్దు!" అంటాడు





★ దొంగ ★

చిట్టాడు. చోరకళ అతని కుగ్గపాలతో రక్తంలో రంగరించుకునిపోయిన ఈ జీవనాన్ని విడిచిపెట్టడం అతని తరంగాదు. ఆ విద్యలో అతని కలవడిన హస్తలాఘవానికి ఏదైనా యూనివర్సిటీ ఉంటే తప్పక మెడల్ వచ్చే ఉండేది. తెనుగులో విశ్వవిద్యాలంటే గజదొంగ అనవచ్చు. పిక్ పాకెట్ లో ప్రసిద్ధికెక్కాడు అదేదో రాత్రి బహదూర్, విగుడులాగ.

అతను భుజాలు విరుచుకుంటూ వెళ్ళిపోయిన తర్వాత ఎంతసేపో చిలకమ్మ తనలో తనే తలపోసుకుంటూ కూర్చుంది. చిట్టాడిని ఎలా దిద్దాలి? ఇదే సమస్య చిలకమ్మ ఇరవైనాలుగు గంటలూ నీడలా వెన్నంటి వేధిస్తూంది. తీరా మూడుముళ్లు పడ్డాక మొదటికే మోసం వస్తే! పుట్టుకతో పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదని పెద్దలు చెప్పనే చెప్పారు. నైజ గుణానికి గుడ్డికంటికి మందే లేదు. ఛీ తనొక దొంగాడి పెళ్ళామా! పుట్టే పిల్లలు పిక్ పాకెట్ గాడి పిల్లల్లాగా పెరగాలా? ఆనాటి సంఘటనతో చిలకమ్మ చిట్టాడిని పూర్తిగా పోగొట్టుకున్నట్లే!

భౌతికంగా ఒకర్నొకరు పోగొట్టుకున్నా మానసికంగా అనుబంధాలు తెగిపోవడం లేదు. అవి ఇద్దరి హృదయాల్లోను గూడు కట్టుకుని కూర్చున్నాయి. "చిట్టాడు యిక రాడు!" కలవరిస్తూంది చిలకమ్మ! తన కలలన్నీ కరిగిపోయాయి. ఆశలన్నీ అడుగంటిపోయాయి. తనీ ప్రపంచంలో సాధించగల్గింది ఏముంది గనక? చిలకమ్మ జీవితానికి శిథిలత ఏర్పడింది. కళ్ళల్లో నీళ్లు కాపుర ముంటున్నాయి. రాత్రయితే చాలు ఆలోచనలు సాలెగూడులా అల్లుకుంటున్నాయి. ప్రకృతి కూడా తాపంతో తన్నుకుంటూంది. వానలేని పిడుగులా వచ్చి పడ్డాడు చిట్టాడు. చిట్టాడితో కూడ వచ్చిన వేడిగాడ్పుకి గుడిసంతా వేడెక్కిపోయి సల్లయింది.

"చిలకా! రామచిలకా!...అలవి కాని ఆపదవచ్చిపడిపోయింది. తెలుసున్న పోలీసోడు వెంటబడ్డాడు!" మళ్ళీ ఏదో ముప్పు ముంచుకొచ్చింది. చిలకమ్మకి నిలువు గుడ్లు పడిపోయాయి.

చిలకమ్మ జవాబుకి ఎదురుచూడకుండానే చిట్టాడు పేంటుజేబులోంచి ఒక మల్లెమొగ్గల క్రొత్త నెక్లెస్సు తీశాడు.

"ఇదిగో చూశావా! దిన్ని కంటికికనిపించకుండా ఎంత తెలివితేటలతో దాస్తానో!... ఇప్పుడప్పుడే పెట్టుకోవద్దు. నీకోసరమే ఎత్తుకొచ్చాను. నువ్వు మెడలో పెట్టుకుంటే చూసి మురిసిపోదామని! కోరికగా ఉంది. డాబాఇంట్లో రాత్రి పెళ్ళి అవుతోంది..."

"పెళ్ళికూతురు మెళ్ళోంచి ఎత్తుకొచ్చావా?" ఒక్క కేక పెట్టింది చిలకమ్మ. వెర్రిగా గ్రుడ్లు పెద్దవిచేసుకొని.

"ఛీ! నేనంటే నీకెందుకంత అనుమానం! ఒక క్షుద్రమూర్ఖుడిలాగ... బందిపోటు దొంగలాగ చూస్తున్నావు. పదిళ్ల పిల్ల మెళ్ళో మెరుస్తూంటే... వెనకనుంచి కొట్టుకొచ్చేశా!..."

"వాళ్లు ఎంత బాధపడుతూంటారో! వెళ్ళి ఇచ్చేసిరా పో!" ఆవేశంతో అరిచింది చిలకమ్మ.

"పిచ్చి చిలకా! ఎందుకంత భయపడతావ్? వాళ్ళకిదో లెక్కా... కోటికి పడగలెత్తి ఉన్నారు. నాకు టైములేదు. నువ్వు దీన్ని ఎలాదాస్తావో!...జాగ్రత్తగా, పిట్టకికూడ తెలియనీయకు సుమా! అది... నీకోసరమే..." ఆమాటలు బయటగాలిలో కలిసిపోయాయి. అతను గాలిలో కలిసిపోయాడు. చిలకమ్మ చైతన్యంలేకుండా అలా కళ్ళప్పజెప్పిచూస్తూ నిలబడిపోయింది.

ఆరాత్రంతా చిలకమ్మకి కంటిమీద కునుకులేదు. తొందరపాటే తను చెప్పేసి ఉంటే? ముక్కయి బంగనిది మూనై బంగు తుందా? అనాడే కనక తను 'ఊ' అని ఉంటే? ఛీ... కానీ... వచ్చినోడు తిరిగి కటకటాల్లోకి పోతే? రెండుమూడు సంవత్సరాలదాకా పాతికేడీని పట్టాయించుకు తింటారు. చిలకమ్మ విచారసాగరం అయిపోయింది. పోలీసోళ్ళ ఫోరాలోనే బ్రతుకంతా తెల్లవారుతూంది. రేపో నేడో పట్టేసుకుంటారు. జైల్లోతోసేస్తారు. అంతే ఆడిరాతంతే. ఎక్కడ దొంగతనం జరిగినా ఈళ్లే ఎత్తుకెళ్లారు... జీవితమంతా ఇలా ఎన్నాళ్ళు కళ్లుకొచేలా కాచుకొని కూర్చోగలదు? చిట్టాడికి తన హృదయం చీల్చి చూపించినా అర్థంకాదు. అతడు తన హృదయపథంలో వేళ్లుపాతుకుని కూర్చున్నాడు. కూకటివేళ్ళతో కూల్చి పారెయ్యడానికి దేనయినా కాలిపనా? ఇదేదైనా సినిమాకనకనా రీలుమార్చి రీలు పెట్టడానికి. తిరిగి వచ్చాకమాత్రం... చిట్టాడు తిరుగుతాడా? మారుతాడా? కలలోవార్త! ఆలోచనతోనే తెల్లవార్చేసింది. లేచీలేవనంతో నే పోలీసు స్టేషనువైపుకే బయలుదేరింది. అంతా తను ఎదురుచూసినట్లే అయింది. అనుకున్నదంతా అక్షరాలా జరిగింది. ఎనిమిది గంటలకల్లా పగలవర్రుకుడితో పోలీసోడు, పోలీసోడితో తనుకూడా పోలీసు స్టేషనులోకి దూరింది.

ఇన్‌స్పెక్టరు చిలకమ్మని తీవ్రంగా చూశాడు. ముఖంచూసి చూడటంతోటే ముఖకవళికల్ని ఆకళించుకునే శక్తిగల అతనికళ్లు చిలకమ్మనికెంకించలేకపోయాయి. కానీ తన విధ్యుక్తధర్మాన్ని నేరవేర్చు



చిత్రం: ఎమ్. వెంకటేశ్వరశాస్త్రి, కాకినాడ.

కునేందుకు ముందుకూర్చీలో కూర్చుని.

"ఏయ్! ఎవరునువ్వు?" అడిగాడు అధికారంగా!

"దొంగని!"

ఇన్‌స్పెక్టరు ఒక్కసారిఉలిక్కిపడ్డాడు.

"దొంగవా?" అన్నాడు అప్రయత్నంగానే.

'ఈ నెక్లెస్ను తీసింది నేనేనండి!" అని ఆ నెక్లెస్ను అతనికి అందించింది.

"ఎప్పుడు తీశావు?" అడిగాడు నెక్లెసు అందుకుంటూనే.

"నిన్న!" తొణకకుండా సమాధానం చెప్పింది చిలకమ్మ.

"ఎన్నిగంటలకి?" నెక్లెస్ను బాగా పరీక్షిస్తూ అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"రాత్రి పదిగంటలకి!"

"ఎలాతీశావు?" నోట్లో పెన్సిలుపెట్టుకొని ఆలోచిస్తూనే అడిగాడు.

"రాత్రి సినిమానుంచి వస్తూంటే ఆ పిల్ల దారితప్పిపోయింది. దారిచూపిస్తానని పుంతల్లోకి తీసుకొనిపోయి మోసంచేశాను" అలా కరెక్ట్ ఆన్సర్ చెబుతూంటే అనుమానించడానికి అవకాశమిస్తేగా!... అతనొకసారి చిలకమ్మని క్రిందనుంచి పైదాకా చూశాడు! తన్ను బుట్టలోపెట్టి బోల్తాకొట్టించేస్తున్నట్లున్నాయి చిలకమ్మచూపులు...చిలకమ్మ కవేవీ పట్టినట్లులేవు.

"ఏయ్ 304 ... కేసురిజిస్టరు తీసుకొనిరా!..."అని కేకవేసి వెయ్యటంతోనే టేబిల్ మీదికి రిజిస్టర్ వచ్చిపడింది. కేసు రిజిస్టరు తిరగేస్తున్న అతనికళ్ళు మధ్యమధ్య చిలకమ్మనికూడ తిరగేస్తూనే ఉన్నాయి.

ఇంతలో 304 ఒక పెద్దమనిషిని, ఒక పదేళ్ళలోపు అమ్మాయిని వెంటబెట్టుకొచ్చి ఇన్‌స్పెక్టరు చెవిలో ఏదోఊదాడు. వాళ్లని బెంచిమీద కూర్చోబెట్టి వెళ్ళిపోయాడు 304.

"ఈనగ మీదేనాండీ?" అని అనగని చూపిస్తూ అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"ఔనండీ!"

"ఈనగ ఈపిల్లమెళ్ళోంచే తీశావా?" అని చిలకమ్మకేసి తిరిగి అడిగాడు ఇన్‌స్పెక్టరు.

"ఔనండీ! అంటె చిలకమ్మ ఆఅమ్మాయి కేసి చూడకుండానే.

"చిట్టాడునీకేమవుతాడు?" అని అడిగాడు ఇన్‌స్పెక్టరు అర్థయుక్తంగా నవ్వుకుంటూ.

చిలకమ్మ కొంచెంకూడ కదలలేదు.


"చిట్టాడెవరండీ?" అంది ఎరగనట్లు.


"అయితే అతన్ని నీకు తెలియనే తెలియదన్నమాట!...అంతేనా?"


"అతనెవరో నాకు అసలేమీ తెలియదండీ!" అంది అయోమయంగా చూస్తూ.

చిలకమ్మ వాఙ్మూలం పూర్తిఅయింది, కేసు బలపడిపోయింది. వెంటనే 304 వచ్చి చిలకమ్మని లాకప్‌లో ఉంచాడు. చిలకమ్మ పెదిమెలలోనుంచి ఎవరికీ అర్థంకాని ఒక చిరునవ్వు...పెదిమెలలోనే లీనమయిపోయింది. పోలీసువెనకాల వెడుతూన్న చిలకమ్మ తనుచేస్తూన్న పనికి తనలో తనే ఉప్పొంగిపోతూంది.

చిట్టాడికి ఇతరకేడీల మూలాన విషయం అంతు చిక్కగానే ఆశ్చర్యంవేసింది. తన







★ దొంగ ★

కొట్టైవిరిగి జైలులోనే పడినందుకు ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు. ఈ సారి కూడ తన పాచిక బాగానే పారింది. తను కోటలో పాగా వేశాడు. ఈపాటికి చిలకమ్మతో దివ్యంగా పెళ్ళిఅయిపోతుంది. అనుకుంటూ ఆనందాబ్ధిలో ఈల వేసుకుంటూ...సిగరెట్టు పొగలు క్రక్కుతూ...పాతపనిలోకి ప్రవేశించాడు మామూలుగా. వెనకనుంచే 304 వచ్చి బేడీలు తగిలించి తిన్నగా తీసికొని వెళ్లాడు కోర్టుకి పహారాలోఉంచిన పాత కేడీని. అనుమానంమీద అరెస్టుచేసి.

కోర్టులో మామూలుగా జనమంతా గుంపులు గుంపులుగా కూడుకుంటున్నారు. గవర్నమెంటు ప్లీడరు ప్రశ్నలకి చిలకమ్మ సూటిగా జవాబులు చెబుతూనే ఉంది.

"ఈనగ నువ్వేతీశావా?" అడిగాడు ప్లీడరు ఆనగని చూపిస్తూ.

"ఔను!" అని స్పష్టంగా ఉచ్చరించింది చిలకమ్మ.

"ఎప్పుడు!" కాస్త అధికారంగానే అడిగాడు అతను.

"మొన్న ఆదివారం రాత్రి!"

"ఎందుకు తీశావు?"

"నాకు పెట్టుకోవాలని మనుసేసింది."

"ఇంతకు ముందెన్ని సార్లు యిలా దొంగతనం చేశావు? నీ వొంటిమీదఉన్న నగలన్నీ అట్లాంటి బాపతేనా?"

"లేదండి. ఇదే మొదటసారి"

"నీకు పెళ్ళి అయిందా?"

"లేదు."

"అయితే...నీకు చిట్టాడేమవుతాడు?"

"చిట్టాడెవరండీ?" అడిగింది మళ్ళీ ఆశ్చర్యంగా.

"నువ్వు ఇక్కడ ప్రశ్నలు వెయ్యకూడదు."

"నాకు చిట్టాడు తెలియదండీ!" అతి అమాయకంగా జవాబుచెప్పింది.

"చిట్టాడు దీన్ని తీసి నీకిచ్చాడంటాను... అంటే నువ్వే దొంగతనం చెయ్యలేదంటాను దానికేమంటావు? అడ్డుప్రశ్న వేశాడు."

"శుద్ధ అబద్ధం! అది నేనే తీశాను... నేనే దొంగని..." అంది ఆత్రంతో కూడిన కంఠస్వరంతో.

"మరి ఆపిల్ల నువ్వు తియ్యలేదంటూందేం?" క్రాస్ ఎగ్జామిన్ చేశాడు...ప్లీడరు.

"ఆపిల్లకేం తెలుసండీ! పసిపిల్ల... వెనకనుంచి వెళ్ళి నేనే తీశానండి.!" ఆవేశంతో అరుస్తూంది చిలకమ్మ బోనులో పులిలాగ.

బోను కవతల నుంచున్న చిట్టాడు భూమి

లోకి దించుకు పోతున్నాడు. చిలకమ్మ పలుకులు అతని నరనరాల్ని రంపంతో చెక్కుతున్నట్లనిపించింది. ఛీ! ఇలాంటి చిలకమ్మ పలుకులెన్నోగా తను అలక్ష్యంగా తీసి పారేశాడు. తను చేతులారా అనంతరాశిని కాల త్రన్నుకుంటున్నాడు. అతని మనస్సు చలించిపోతూంది. "నేనే తీశాను!" అని కోర్టువారిముందు గొంతుక చించుకోవాలని అనిపించింది. కాని అతనిమాటలు గొంతు పెగిలి ఇవతలికి రావడంలేదు కలలోలాగ "మూడు నెలలు జైలు!" అని జడ్జీ శిక్ష విధించినప్పుడు అతని చెవుల్ని అతనే నమ్మలేక పోతున్నాడు. అతనిచుట్టు భూమి గిరగిరా తిరిగిపోతూంది. తలుపులు గట్టిగా పట్టుకొని నిలబడ్డాడు. ఇంక తను చిలకమ్మని ఏ మొహం పెట్టుకొని చూడగలడు? తనకోసమేనా చిలకమ్మ ఇంత పనిచేసింది? "ప్రేమఅంటే ఇదా!" ఈ శేమిటి?— ఆనాడు చిన్నతనంలో జాకాలు తీసికొన్నప్పుడుకూడ...అంతే. పోలీసు వాళ్ళనే డీలకొట్టేసింది. నిజంగా చిలకమ్మతో తనని పోల్చి చూసుకుంటే చిలకమ్మ కాలిగోరికికూడా పోలడు. చిన్నప్పటి నుంచీ కంటికిరెప్పలా కాపాడుకుంటూంది. తనో చేతులారా జైలుకప్పజెప్పేశాడు! ఇంక తన్ను ఎవ్వరూ క్షమించరు! అసలు తను క్షంతవ్యుడు కాడు. తను జైలుకి వెళ్లినప్పుడల్లా చిలకమ్మ ఎంత బాధపడేదో ఇప్పుడుకదా తనకి తెలిసివస్తూంది. చివరకి చిలకమ్మ తనకి కనువిప్పు కలిగించింది. నిజంగా తనది హృదయంకాదు శిల!...చిలకమ్మ తనచేయి జారిపోయింది. తన జీవితంలోనుంచె...శాశ్వతంగా జారిపోయింది.

మూడు నెలలు...పన్నెండు వారాలు... తొంభైరోజులు, నూటఏభై పూటలూ... రాత్రింబగళ్ళు...పూటకొక యుగంలా గడిచింది. నిజానికి జైలుకివెళ్ళింది చిలకమ్మ కాదు. తను! ఆ మూడు నెలలు తను ఆ జైలు చుట్టూ కాళ్ళు బలపాలు కట్టేలా పిచ్చివాడిలా ప్రదక్షిణాలు చేశాడు. జైలు సమ్ముఖంలోనే పడిగాపులుపడి ఉండేవాడు.

మూడు నెలలూ నిండి ఆ వేళ చిలకమ్మని విడుదల చేశారు. ఆరుగంటలకే నైట్ డ్యూటీ నుంచి వచ్చి జైలు గేటుకి ఇవతలగా వున్న గుడి అరుగు ప్రక్కన చిన్న సందులో మొదట్లో రెండు చేతులూ కట్టుకొని పారా ఇస్తున్నాడు. జైలు గంటలు ఎనిమిది కొట్టే కొడుతూండగానే చిలకమ్మ వచ్చి తిన్నగా ఆ గుడిలోపలి అరుగుమీద కూర్చుంది. చిలకమ్మ ఒక్కరంగుచిలక కాదు. పంచవన్నెల చిలక. చిలకమ్మ శృంగారం చూరగొంటూ రెప్పపాటు వెయ్యకుండా అరనిముషం ఆలోచిస్తున్నాడు చిట్టాడు. చెంపకి చెయ్యి ఆనించుకుని ఒయ్యారంగా కూర్చున్న చిలకమ్మ, మామిడి పిందెల తోపురంచు, అంచుగల చిలకపచ్చరంగు చీర కట్టుకొని తోపురంగు క్రేపుసిల్కు జాకెట్టు తొడుక్కొని శ్రీరంజనిలా నిలిచి చూపులూ— తనూను. చెక్కిళ్ళ కానించుకొని వున్న ఆ చేతి జమీందారీ ఉంగరంలో రాళ్ళు, దానికి పోటీగా చెవులలోంచి మెరుస్తూన్న మామిడి పిందెల దుద్దులజోడు, జోడుకుమించి మించిన నెమలి ఆకారంలోను, శ్రీ ఆకారంలోను రెండు ముక్కులకీ గున్న ఆ వేసరుల మెరుపులు అన్నీ మిళితమై చిలకమ్మ మొత్తం ఒక రత్నంలా మెరిసిపోతూ కూర్చుంది.

"నువ్వు బాగా చిక్కిపోయావు!" అని అన్నాడు—వెనకనుంచి వచ్చి చిలకమ్మ పక్కగా నుంచుని చిట్టాడు.

చిలకమ్మ గతుక్కుమంది—తనని తలంపుగా జరిగిన సంఘటనకి. ఒక్కసారి క్రీగంటితో చూసి తల దించేసుకుంది.

"నువ్వింత పని చేస్తావని కలలోకూడా అనుకోలేదు...అతని కంఠంలో జీరపడింది.

"..................."

"చిలకా చూశావా! ఇదిగో రాత్రిళ్లు మిల్లులో నైట్ డ్యూటీ చేసి దాంతో సంపాదించిన డబ్బుతో చేయించిన...చిన్నప్పుడు నీ చెవినుండి లాక్కున్న నీరాళ్ల జూకాలు!" అంటూ చెయ్యి విప్పి చేతిలో పెట్టాడు.

"ఇదిగో ఈ మల్లెమొగ్గలు పెళ్లెను చూశావా? పగలల్లా ఆఫీసులో పనిచేసి చేయించాను పేరట్ నీకోసమే!" అంటూ ఆమె మెడలో స్వహస్తాలతో అలంకరించాడు చిట్టాడు. చెట్టుమీద కూర్చున్న చిలకా గోరువంకలు కిచకిచ మన్నాయి.

"ఈ వేళకోసం... ఈ శుభసమయంకోసం ఎన్ని ప్రొమొక్కులు మొక్కుకున్నానో...అదిగో ఆ అమ్మవారే సాక్షి! నేనునిన్ను దూరం చేసుకున్నాను. నువ్వు నన్ను మరింత శాశ్వతంగా నీవాడినిగా చేసుకున్నావు నేను నిన్ను పోగొట్టుకున్నాను. నువ్వు నన్ను సంపాదించుకున్నావు. నేను ఓడిపోయి గెలిచాను.

ఈ వేళ ఆఫీసుకి సెలవుపెట్టి వచ్చాను. నీ కోసమే" అని గడ్డం పట్టుకొని పైకెత్తి కళ్ళల్లోకి చూశాడు చిట్టాడు. ఆ చూపులో ఏ ఆకర్షణ ఉందో గానీ అతన్నే ఒళ్లంతా కళ్లు చేసుకొని చూస్తూ కూర్చుంది చిలకమ్మ. నాలుగు కళ్లు పువ్వువర్షాలు కురిపించాయి. చిట్టాడు చిలకమ్మను చెయ్యి పట్టుకొని పైకి లేవదీశాడు. ఇద్దరూ బయలుదేరారు. నాలుగు కాళ్లు అవ్యక్తంగా చిట్టాడి ఇంట్లోకే గృహప్రవేశం చేశాయి. ★

సుభద్రా సదన్

సౌభద్ర

(గతసంచిక తరువాయి)

ఒకరోజు ప్రకాశం, రమాకాంతం కళాశాలనుండి కలిసి వస్తున్నారు. ప్రకాశం తండ్రి దగ్గరనుండి టపాలో వచ్చిన ఉత్తరం విప్పి చదవసాగాడు.

క్షేమం. ది..........

చిరంజీవి ప్రకాశాన్ని, ...పురం

దీర్ఘాయువుగా దీవించి వ్రాయునది. నీవు వ్రాసిన ఉత్తరముందింది. ఇక్కడ అంతా క్షేమం. మీ అమ్మ విషయం, డాక్టరుగారు కూడా నీవు చెప్పినట్లే చెప్పారు.

ఇంతవరకూ మీ అమ్మకు నా జీవితంలో ఏమి సౌకర్యాలు కల్పించానో ఆకళించుకునే ఓపిక, తీరిక నాకు లేవు—నేను నాటకాల్లో వేషాలు వేస్తూ మీ అమ్మని నిర్లక్ష్యం చేశానని నువ్వు, మిగతా వారు అనుకోవటమేమంత అసహజం కాదు. కాని యీ పైమాట మీ అమ్మతో అంటే సమాధానం దొరుకుతుం దనుకుంటా—వ్యక్తిగతంగా కొంత కాలంలో జీవితం ప్రారంభించబోయే నీకు యిది తెలియజేయడం అవసరం.

'ప్రేమంటే పదుగు' యెదుట—పెదవులు కదుపుకోవటం, కళ్ళలో కళ్ళతో చూచుకోవటం, ముఖమంతా వెకిలినవ్వులతో నింపుకోవటం కాదు. భాండం నిండుగా నీరుంటే పవయాన వున్న బరువు, నీరు వంపివేసిన వప్పుడుండదు. ప్రేమ చాలా పవిత్రమైనది. బాహ్యదృగ్గోచరమైన ఒంపు సొంపులు, వయ్యారాలను జనించేది ప్రేమ కాదు, తృష్ణ—అంతరంగాల్లోనే అనురాగాలు పొందికగా వున్నాయి కూడ. నిత్యసేవాదరణలవల్ల కలిగిన ప్రేమ శాశ్వతం—నేను భర్తగా మీ అమ్మకు సర్వవిధాలా తృప్తినిచ్చానా అనే విచారణ చేయవలసిన అవసరం మీకు కనపడటం లేదు. నా బాధ్యతల నిర్వహణలో లోపం లేదని చెప్పలేను కాని మీ అమ్మను భార్యగా పొంది నేను మాత్రం సుఖపడుతున్నానని చెప్పగలను. ఇది కుమారుడవు కాబట్టి నీకు మాత్రమే చెప్పదగినది.

అమ్మ-దగ్గు, ఆయాసం గురించి—నాకు పనుల తొందర ఎక్కువగా వుంటోంది. నీ చదువుకి అప్పు యివ్వటమే కాక నా జీతం ఎక్కువ చేశారు బంగారయ్యగారు. ఆయనకు కూడా న్యాయం చేయాలి నేను. వినా యింటి పనులు కొన్ని-బరువులు మోయటం లాంటివి-భుజాన వేసుకుందామని ప్రయత్నిస్తే మీ అమ్మ ఒప్పుకోవటం లేదు. నేను ప్రొద్దునాకి వచ్చేదాకా భోజనానికి కూచునని కూర్చోవద్దని చెప్పినా వినిపించుకోలేదు. మార్గం కనపడక నాకోసం కూర్చున్న ఒకనాడు—భోజనం చేసేది లేదని భీష్మిస్తే, కళ్ళంతా నీళ్ళు చేసుకుని చివరికి—అంగీకరించింది. నా ఓపికవంతవరకూ అలసట రాకుండా చూస్తాను.

ఇక—మా అక్క మంగళాంబ—క్రొత్త యిల్లు కట్టుబడి వ్యవహారాలన్నీ దగ్గరుండి చూస్తూవుంది కాబట్టి 'రాలేనన్న' దని మన యింటిలో చాలాకాలం చదువుకోసం వున్న ఆమె కుమారుడు వ్రాశాడు... నేను వ్రాయకపోతే నీకు మరోక విధంగా తోచవచ్చునని వాళ్ళకు వ్రాశాను. కాని, నాకే జవాబు వస్తుందని ముందే తెలుసు—నువ్వు చేసే ఉపకారం, మానవుడిగా జన్మించినందుకు నీ విధియని నిర్వర్తించాలి కాని ప్రతి ఫలాపేక్షతో చేయకూడదు. మీ అమ్మ నీ కాశీస్సులు తెలుపమంది.

'కిరీటి'

* * *

ప్రకాశం పక్కన నడుస్తున్న రమాకాంతం ముందు ఆగిన ప్రతిమను చూసి వెనక్కు తగ్గి ఆగిపోయాడు. వీళ్ళకోసమే ప్రతిమ, ఆమె సహాధ్యాయినులు ఆగినట్లు తోచింది. ఉత్తరం చదవటం పూర్తిచేసిన ప్రకాశం రమాకాంతం తీరు చూసి,

"ఏం? అలా వెనక బడుతున్నావు? పదు?" అన్నాడు.

"అబ్బబ్బ...ఏం లేదు...మీ నాన్నగారు వ్రాశారా ఉత్తరం? మీ అమ్మగారు...కులాసాగా వున్నారా?" తడబడుతూ అడిగాడు రమాకాంతం.

"ఆ కులాసాగానే..."

"నమస్తే ప్రకాశంగారూ."

ప్రకాశం తలపైకెత్తి ప్రతిమను, ఆమె స్నేహితురాండ్రను చూసి "నమస్తే" అన్నాడు.

ప్రతిమ నేత్రాలు విస్ఫులింగాలను వెదజల్లుతున్నాయి. ఆమె చేతిలో ఏదో కాగితముంది. ప్రతిమను చూసిన రమాకాంతం ప్రకాశం వెనకకు చేరాడు.

"మీరు చాలా మంచివారని అభిప్రాయపడ్డాను యింతవరకూ. కాని, మీ విజ్ఞత, ఆదర్శము, ఆశయము గరిమెత్తి యుగళగీతాలు పాడి, రంజింప జేయడంలోనూ, గొంతుకొండి ఊపిరి సలపకుండా ఊదరగొట్టి వరవళం చేయడంలో నేవనీ, మాటల్లో నయమూ, వినయమూ కనపరచి-మోసం చేయగలరని గ్రహించాను."

"అసలువిషయం చెప్పకుండా, అంత ఆగ్రహం చూపటం-అనుచిత మనుకుంటాను ప్రతిమాదేవీ." కోపంతో వణికిపోతున్న ప్రతిమతో అన్నాడు ప్రకాశం... రెండు గుటకలుమింగి జేబునుండి కర్చీఫ్ తీశాడు రమాకాంతం.

"విషయం చెప్పడ మెందుకూ, ప్రత్యక్షంగా ప్రూఫ్ చూపవే ప్రతిమా!—హీరోకి" అందొక విద్యార్థిని.

"విషయమా?—మొన్న మీరు పొరపాటున లైబ్రరీలో నా పుస్తకం తీసుకువెళ్ళి, తిరిగ యీ ఉత్తరముందులో వుంచి పంపారు. గుర్తుందా? దీనినిబట్టి నా పుస్తకం మీరు తీసుకువెళ్ళటం, మీ పుస్తకం మరొకరు తీసుకెళ్ళడం - కావాలని చేసినదని తెలుస్తోంది. - ఒకసారి మీ ప్రజ్ఞ మీరు వ్రాసిన ప్రేమలేఖ చూసుకుంటే తెలుస్తుంది." అని ప్రకాశంచేతికి చేతిలోని జాబందించింది.

ప్రకాశంలాడ్జి మిత్రులు మరికొందరు విద్యార్థులు

"ఏం జరిగిందంటూ" చుట్టూ చేరారు.

ఉత్తరం చదివి, రమాకాంతం దిశ చూశాడు ప్రకాశం. రమాకాంతం ఏదో మాట్లాడబోయి, గుటకలు మ్రింగి ప్రశ్న మీటకరించాడు.

ఉత్తరాన్ని చింపివేసి, ప్రకాశం ప్రతిమ వంక చూస్తూ,

"చాలా విచారిస్తున్నాను. పొరపాటయ్యింది. ఇంకెప్పుడూ..." అంటూంటే—ప్రతిమ అందుకొని.

"ఇలాంటి బుద్ధితక్కువ పనులు చెయ్యను అనండి" అంది.

"ఆఁ...చెయ్యను' అంటూ ప్రకాశం తలవంచుకు వడిగా ముందుకు నడిచాడు. ఇదంతా చూస్తున్న రమాకాంతం, ప్రతిమతో ఏదో చెప్పబోయి, పెదవులు కదిలి—మాటరాక ప్రకాశాన్ననుసరించి వెళ్ళిపోయాడు.

"ఇదేమిటి! ప్రకాశం ఇలాచేస్తాడంటే

తమ్మలేకుండా వున్నాను.” అన్నాడు గుంపులోని విద్యార్థి.

“రూముకువెళ్ళి తెలుసుకుందాంపదండ”ని పరమేశం, విద్యార్థులూ ప్రకాశం వెళ్ళిన వైపు సాగారు.

“మేకతోలు కప్పుకున్న పులి...ఎవరు మాత్రం అనుకున్నారు” అందొక విద్యార్థిని.

“ఇంక చాలు — అతను తప్పొప్పుకున్నప్పుడు మనం మాట్లాడకూడదు—పదండి పోదాం” అని ప్రతిమ స్నేహితురాండ్రతో వెళ్ళిపోయింది.

గదికి చేరి ప్రకాశం బట్టలు మార్చుకుంటున్నాడు. తన్ననుసరించివస్తున్న రమాకాంతంతో, ఏమీమాట్లాడక మౌనంగా వుండిపోయాడు. రమాకాంతమే నెమ్మదిగా మాట్లాడాడు ప్రకాశంవేపక నుంచుని:

“క్షమించు ప్రకాశం—ఇంత పర్యవసానం దనుకోలేదు... నేనే రాశాను...ఆ ఉత్తరాన్ని—నిన్ను సాదరంగా చూడటం వల్ల, నువ్వంటే ప్రేమేమోనని...అలా వ్రాశాను—ఏడిపిద్దామని.”

“ఏడిపించిందిగా” కిటికీలోంచి బయటికి చూస్తూ అన్నాడు ప్రకాశం.

“కాదు”...

“ఏం కాదు? ఆడది నీవైపు స్నేహభావముతో చూచినంతమాత్రాన ప్రేమిస్తోందని నీ ఉద్దేశమా?...ఎందుకొచ్చాం ఇక్కడికి? ఏం చేస్తున్నాం అనే విచక్షణలేక, హావభావ చేష్టలకి, దరహాసాలకీలొంగి నిత్యం అమ్మాయిలవెంట తిరగప్రయత్నించడానికి- ఏడిపించడంలో ఆనంద మనుభవించడానికి సిగ్గురావటంలేదూ నీకు? — అది నీ దౌర్భాగ్యంకాదూ?—

ఏం? ఆడదంటే అంత తేలికా? - ‘అబల’ అనుకున్నావా ఆమెని? ఒక్క ఆడది- రౌడీవెంట నిలబడి, విజృంభిస్తే...జవాబు చెప్పలేక గుడ్లు తేలవేశావే?...


జరిగిందేదో జరిగింది కాని—ఎవరికీ చెప్పక యింకిలాంటిపనులకు దిగక, హాయిగా చదువుకో” హితబోధ చేశాడు ప్రకాశం.

“నే నప్పుడే అనుమానించాను ప్రకాశం, ఈపని నీదికాదనీ, మన ప్రబుద్ధుడి దనీనూ” గదిలో మిత్రులతో ప్రవేశిస్తూ అన్నాడు పరమేశం.

అప్పటికే దిగాలుగా, ఒళ్ళంతా చెమట పట్టి, ఖిన్నవదనుడై కూర్చున్నాడు రమాకాంతం.

“మీ కందరికీ నామీదవున్న ప్రేమ నాకు తెలుసు. ఇప్పటికే జరిగినదానికి రమాకాంతం చాలా బాధపడుతున్నాడు-ఇంకా బాధ పెట్టకండి.” ప్రకాశం అందర్నీ ఎవరి గదులకు వాళ్ళను పంపేసి స్నానానికి వెళ్ళాడు.

స్నానంచేసి వచ్చేప్పటికి రమాకాంతం కనపడలేదు. అలవాటు ప్రకారం బీచికి వెళ్ళాడనుకున్నాడు ప్రకాశం. రాత్రి తొమ్మిదిగంటలయ్యింది. ప్రకాశం తన గదిలో చదువుకుంటున్నాడు. వైశ్యాహాస్టలు పూలచెట్లనించి సుగంధాన్ని మోసుకువచ్చి అందిస్తోంది మందపవనం. వైశ్యాహాస్టలు ముందు ఆవరణలో పార్కు, అందు కూర్చొనే బెంచీలు, చదువుకోడానికి విద్యుద్దీపాలు అమర్చబడి అందంగావుంది. అక్కడక్కడ కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులు, గేటుతలుపుల ‘కిర్రు’మన్న శబ్దానికి తలలెత్తారు. లోపలకు వస్తున్న ప్రతిమను చూసి ఆశ్చర్యపోయి వరుసగా అందరూ నిలబడ్డారు నిలువుగుడ్లతో ఆమె అందానికో, మరొక ప్రమాదాన్ననుమానించో! ఒకసారి



★ సుభద్రాసదన్ ★

నిశ్చలంగా నిలబడి-ఎవరికోసమో - అందరినీ చూసింది ప్రతిమ. ఆమె వెనుక రమాకాంతం వున్నాడు. రమాకాంతం చెప్పినట్లు ప్రకాశం గదిద్వారంవద్దకువెళ్ళి నిలబడింది. ప్రకాశం చదువుతున్న పుస్తకంలో 'ఊపిరితిత్తుల' పటం వుంది. దీక్షగా చదువుతున్న అతని నిశ్చింతను భంగపరుస్తూ,

“ప్రకాశంగారూ!” అంది.

ఏదో లోకంలో వున్నట్లు నెమ్మదిగా తలపైకెత్తి ప్రతిమను చూచి చటుక్కున

“మీరా!” అంటూ లేచి నిలబడ్డాడు ప్రకాశం.

“అవును”అంది ప్రతిమ తలక్రిందికి దించుకుంటూ.

“ఏం ఇంకా ఏమైనా అడగడం మరచిపోయారా? పొరపాటు జరిగిందని ఒప్పుకున్నానుగా-క్షమాపణ-”

క్షమాపణ చెప్పుకోవడానికే వచ్చాను ప్రకాశంగారూ...నిజం తెలియక, తొందరపడి-మిమ్మల్నవసరంగా మాటలనేశాను. ఆ దస్తూరి తనదని రమాకాంతంగారు చెప్పారు-చేసిన తప్పుకు క్షమాపణ చెప్దామని వచ్చాను.” ప్రతిమ ముఖమంతా చిరుచెమటలు కమ్మాయి. ఒంటిని నగలేమీ లేకపోయినా సౌందర్యాన్ని చల్లుతో వున్నదామె. పచ్చని ఆమె చేతిగాజులమీద విద్యుత్కాంతులు పడి మిలమిల మన్నాయి.

“దానికింత రాత్రివేళ, యిక్కడికి రావాలా?”

“నడిరోడ్డుమీద మిమ్మల్ని మాటలన్నదానికంటే, యిదేమీ అపసవ్యంకాదని తోచింది...అదీకాక...మీ మిత్రులందరి ఎదుటా మిమ్మల్నవమానించాను...మళ్ళీ వారి ఎదుటే యీ నిజం తెలియజేయాలనే నిశ్చయంతో వచ్చాను.” పరమేశం చిరునవ్వు నవ్వాడు. మిగతా విద్యార్థి మిత్రుల ముఖాలు వికసించాయి.

“ప్రకాశం, ప్రతిమాదేవీ! మీరిద్దరూ ముందు నన్ను క్షమించాలి” అన్నాడు వెనుక నిలబడివున్న రమాకాంతం.

“దీనికింత రభస జరగడం ఏమీ బాగాలేదు ప్రతిమాదేవి! ఆవేశ, కావేషాలు చెడుకు దారితీస్తాయని నాకు తెలుసు-అందుకే-రమాకాంతమైనా, నేనైనా ఒకచేవనే వుద్రేకంలో క్షమాపణ కోరాను...నా కెవరిపట్లా వైమనస్యం లేదు. మీరింక చింతించకండి.” అని ప్రకాశం ఉపశమన వాక్యాలు పలికాడు.

ప్రతిమ వెళ్ళిపోయిన తర్వాత

“ఒక అందమైన, కానుమారివంటి అమ్మాయి మన హాస్టలుకు వచ్చి, యిలా మాట్లాడ్డం చరిత్రలో యిదే ప్రథమం” అన్నాడు పరమేశం.

“చాలా వెధవపని చేశానురా నేను” అన్నాడు దీనంగా రమాకాంతం.

“ఒరే! నువ్వలాంటి పనిచేయకపోతే, ఆ సుకుమారి మన ప్రకాశంముందు మోకరించి తన కోమలకరకమలాలు - అలా ముకుళించేదా? మన ప్రకాశాని కింత పేరొచ్చేదా? కాళిదాసూ-లే. నాన్నా - లేచి, ముఖం కడుక్కొని, కాంటీనుకి వెళ్ళి బువ్వ తిను.” అన్నాడు పరమేశం.

ప్రకాశం రమాకాంతం భుజంమీద చేయి వేసి ‘కాంటీను’వైపు నడిపించుకుపోయాడు.

కింగ్ జార్జిహాస్పిటలులో ‘అసమ’కేసుల్ని ప్రతిమ, ప్రకాశం పరీక్షిస్తున్నారు. ప్రొఫెసర్ని కోరి యీ వార్డుకి వేయించుకున్నాడు ప్రకాశం.

ప్రకాశాన్నవమానించినప్పటినుంచీ ప్రతిమ అతనిని ప్రత్యేక శ్రద్ధతో పరికిస్తూంది.

మొదటిసారిగా ప్రార్థనగీతంపాడడానికి-తనను కాదని, విద్యార్థులందరూ, అతనే వుండాలని స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో పట్టుపట్టినప్పుడు తనకు యీర్ష్య జనించినమాట వాస్తవమే. కాని యీ వివాదాన్ని యిద్దరికీ అవకాశమిచ్చి పరిష్కరించాడు ప్రిన్సిపాలు. తనకు గొప్పగా పాడగలననే గర్వంలేదు. ఐనా కాలేజీలో తనే మధురంగా పాడగలదని చాలామంది శ్లాఘించారు; కళాశాలలో చేరిన రెండుసంవత్సరాలవరకూ ప్రకాశం పాడగలడనే తెలియదు తనకు. తను ముందు పాడినతర్వాత ప్రకాశం పాడాడు. ఎందుకో-తనకా పాటలో, పాడిన తీరులో, అధిక్యత కనపడింది. “మీరు పాడతారనే తెలియదండి. చాలా బాగా పాడారు. అని తానంటే — పాట, శిల్పం, చిత్రలేఖనం - ఇవన్నీ మానసికంగా వ్యథ చెందుతున్నప్పుడు ఉపశమనాలుగా పనిచేసి శ్రమ పోగొడ్తాయి. తృప్తిని, ఆనందాన్ని యిస్తాయి. నేను వాటిని నాకోసమే ఆరాధించుకుంటా” నన్నాడు. కళలనేవి మనిషికెంతవరకూ ఉపయోగిస్తాయో తెలియజేశాడు.

తర్వాత కాలేజీ సమావేశాల్లో పాల్గొన్నప్పుడతని వాక్పటిమకూడా తెలిసిందామెకు. మితభాషి. ఏదో ఆలోచిస్తూ వుండేవి కళ్ళు. ముఖంలో గంభీరత ప్రస్ఫుటమయ్యేది. తరువాత క్లాసులో మంచి మార్కులు రావడంతో అతనిపట్ల గౌరవభావమేర్పడింది.

రమాకాంతం చేసిన పనితో తనకు ప్రకాశంపట్లవున్న గౌరవం నశించి, యీ వినంగా పైకి పెద్దమనిషిలా కనిపిస్తూ ఇలాటి పనులు చేస్తున్నందుకు పాఠం చెప్పాలని బుద్ధి పుట్టింది. పాపం! మనుషుల్లోఅరుదుగా వుండే సహనం, సమ్యగ్విచారణ అతనిలోవుండి తన మాటలు భరించి వెళ్ళిపోయాడు! తరువాత క్షమాపణ చెప్పుకొన్నా తనకా విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా వేదన చెందేది.

ప్రకాశం రోగిని స్టెతస్కోపుతో పరీక్షించి ఛార్టులో మార్కు చేస్తున్నాడు. దూరాన హోటలునుండి “నీ వుండేదా కొండపై” అనే గ్రామ్యసంగీతం వినులబడుతూంది.

“ఇంకేమీ కాంప్లికేషన్స్ లేవుకదూ ప్రకాశంగారూ?” అంది ప్రతిమ.

“ఏంలేవు” అన్నాడు ప్రకాశం ఛార్టు గోడకు తగిలిస్తూ.

“మిమ్మల్ని చాలాసార్లు అడగాలనుకున్నాను. మీ రెప్పుడూ యీవ్యాధిపట్ల ఎక్కువశ్రద్ధ చూపుతారెం?” ఆసక్తి కనబరుస్తూ అడిగింది ప్రతిమ.

ప్రకాశం రుమాలతో ముఖం తుడుచుకుంటూ చిరునవ్వు నవ్వాడు.

“మీకు లెటరొచ్చింది సార్.” హాస్టలు నౌకరువాడు ప్రకాశాని కొక ఉత్తరమందించి వెళ్ళిపోయాడు.

“మీరు మూడో నెంబరు బెడ్ చూస్తూ

నాన్నగారు రాగానే ఆ ముగ్గురు అబ్బాయిలూ ఆయన చుట్టూ మూగి తాము చేసిన పనులను చెప్తున్నారు.

ఒక అబ్బాయి: “నాన్నా నేను కప్పులుకడిగాను”అన్నాడు.

రెండో వాడు: “నాన్నగారూ! నేను వాటిని తుడిచానండి” అన్నాడు.

ఆఖరివాడు ఏమి మాట్లాడలేదు. “ఏంరా! పలుకవేంటి? నువ్వేంచేశావు?” అన్నాడు.

వాడు బుర్ర గోక్కుంటూ “మరే! నేను ముక్కలు ఏరాను” అన్నాడు.

ఎస్. అబ్దుల్ హఫీజ్,
హైదరాబాదు.

వుండండి. నేనీ ఉత్తరం చదివి వస్తాను" అని ఉత్తరం విప్పాడు ప్రకాశం.

"మీ రెక్కడుంటే అక్కడకు ఉత్తరాలు వచ్చే ఏర్పాటు చేసుకున్నారే!" అంటూ ప్రతిమ రోగివద్దకు బయలుదేరింది. ఆ రోగి 'ఖంగు' 'ఖంగు' మనే దగ్గు ప్రకాశం చెవుల్లో ధ్వనిస్తూంటే ఉత్తరం విప్పాడు.

ది..........

ప్రియమైన ప్రకాశానికి, ...పురం

నీ ముద్దుక్రిష్ణ శుభాకాంక్షలు. నీ చదువు బాగా సాగుతోందని, వాల్గవ సంవత్సరం పరీక్షలలో గత సంవత్సరాల మాదిరే ఘన విజయం సాధిస్తావని ఆశిస్తా.

ఈ మధ్యనే మీ నాన్నగారి మిత్రుని నాటకంలో నటులందరూ మీ నాన్నగారు చెప్పినా, ఒక్కొక్కరే 'నేనొక్కడినే' అనుకుంటూ మీ అమ్మగారి చేతి ప్రసాదం పదిరోజులపాటు తినివెళ్ళారు. మీ నాన్నగారి మిత్రుడి గృహంలో ఖర్చు, చాకిరీ తగ్గింది. బ్రతుకిచ్చిన మాతృమూర్తిని చిన్నతనంలో నే కోల్పోయిన దౌర్భాగ్యుణ్ణి నేను. నీ మైత్రిలో ఎంత విలువ వున్నదో నాకు తెలియదు గాని, మీ అమ్మగారి ప్రేమలో నాజానం వచ్చినప్పటినుంచీ మా అమ్మను గుర్తించగలిగాను— మీ అమ్మగారి దగ్గు. ఆయాసం మళ్ళీ మామూలుగా వచ్చాయి. నేను బాధపడటమే తప్ప ఏం చేయగలను?

ఈ విషయాలు చూసి ధైర్యం కోల్పోవటం విజ్ఞత అనిపించుకోదు. నేను మీ యింటికి వెళ్ళినప్పుడు — "మా ప్రకాశం డాక్టరై, నా వ్యాధి కుదుర్చుతాడు ముద్దూ! మా పిచ్చినాన్న చేతిలో కాని నాకు సుఖముండదు" అంటూవుంటారు. అదే ఆత్మవిశ్వాసంతో మాతృదేవతని మనసులో వుంచుకొని చదువు సాగించు. నీ జీవితం సార్థకమవాలంటే అమ్మగారి ఆశయం సఫలం కావాలి.

ఇక నా విషయం—మొన్ననే ఏలూరు వెళ్ళి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ ఆఫీసులో పేరు రిజిష్టరు చేయించాను. అక్కడి ప్రచురణలు చూస్తే కళ్ళు చెదిరిపోతాయి—కాని వేలకు వేలు రోజూ ఉద్యోగం కావాలని వస్తున్నారు. ఎంతమందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తుందో తెలియదు.—

'ప్రజల ప్రగతికి పంచవర్ష ప్రణాళికలు' న్నాయి పంచ, పంచవర్షాలు మాత్రం ప్రగతిని, ప్రణాళికల్ని నవ్వుకొనే కాగితాలమీద వదిలి ముందుకు నడుస్తున్నాయి—సరే. నా యీ ఎదలో సొద మామూలే. దినికేమిలే—

మీ అమ్మగారి విషయంలో డాక్టరు గారికి నీవు పంపే సలహాలు ఉపయోగకరంగా వుంటున్నాయన్నారు. ఉత్తరాలు వ్రాస్తూ వుండు. ధైర్యం కోల్పోకు. సంగతులింతే.

నీ ముద్దు క్రిష్ణ."

అమ్మకు మళ్ళీ తిరగబెట్టిందన్న మాట. అసలే రక్తంలేని శరీరం—ప్రకాశం గుండె దడదడలాడింది. నుదుటను పట్టిన చెమటను తుడుచుకుంటూ, తడియారిన పెదవుల్ని నాలుకతో తడుపుకుంటూ తల పైకెత్తేడు. చేతులు తువ్వాలతో తుడుచుకుంటూవచ్చింది ప్రతిమ.

"ఆ నెంబరు కేసు కేం సీరియస్ గా వుంది ప్రకాశంగారూ."

"ఏం?"

"అతనికి యీ దగ్గు, ఆయాసం నాలుగు సంవత్సరాలనుండీ వుందట."

ప్రకాశం ప్రతిమ చెప్పేవదానికి 'ఊ' కొడుతున్నాడు.

"పగలంతా ఆఫీసులో పని. రాత్రులీ రోగంతో నిద్రవుండేది కాదు. వారానికి కనీసం నాల్గు రోజులయినా రాత్రులు పని చేసేవాడట."

ప్రకాశం చొక్కా చెమటతో తడిసిపోయింది.

"రెవెన్యూ డిపార్టుమెంటు గుమాస్తా. విశ్రాంతికోసం పెట్టిన సెలవంతా అయిపోయింది. సెలవు పెట్టినా అధికారుల భయం కొద్దీ ఆఫీసుకు వచ్చి పనిచేయవలసి వచ్చేదట. పనెక్కువ, జీతం తక్కువ—అది రాష్ట్రప్రభుత్వ దాక్షిణ్యమనుకోండి. ఊపిరితిత్తులు బాగా పాడయ్యాయి."

"ఊ" అన్నాడు నీరసంగా ప్రకాశం.



చిత్రం: బి. వి. సత్యమూర్తి, రామచంద్రపురం.

చేతులో వున్న ఉత్తరం చేతి వణుకుకు కదులుతూ వుంది.

"క్షేమంలో బాడీ పడుతూ వుంది. లాభంలేదు అన్నాడట డాక్టరు నర్సుతో పాపం! ఆయనకు ముగ్గురు పెళ్ళి కావలసిన ఆడపిల్లలు—యిద్దరు చదువుకునే మొగపిల్లలు—సంసారనౌకని సముద్రంలో ముంచేస్తాడన్న మాట."

ప్రకాశం చేతులు, కాళ్ళు వణుకుతూ లేచాడు.

"ఫరవాలేదు...... నేను...... క్యూర్ .....చేస్తాను.... చేయ...గలను.... ప్రతిమా!" ముచ్చెమటలు పోశాయి. పెదవులు మాత్రం కదులుతున్నాయి. అడుగు ముందుకు వెయ్యబోయి పడిపోయాడు ప్రకాశం.

'మిస్టర్ ప్రకాశం!" అంటూ పడిపోయే ప్రకాశాన్ని పట్టుకుంది ప్రతిమ. దూరాన వున్న నర్సు గ్లాసులో నీళ్ళతో పరుగున వచ్చింది. పరుపులమీద నుండి రోగులు ఆదుర్దాగా లేచి కూర్చున్నారు.

ప్రకాశం కళ్ళు తెరచాడు. ఖంగుమని నెంబరు 8 రోగి దగ్గు వినిపిస్తూ వుంది. ఈలోగా నర్సు కాఫీ పట్టుకువచ్చింది. ప్రతిమ కాఫీ పట్టించింది ప్రకాశానికి.

"వెరీసారీ. మీకు చాలా శ్రమయిచ్చాను ప్రతిమా!" అన్నాడు నీరసంగా ప్రకాశం.

'ఏమీ శ్రమలేదు.—వర్స్! నేను వీరిని లాడ్జిలో దిగవిడిచి వెళ్తాను. డాక్టరుగారితో చెప్పా."

'నో నో. అవసరంలేదు ప్రతిమా!" వాదించాడు ప్రకాశం.

"అదేం వీల్లేదండీ!—మీరు నా మాట వివాల్సిందే."

జట్కాలో అంది ప్రతిమ.

"అంత నెర్వస్ వీక్ నెస్ వచ్చిందేమిటి మీకు?"

"మీరు యిందాక అడిగారు — ఎందుకు— అస్త్మ పేషెంట్సంటే యింత శ్రద్ధా' అని. ...ఈ ఉత్తరం చూడండి—తెలుస్తుంది." ముద్దుక్రిష్ణ వ్రాసిన జాబందించాడు.

"అమ్మకు కూడా నాల్గు సంవత్సరాల నుండీ యీ వ్యాధి వుంది. ఆమె కూడా యింటెడు పనీ భరిస్తూ వుంటుంది."

ఉత్తరం చదివి ఒక్క నిట్టూర్పు విడిచింది ప్రతిమ.

"నేను డాక్టరీ చదవటానికిదొక కారణం ప్రతిమాదేవీ! ....మా అమ్మ వ్యాధి నయం చేయాలి. — కానీ మీకు చాలా శ్రమ యిచ్చాని రోజు. నాకే సిగ్గువేస్తూ వుంది." అన్నాడు ప్రకాశం.

"ఏం లేదు. ఈ మాత్రానికేనా?— మీకు మీ అమ్మగారిపై వుండే ప్రేమవల్ల చైతన్యంలేకుండా పడిపోయారు. దిగులు పడకండి. ఆమెకి తప్పక నయమౌతుంది."

ప్రకాశాన్ని హాస్టలువద్ద దింపి తనగదికి వెళ్ళిపోయింది ప్రతిమ. (ఇంకావుంది)

హరివంశము

వ్రజనివాసపర్వము - 6

"కృష్ణా! ఓ కృష్ణా! ఎక్కడ వున్నావురా! ఇట్లారా! నీ గోలతో వేగలేకుండా వున్నాను" అంటూ యశోద కేక పెట్టింది. గోపికలు వచ్చి శ్రీకృష్ణుని దుష్టచేష్టితములను గురించి చెప్పగా కలిగిన కోపం ఆమెలో ఇంకా చల్లారలేదు. ఆ కోపంతో ఆవిడ పెట్టిన కేకకు రోహిణి నిజంగా భయపడింది. "ఓసి! యశోదా! వాళ్ళు చెప్పడమూను! నీవు వినడమూను! బాగావుంది. కుఱ్ఱవాడిమీద చేయి చేసుకు నేవు గనుక! అపురూపంగా పుట్టిన బిడ్డ" అంటూ మందలించింది. యశోదకు కళ్ళనీళ్ళు గిఱ్ఱున తిరిగాయి. "రోహిణి అమ్మగారు! ఏమి చేయమంటారు? నా బిడ్డను చూచి వీళ్ళంతా ఇట్లా నోరు పారవేసుకుంటున్నారు. వీడికి ఒక్కసారి బుద్ధి చెప్పకపోతే లాభంలేదు. ఇంట్లో ఏమి లేదని వీడు వీళ్ళ కొంపలకు, వాళ్ళ కొంపలకు పోతున్నాడు. చుట్టాలలో ఈరట్టు వీడివల్లగదా వస్తున్నది! మీరు ఏమీ అనకండి. వీడికి ఇవ్వాళ్ళ ఒక్క తడి తగిలిస్తాను" అంది యశోద. రోహిణి యేమీ మాట్లాడలేదు. యశోద పేరుపెట్టి కృష్ణుణ్ణి మళ్ళీ పిలిచింది. "ఎక్కడ వున్నాడో! ఈ దొంగ! అంది లేదా! ఏమున్నా చెయ్యడానికి!" అనుకుంది. ఆమె ముఖంలో అభావం కొట్టవచ్చినట్లు కన్పించగా రోహిణి నవ్వుకుంది. "ఎందుకూ నవ్వుతారు?" అని యశోద అడిగింది. "ఎందుకు నవ్వుతాను! పిచ్చి దానా! వాడు నీ ముందుకు వచ్చాడే అనుకో; అప్పుడు ఈ కోపం నిలుస్తుందా! అని నవ్వుతాను" అంది రోహిణి.

ఇంతలో కృష్ణుడు టక్కు ముఖం పెట్టుకుని బండి వెనుకనుండి అప్పుడే ఎక్కడి నుంచో వస్తున్నట్లు వాళ్ళకు దర్శనం ఇచ్చాడు. రోహిణి "రా! నాయనా! రా! మీ అమ్మ నీకు ఇవ్వాళ్ళ పండుగ చేస్తుంది" అంది. నవ్వింది. యశోదకు ఆ కుఱ్ఱవాణ్ణి చూడగా ఒక్కసారి పాలు చేపుకు వచ్చాయి. పాలిండ్లలో పాలు ఒక్కుమ్మడిగా పొంగి కమ్ముకున్నాయి. ఆవిడలో ఎక్కడలేని ప్రేమ ఒక్క ఉమ్మడిగా పైకి ఉబుక్కు వచ్చింది. మనస్సులో కుఱ్ఱవాణ్ణి నాల్గు కేకలు వేద్దామని, నాల్గు వాయిద్దామని అనుకున్నది కాని ఆమె చేతులు ఆ మనస్సు చెప్పినమాట వినడంలేదు. కృష్ణుణ్ణి ఎత్తుకోవమ్మా యశోదమ్మా! అని వాటికి క్రొత్త మనస్సు పుట్టుకు వచ్చినట్లు చెబుతున్నాయి. "సరే లేవే! యశోద! నేను ఇంట్లోకి వెడుతున్నాను. నీవు కృష్ణుణ్ణి ఏదో చేస్తానన్నావుగా! చెయ్యి!" అంటూ లోపలకు వెళ్ళిపోయింది. బలరాముణ్ణి "నువ్వు గూడా రారా" అంది. బలరాముడు గూడా తల్లితో లోపలకు వెళ్ళాడు. యశోదకు కృష్ణునిమీద అత్మసంభవతాబుద్ధి ప్రవృద్ధమైంది. "నాన్నా! ఈ అల్లరులు ఏమిటి? ఈ గోలఏమిటి? ఏదీ నువ్వు ఒక్కసారి ఇట్లారా! ఛా! మా నాన్న ఒంటిమీద చేయి వేస్తానా! ఇదుగో! నవ్వు! నాన్నా! నవ్వు! అదీ! మా చిన్నతండ్రి కాదూ! ఇట్లారా! పాలుఇస్తా! నా తండ్రీ నిన్ను ఎన్నిమాటలు అన్నానురా! నా నోరు పడిపోను" అంటూ తన చేతుల్లోకి వచ్చిన కృష్ణుణ్ణి దంకలోకి తీసుకొని అక్కడే కూర్చుని పాలు ఇచ్చింది యశోద.

కృష్ణుడు పాలు త్రాగుతున్నాడు. యశోద అతనితలను రొమ్ములకు గ్రుచ్చుకుంటున్నది. అతని శీర్షాన్ని ముద్దు పెట్టుకుంటున్నది. వీపు నిమురుతున్నది. "గంగిగోవువంటి మా తండ్రిని ఎన్ని ఎన్ని మాటలన్నారమ్మా!" అనుకుంటున్నది. "నా తండ్రి! ఆ గోపికలు నీ మీద చెప్పిన చాడీలు వింటూవుంటే తల్లిపాలు గ్రుక్కెడు, తక్కినయవి పుక్కెడు అన్నసామెతి బొంకయిపోయిందనిపించిందిరా! నాన్నా!" అన్నది. ఘనదుగ్ధ పిచ్ఛిలంగా పాలు ఇచ్చింది. కృష్ణుడు ఎంతో అప్యాయంగా తల్లిదగ్గర పాలు త్రాగుతున్నాడు. ఎంతో వేడుకతో తల్లి అతనికి పాలు ఇస్తున్నది. ఆ తల్లి ఆ కుఱ్ఱవాని చెక్కులు, అక్కు, మస్తకము ఎంతో మక్కువతో ముద్దుపెట్టుకుంది. పిల్లవాడు పాలుత్రాగడం అయిపోయిన తర్వాతగూడా, అట్లాగే అతణ్ణి ఒళ్ళో, పెట్టుకు కూర్చుంది. ఇప్పుడు కుఱ్ఱవాణ్ణి ఏమిచెయ్యాలి! వదిలిపెడితే మళ్ళీ వాళ్ళ యిళ్ళమీదపడి తంపులు తెస్తాడు. అందుచేత పిల్లవాణ్ణి కొంచెం బెదిరిస్తే సరిపోతుందని మనస్సులో నిర్ణయించుకుంది యశోద.

కృష్ణుణ్ణి తాను ఇంతవరకు ఎన్నిసార్లు బెదిరించలేదు! బెదిరిస్తే వినే పిల్లవాడైతేనా! ఏమి చెయ్యాలో పాలుపోలేదు యశోదకు. తల్లి ఏమిటో ఆలోచిస్తున్నదని శ్రీకృష్ణునికి తెలిసింది. అది తన్నుగూర్చి అయివుంటుందనిగూడా అనుకున్నాడు కృష్ణుడు. తల్లి ఒడిలోంచి చెంగున లేవబోయినాడు గాని ఆ విడ పట్టుకొని లేవనియ్యలేదు. అంతలో ఆవిడకు ఒక్క ఆలోచన వచ్చింది. ఇప్పుడు నేను ఈ పిల్లవాణ్ణి ఇట్లా కట్టివేసినట్లు పట్టుకున్నానే! నిజంగా కట్టివేస్తే! అనుకుంది. ఆవిడ ముఖంలో నవ్వులు పువ్వులులాగా విరిసాయి. "ఒరేయ్! కృష్ణా! తెల్లవారినతర్వాత నీవు తెచ్చే తగాదాలు తీర్చడానికే సగంకాలం సరిపోతోంది. నీ పనులన్నీ పనికిమాలిన పనులు. తప్పుడుపనులు. అరజాతిపనులు. నిన్ను ఏమిచేస్తానో చూడు" అంటూ యశోద కృష్ణుణ్ణి ఒకచేత్తో పట్టుకొని పశువులకాలవైపుకు బయలుదేరింది.

నందుడు ప్రొద్దున్నే పశువులను అడవులకు తోలుకుపోయాడు. దూడలను కట్టేపలుపులు ఒక్కటిగాకట్టి పడవేసిన దామెన త్రాడు చేత్తో పుచ్చుకుంది యశోద. కృష్ణుడు చేయి గుంజుకొని పారిపోదామనుకోగా ఒక్కసారి అదలించింది: "నిన్ను వదిలిపెడితే మనిషివా! ఎప్పటి ఆగడాలే చేస్తావు! నిన్ను కాయడం మాకు కడు భారంగావుంది. ఇందుకు మంచి మందు ఆలోచించాను" అంటూ ఆ దామెనత్రాడును అతని పొట్టకుచుట్టి, కట్టి, మిగిలినత్రాడును బండికి సమీపంలో పడివున్న బలితంపురోటికి ముడివేసింది. ముడివేసి, నవ్వుతూ, సున్నని సెలగోల చేత్తో పుచ్చుకొని "ఇక కదులు! ఏమిచేస్తానో! ఇదగో! దీన్ని చూడు. ఇదిపెట్టి నాల్గుఅంటిస్తా! నేను ఇంట్లోకివెళ్ళి పనులు చూచుకోవాలి. ఈ సెలగోల ఇక్కడే పెట్టిపోతున్నా! కదిలావా వెన్ను పూడుతుంది. తరువాత నీయిష్టం" అంటూ మెత్తని జంకెనతోడి బింకంతో కొడుకును బెదిరించి లోపలకు వెళ్ళిపోయింది యశోద.

యశోద లోపలకుపోగానే కృష్ణుడు కృష్ణుడుగాలేడు. ఇప్పుడు ఈకృష్ణునికి పూర్వంకృష్ణుడికి సంబంధమేలేదు. ఆకృష్ణుడు తల్లిదగ్గర పుత్రుడులాగా ఒద్దికతో ప్రవర్తించాడు. ఈ కృష్ణుడు నిశ్శంకట విక్రమంతో ఉలూఖలాన్ని ఊపివేస్తున్నాడు. ఆ ఉలూఖలం అతని ఆ ఊపులకు ఆగలేకపోతోంది. అప్పుడు ఎవరన్నా అతణ్ణిచూస్తే, అతనిబలం వారికి తప్పకుండా విస్మయాన్ని కలిగిస్తుంది. ఇప్పుడు యీ కృష్ణునిమనస్సులో గూడా ఆ భావమే



తొణికిసలాడుతున్నట్లు వుంది. శిశులీలతో వ్రజం అంతటికీ విస్మయం కల్గేట్లు చెయ్యాలనే అతను అనుకున్నట్లు వుంది. ఏదో అద్భుతకృత్యం నిర్వర్తించాలని అనుకున్నట్లు వుంది. ఆ రోలు నందుని అంగణంలోగదా వున్నది! కృష్ణుడు దాన్ని ఇప్పుడు తల్లి తన్ను కటిన దామెనత్రాటితో సహా ముందుకు ఆకర్షించు కుంటూ పోతున్నాడు. అంగణందాటి వీధిలోకి దాన్ని లాక్కుంటూ పోతున్నాడు. వ్రజంలో గవని దేశంలో రెండు మద్దిచెట్లున్నాయి. అవి జమిలిమద్దిచెట్లు. రెండుకలిసి వుండి, కవలపిల్లల్లాగా అంటుకొని ఆకాశంలోకి నిట్టనిలువుగా, పైన గుబురుగా విస్తరించివున్నాయి. అవి ఎప్పటినుంచి అట్లావున్నాయో ఎవరికీ తెలియదు. కొందరు ఎవరో దేవతలు శాపవశాత్తూ యీ చెట్లరూపం ఎత్తి ఇక్కడ వున్నారు అంటారు. కృష్ణుడు రోటిని లాక్కుంటూ ఆ రెండు చెట్లమధ్యనించీ పోతున్నాడు. చెట్లసందుగా తానైతే దూరివెళ్లాడు. రోలు ఎట్లావస్తుంది? ఆ చెట్లు దానికి అడ్డంవచ్చాయి. ఆరోలు అడ్డం తిరిగింది. కృష్ణుడికి ఆ చెట్లమీద కోపంవచ్చింది. ఆ రోలుమీద కోపం వచ్చింది. నేను రోలు లాగుతూవుంటే మీరు ఇట్లా చేస్తారా! చూసుకోండి మిమ్మల్ని ఏం చేస్తానో! అన్నట్లు ముఖం పెట్టి, తాను ముందుకు జరిగాడు. బలమంతా పెట్టి జరిగాడు. అతడు ముందుకు జరుగుతూ వున్న కొద్దీ చెట్లు క్రిందకు వాలుతున్నాయి. సమూలంగా పెల్లగిల్లుతున్నాయి. బాలుడు బలంతో వేగంతో ఉలూఖలాన్ని గుంజుతూ వుంటే, ఆ చెట్లు చెండులాగా, చెండుల్లాగా, వేళ్లు వ్రాలిపోతున్నాయి. తన బలం అంటే ఎంతటిదో, దాని సంగతి ఏమిటో చూపిద్దామన్నట్లుగా, కృష్ణుడు ఈ నిదర్శనాన్ని ప్రదర్శిస్తున్నట్లువుంది. అంత బలంతో లాగితే నిజంగా ఆ దామెనత్రాడు తెగాలి! కాని ఆత్రాటికి బదులు ఆ చెట్ల తాడు తెగుతోంది. కృష్ణుని ప్రభావంచేతనే ఆ దామెన త్రాడు అంత దృఢమైందా అనిపిస్తోంది. అతను దృఢంగా ఆ త్రాటను గటిన రోటిని లాగుతూవుంటే ఆ చెట్లు ద్రఢిమ చెడినవై తూలి పడుతున్నాయి.

అగవని ఊరి మధ్యగా యమునకుపోయే మార్గంలో వుంది. ఆ యమునకు పోతూవున్న గోపికలు కొందరు ఈ విచిత్రాన్ని చూచారు. వారికి భయంవేసింది. దగ్గరకుపోయి పిల్లవాణ్ణి ఇవతలికి లాగవచ్చు! కాని వాళ్ళకు ఆ ఆలోచనే రాలేదు. వాళ్ళు యశోద దగ్గరకు పరువుపెట్టారు. ఇంతలో ఆ మద్దులు రెండుగా చీలి, ఫుటుమని పగిలేట్లు, పెలగిల్లి నేలకు కూలాయి. గోపికలు తల్లడిల్లిపోయారు. "ఓసీ! యశోదా! నువ్వు దుర్మార్గురాలవే! ఇంకా ఎక్కడి బిడ్డ! వాణ్ణి రోటికి కట్టమని ఎవరన్నా చెప్పారా! నీకే తోచిందా! ఇంకా ఆలస్యంచేస్తున్నావా! ఆమద్దిచెట్లు వున్నాయే! అవి పిల్లవాడిమీద పడ్డాయే! ఓసీ దుర్మేధురాలా! ఓసీ! పండితమానిని! ఎంత పనిచేసేశావే?" అంటూ ఆక్రందనం చేశారు.

మద్దిచెట్లు పడుతూవుండటం దూరంగా అడివిదగ్గర జనం చూచి ఆశ్చర్యపోయారు. అవి దేముడు చెట్లు. వ్రజంలో అంతా వాటికి మొక్కుతూ వుంటారు. మొక్కుబడులు చెల్లించు కుంటూ వుంటారు. అవి పడిపోతూవుండగా వ్రేపల్లెలో ఏదో మహా ఉత్పాతం పుట్టిందనే వాళ్ళు అనుకున్నారు. అడవిలో వున్న నంద గోపుణ్ణి పిలుచుకొని ఊళ్ళోకి పరుగుపెట్టుకుని వచ్చారు.

గోపికల కేకలు విని యశోద తల్లడమందింది. కొప్పు విరియగా "హా!" అంటూ రోదిస్తూ కృష్ణజనని వీధినిపడింది. పటాంచలం విస్రస్తం అవుతున్నది. ధమ్మిల్లం తూలుతోంది. లోచన పద్మాలు అశ్రుధారా సిక్తాలవుతున్నాయి. భయంచేత పాదద్వంద్వం తొట్రిల్లుతోంది. ఉద్భ్రాంతురాలై గోపికలు వెంటరా, నందభామిని యమళార్జున స్థానంవైపుకు ఆర్తురాలై పరుగుపెట్టుకు వచ్చింది. ఆవిడ వెంట రోహిణి, రోహిణి వెంట బలరాముడు పరుగుపెట్టుకువచ్చారు.

మద్దిచెట్లు రెండూ పడివున్నాయి. చెట్లుపడితే పడినాయి గాని పిల్లవాడేమైనాడో తెలలేదు. యశోద నేలమీద పడి దొర్లుతుంది. తన్ను తాను పూరికే నిందించుకుంటుంది. ఇంతలో నంద గోపాదులు అక్కడికి పరుగుపెట్టుకువచ్చారు. నందునిలో ప్రాణాలు అన్నవి వున్నట్లు కన్పించడంలేదు. "రోహిణి అమ్మగారు! మా తండ్రి! మాతండ్రి!" అంటూ గొబ్బున గోలపెట్టాడు. రోహిణి అతనిని మందలించింది. యశోదను మందలించింది. దిగ్భ్రాంతిచెంది విస్మయసముద్రంలో మునిగిపోయి వున్న వ్రేతలను మందలించింది. పిల్లవాణ్ణి వెదకండర్రా! ఎక్కడవున్నాడో అంటూ తాను ముందుకు నడిచింది.

ఆవిడకు కృష్ణుడు కనపడ్డాడు. తర్వాత అందరు అతణ్ణి చూచారు. రెండు మేఘాలమధ్య విద్యోతియై ప్రకాశిస్తున్న శీతాంశుడులాగా శ్రీకృష్ణుడు ఆ చెట్లమధ్య ప్రకాశిస్తున్నాడు. అతని నేత్రాలనుండి వస్తున్న చూపులు చంద్రుని కిరణాల్లాగా అమృతాన్ని కురుస్తున్నాయి. అతని ముఖం చంద్రుని వెన్నెలకు మల్లె నవ్వులు ఒలకబోస్తోంది. యశోదకు ప్రాణం లేచి వచ్చింది. నందుని గుండె దిటవుచెందింది. ఆ చెట్లకొమ్మలు తొలగించుకుంటూపోయి, నందుడు కుఱ్ఱవాణ్ణి ఎత్తుకోబోయినాడు. కుఱ్ఱవాడు కదలినాడు, "స్వామి! నేను తప్పుచేశాను. కన్నతండ్రిని దామెనత్రాటితో రోటికి బంధించాను. మహా అపరాధం చేశాను. నా తండ్రి నాకు తగిన శిక్ష విధించాడు" అంటూ యశోద విలపించింది. నందుడు ఆ దామెన త్రాడు వూడదీశాడు. కుఱ్ఱవాణ్ణి ఎత్తుకున్నాడు. ఒక చిన్న అరణ్యంలాగా వున్న మద్దికొమ్మలను దాటుకుంటూ బయటికి

మీ వాత్సల్యము, క్యూటిక్యూరాయూ రెండూ మీ బిడ్డకు కావాలి

మీ పాపాయి చర్మం ఎంతో నాజూకైనది. దానికి ప్రతి రోజు క్యూటిక్యూరా టాల్కం పౌడరు రాసి రక్షణనీయండి. అది చల్లదనమును మరియు సౌఖ్యమును యిస్తుంది. పిల్లవానిని, నిద్రపుచ్చేముందు పౌడరును విరివిగా ఒంటిమీద జల్లితే మచ్చ, పొడ మరియు పేలుడు లేకుండా ఉంటుంది. ఉపశమనము, నవోత్సాహము మరియు చల్లదనము చేకూర్చే క్యూటిక్యూరా టాల్కం పౌడరు ఎంతో మెత్తగా ఉంది చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును కలిగించదు. చర్మ రక్షక ఔషధములు చేర్చబడి, తేలికైన సువాసనగల యీ పౌడరు చెమట వాసన లేకుండా చేస్తుంది. మీ షాపులో నేడే డబ్బాను కొనండి.



డబ్బా ధర
రు. 1.25 నయా పైసలు

క్యూటిక్యూరా

కుటుంబములో అందరూ వాడదగిన
సర్వోపయుక్తమైన టాల్కం పౌడరు

★ హరివంశం ★

వచ్చాడు. "ఇది యేమి పని? వీణ్ణి ఇట్లా ఎందుకు కట్టావు? నీకు మతి యేమన్నా పోయిందా? ఇది బలితంపుగోలే! దీన్ని వీడు ఇక్కడి దాకా ఎట్లా లాక్కొంటూ వచ్చాడు? ఈ చెట్లు ఎట్లా కూలాయి? ఇది ఏదో అద్భుతంగా వుంది. పదండి, ఇంటికిపోదాం" అంటూ నందుడు తన గృహంవైపుకు నడిచాడు. తక్కిన వాళ్లు అతణ్ణి అనుసరించారు.

ఒక్క నందగోపుడికే కాదు, సర్వగోకులానికి ఇది అద్భుతం అనిపించింది. గోపవృద్ధులంతా ఆ మహాద్భుతంలో ఉక్కిరిబిక్కిరైపోయినారు. తిరిగి వాళ్లు ఆ చెట్లు పడివున్న చోటికి వచ్చారు. ఆ చెట్లను చూచి యథాకామంగా మాట్లాడుకున్నారు. "ఈ చెట్లు ఘోషం అంతకు ఆయతన ప్రాయంగా వున్నాయి. ఇవి ఎట్లా పడ్డాయి" అని కొందరు ఆశ్చర్యంతో అన్నారు. "ఏదో పెద్దగాలి వీచివా, ఏనుగులువచ్చి కదిల్చినా, ఇంద్రుని వజ్రంవంటి పిడుగువచ్చి పడినా ఇవి చెడవే! ఇప్పుడు ఇట్లా ఎందుకు పడ్డాయి?" అని మరికొందరు ప్రశ్నించారు. "మనకు పూర్వుని మాట్లాడుకు నేందుకు ఈ చెట్లు చల్లని కాయ మానాల్లాగా వుంటూ వచ్చాయి. నిండుగా శోభాయమానంగా వుంటూ వచ్చాయి. ఇప్పుడు ఇట్లా సమూలంగా పడిపోవడానికి కారణం ఏమిటకో?" అని కొందరు విశ్వసించారు. "ఈ కృష్ణుడు ఎంతకో పరమ అద్భుతుడు! వాడి కృష్టివల్ల ఈ చెట్లు ఇట్లా నికృష్ట స్థితికి పాల్పడ్డాయంటే నమ్మరాకుండా వుంది" అని కొందరు చర్చ చేశారు. "ఇది ఏదో ఉత్పాతమే నయ్యా! ముందు పూతన! తర్వాత బండీ విరగడం! ఇప్పుడు ఈ చెట్లు కూలడం! ఒకటా, రెండా! మూడు ఉత్పాతాలు. ఇది ఎంతమాత్రం కళ్యాణకారిగా కన్పించడం లేదు" అని కొందరు విచారించారు.

అంతలో నందుడుగూడా అక్కడికి వచ్చాడు. ప్రేతలు చేస్తున్న చర్చలు విన్నాడు. "ఇక ఇక్కడ మనం నివశించకూడదు. ఇది ఇక నివాస యోగ్యం కాదు. ఇటువంటిచోట ఆవుల కదుపులను పెట్టుకుని వుండటం క్షేమం కాదు. ఎక్కడ ఉత్పాతాలు జరుగుతూ వుంటాయో, ఆ ప్రదేశం నివాసయోగ్యం కాదని పెద్దలు చెప్పడం వుంది" అని గోపవృద్ధులు తనతో అనగా నందుడు ఏమీ మాట్లాడలేదు. ఆయనకు వ్రజంమీదవున్న మక్కువ అటువంటిది. తక్కిన వాళ్లకుకూడా తక్కువ మక్కువ యేమీ లేదు. వాళ్లు ఈ చర్చలు చేశారేగాని, ఒక్కరు వ్రజాన్ని కదులుదామని ముందుకు రాలేదు. వ్రజంలో ఉత్పాతాలు జరిగాయి; జరుగుతున్నాయి. కాని వారికి ఆ వ్రజంనుంచి కదలడానికి మాత్రం మనస్సు ఒప్పడం లేదు. అక్కడ వాళ్లు అలవాటు పడిపోయినారు.

నందుడు ఇంటికి వచ్చాడు. కుఱ్ఱవాణ్ణి చూచుకున్నాడు. అతనికి ఎంతో కన్నుల పండువగా వున్నాడు కుఱ్ఱవాడు. చనిపోయినటు అనుకున్నవాడు, తిరిగి బ్రతికివస్తే ఎంత సంతోషంగా వుంటుందో నందుని ఇంటిలో ఇప్పుడు ఆ కుఱ్ఱవాణ్ణి చూడగా, అంత సంతోషంగా వుంది. కుఱ్ఱవాణ్ణి ఎంతసేపు చూచినా నందునికి తనివితీరకుండా వుంది. ఆ కుఱ్ఱవాణ్ణి యశోద అట్లా చేసిందని, నందుడు మళ్లీ ఆమెను మందలించాడు. ఆమె దుఃఖంలో ఆనందాన్ని, ఆనందంలో దుఃఖాన్ని భజిస్తోంది. చేయరానిపని చేశానని సిగ్గుతో తలవాల్చుకుంటోంది.


యశోద శ్రీ కృష్ణుణ్ణి దామెన త్రాటితో కట్టింది. ఆ త్రాడుతో కట్టినంత మేర అతని పొట్ట ఒరుసుకుపోయింది. గోపికలు వచ్చి, ఆ త్రాడును చూచి, అది కృష్ణుని ఉదరాన్ని ఒరిసిన చోటును చూచి, పడిన ఆశ్చర్యమే ఆశ్చర్యం! చెందినఆనందమే ఆనందం! ఆ చూస్తూ చూస్తూ, ఒక్క వృద్ధగోపిక హఠాత్తుగా "మా నాయనా! మీ అమ్మ ఎంతపని చేసిందిరా! అయితే యేమి! నువ్వు దామోదరుడవైనావు!" అంది. అంతే! అప్పటినుంచి కృష్ణుడు అందరికీ దామోదరుడైనాడు. ★



మందుముల నరసింగరావు
అంతరంగిక వ్యవహారాలశాఖ



కాసు బ్రహ్మానంద రెడ్డి
ఆర్థికశాఖ, వాణిజ్యపు పన్నులు,
న్యాయస్థానాలు, జైళ్లు



ఏ. సి. సుబ్బారెడ్డి
పరిశ్రమలు, గృహవసతి, పురపాలక
సంఘాలు.



పి డ త ల రం గా రె డ్డి
ప్లానింగ్, డెవలప్‌మెంటు,
స్థానిక పాలన, సమాచారం.



అల్లూరి సత్యనారాయణరాజు
పబ్లిక్ వర్క్సుశాఖ.



కల్లూరి చంద్రమౌళి
ధర్మాదాయాలు. సహకారం

ఆంధ్ర
కొత్తమం

ప్రకాశం, రాజాజీ, సంజీవరెడ్డివంటి నక
నాలుగు మంత్రివర్గాలలో అనుభ
ముందుకుసాగుతున్న యువకు



ముఖ్య మంత్రి సంజీవయ్య
సాధారణ పాలన, లా అండ్ ఆర్డ



శ్రీ దామోదరం సంజీవయ్య ముఖ్యమ
ప్రభుత్వం ఏర్పడింది. ప్రజాస్వామ్య
విమర్శన, వివాదం దేశం మొత్తంమీ
గల ఆంధ్రలో ఈ పరీక్షలన్నిటికీ త
ఇక్కడ కనిపించుకొన
శ్రీ సంజీవయ్యకు సంబంధించినంతవరకూ
6 వ తేదీ సాయంత్రంవరకూ జరిగినవికాస
రంగంలో అడుగువేసినప్పటినుండి సాగుత
మంత్రిపదవిలోకి వేసిన ఈ ముందడుగు
ఏలికను చేసుకోగలిగిన ఆంధ్రకూడా ఈవి
ఆదర్శప్రాయమైంది. ఒక మహిళను మం
త్వంలో ప్రత్యేకత. సమర్థులూ, కార్యదక్ష
తరులలో శ్రీ సంజీవయ్య, గవర్నరు శ్రీ
సాయంత్రం 5-15 గంటలకు ప్రమా
బాధ్యతను

ప్రదేశ్ త్రివర్గం

...భలయిన వారివద్ద శిక్షణపొంది,
...గడించి స్థిరమైనమార్గాన
...ఉత్సాహవంతుడు అయిన



ఎస్. బి. పి. పట్టాభిరామారావు
విద్య, రవాణాశాఖలు.




మల్లిపూడి పళ్లంరాజు
పశుగణాభివృద్ధి, మత్స్యపరిశ్రమ,
అడవులు



...ముఖ్యమంత్రి కె. వి. రంగారెడ్డి.
...న్యూ, భూసంస్కరణలు, జాగీరులు,
రిజిస్ట్రేషన్, స్టాంపులు.



ఎన్. రామచంద్రారెడ్డి
వ్యవసాయం, ఆహారం, ఋణ విమోచనం, మార్కెటింగ్, కార్మికశాఖలు.



పి. వి. జి. రాజు
ఆరోగ్యం, వైద్యశాఖలు.

...త్రిగా ఆంధ్రప్రదేశ్ కు రెండవ ...లో విధాయకమనతగ్గ చర్చ, ...డ అన్నిరాష్ట్రాలకన్న ఎక్కువ ...ట్టు కావడం గొప్పవిషయం. ...వారు శ్రీ సంజీవయ్య.

ఈ పరీక్షలు జనవరి 1 నుండి ...: 39 ఏళ్ల ముఖ్యమంత్రి రాజకీయ ...న్నవే. ఈనాడు ఆయన ముఖ్య ... ఒక హరిజనసోదరుడిని రాష్ట్రానికి ...ఫంగా ఒక ముందడుగువేసి దేశానికి ...తి చేసుకోవడంకూడా ఈసారి ప్రభు ...ఖ. అనుభవశాలులు అయిన సహా ...సచార్ సమక్షాన జనవరి 11 న ...జాస్వీకారంచేసి ప్రభుత్వనిర్వహణ ...కేపట్టారు.



మసూమా బీగం
సాంఘిక సంక్షేమం, సలార్ జంగ్ ఎస్టేటు, మున్సిపల్‌శాఖలు.



కొండా లక్ష్మణబాపూజీ
లఘుపరిశ్రమలు, ఆబ్కారీశాఖలు.

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

14

రెండు వర్ష ఋతువులు భూతకాలంలోకి చొచ్చుకుపోయాయి.

ఆదివారం. ప్రొద్దుటినుంచి ముసురుపట్టింది. నల్లటి మేఘాలు ఆకాశాన్నంతా అలముకుని పొగల్లా కదులుతున్నాయి. వాన చినుకులు నిర్విరామంగా పడుతూనే ఉన్నాయి. వర్షబిందువులు వీధిలోని పల్లాల్లో నిలుచున్న నీటిగుంటల్లోపడి వృత్తాకారపు కెరటాల్లా మారి అంచులను తగులుకుని అదృశ్యమౌతున్నాయి. ముఖ్యమైన పనుల్లో నిమగ్నులైన మనుష్యులు గొడుగులు వేసుకుని, రెయిను కోట్లు తొడుక్కుని వీధిలో నడిచిపోతున్నారు.

నగరమంతా సందడి తగ్గి ఎవరి కొంపలో వారు కూర్చుని కాలక్షేపం చెయ్యసాగారు.

లకిడీకాపూల్ దాటి సైఫాబాదునుంచి ఖైరతాబాదుకు పోయే రోడ్డులో పరంగేశ్వరరావుగారి క్రొత్త బంగళా, వార్నీసు తలుపులు, గేటు వానలో తడిసి బూడిదరంగు పూసుకున్నాయి. చవరపు ఓచల టెకటాల ముందు వరండాలో ఆకుపచ్చరంగు ప్లేము కుర్చీలు అరడజను ఉన్నాయి. వీధి గుమ్మానికి కట్టిన తెల్లగళ్ల ఎర్ర తెర చలిగాలిలో ముందుకూ వెనకకూ ఊగుతోంది. పరంగేశ్వరరావుగారు లోపల గదిలో సోఫాలో కూర్చుని ఇంగ్లీషు నవల పఠిస్తున్నారు. పెద్ద బొజ్జ, లావుపాటి శరీరం, తెల్లవెంట్రుకలను మధ్య వెండితీగల్లా గ్రుచ్చుకున్న నల్లవెంట్రుకల క్రాపు, విశాల వదనం, ముంచుకోళ్ళల్లా పెద్దకాళ్లు... చూడగానే పరంగేశ్వరరావుగారు మధ్యవయసు దాటినా పుష్టిగలమనిషి అని తెలుస్తుంది. ఆకారంలో భర్తతో సరిసమానంగా పోటీ చేసే కామేశ్వరమ్మ కళ్ళజోడు సర్దుకుంటూ మెత్తటి పరుపుమీద సుఖంగా మేనువాల్చి సోవియట్ దేశంలోని మహిళల పురోభివృద్ధి గురించిన పత్రిక ఒకటిచదువుతోందిదీక్షగా. పరంగేశ్వరరావుగారి కొడుకు ప్రసాద్ గచ్చునేలమీద కూర్చొని సుద్దముక్కతో చిటికలు వేస్తూ లెక్కలుచేస్తున్నాడు. వంటలక్క వంటింట్లో ఫలహారం కాఫీ తయారుచేస్తోంది. వంటిల్లుదాటితే బంగాళావెనక కాంపౌండు చాలావిశాలంగా వుంది. వంటిల్లు ఎదురుగా గచ్చుకోటలో ఏపుగా మొలచిన తులసిచెట్టు వాన చినుకుల్లో తడిసి నిరుకారుతోంది. కూరపాదులు పూలమొక్కలు, ద్రాక్షతీగ, నారింజ, మామిడి వృక్షాలు, మల్లెపందిరులతో కాంపౌండు కన్నులపండువుగావుంది.

కాంపౌండులో కట్టిన రెండుగదుల బంగళా ముక్కల కెదురుగాఉంది. ఎర్రచారల గుడ్డతో ఉన్న వాలుకుర్చీలో కూర్చుని చంద్రప్రభ ప్రసాద్‌కు ఉలెబనీను కుడుతోంది. రాణి ఏవో కాగితాలు చదువుతూ ఎర్రపెన్సిలుతో గీదుతూ మార్కులు వేస్తూంది మంచంమీద కూర్చుని.

వంటలక్క వేడికాఫీ తెచ్చియిచ్చింది.

ఉలెబనీను క్రిందజార్చేసింది చంద్రప్రభ. రాణిచేతిలోని కాగితాలు మంచంమీద విసిరేసింది.

చలికి చల్లబడిన శరీరంలో ఒక గ్రుక్కెడు వేడికాఫీ మ్రింగగానే, చైతన్యం కలిగింది, చంద్రప్రభకు. ఐదున్నర అడుగుల ఎత్తు ఆకారం. చంద్రబింబంలా గుండ్రని ముఖం, పచ్చటి శరీరచ్ఛాయ గన్నేరు మొగ్గల్లాంటి ముక్కు తెల్లవాయిలుచీరపై ఆకుపచ్చరవిక — చంద్రప్రభ సర్వలక్షణ సంపన్నురాలై వెన్నెలలాంటిఅందం విరజిమ్ముతూ నవ్వింది. వీచె చలిగాలిలో కెరటాలు సర్దుకుంది. కాఫీత్రాగడం పూర్తిచేసి గబుక్కున రాణి ప్రక్కకు చేరింది చంద్రప్రభ.

'త్వరగా పెళ్లిచేసుకో!' రాణి నవ్వింది.

'పెళ్ళి ఎప్పటికయినా తప్పదు... కాని త్వరలో కాదు! ఎం.ఏ. పూర్తిచేసుకొని కాలేజీలో ఎక్కడైనా లెక్చరరు పదవి సంపాదించుకుని అప్పుడు...' చంద్రప్రభ గది దాటి వాన చినుకులో చెయ్యితడిపి, అరచేతిలో వాననీరు తీసుకువచ్చి రాణి ముఖం మీద చల్లింది.

'అబ్బ! ఏమిటీఅల్లరి!' నవ్వింది రాణి.

'వితంతువులు ఎంత చలియైనా భరిస్తారుటగా'' పకపక నవ్వింది చంద్రప్రభ.

రాణి దీనంగా ముఖం దించుకుంది.

'కోపం వచ్చిందా లతా... లతలకు నీళ్లు పొయ్యాలిగా... అందుచేత చల్లేను!'

చంద్రప్రభ రాణి గడ్డంపట్టుకుని అనునయించింది. సన్నగా మృదువుగా లతవంటి శరీరంతో మందారపత్రంలాంటి వదనంతో, మందార మొగ్గల్లాంటి పెదాలతో సొగసుగా కనిపించే రాణికి లత అని పేరుపెడితే బాగుంటుందని చంద్రప్రభ నిర్ణయించింది. రాణిని లతఅనే పిలవడం నేర్చారు ఆయింట్లో అంతా.

'నీమీద కోపం ఎందుకు ప్రభా... నీ స్నేహంలోకి వచ్చాక నా జీవితమే మారిపోయింది... ఇప్పుడున్న మనశ్శాంతి, హాయి మరెప్పుడూ లేవనుకుంటుంటాను! రాణి" బరువుగా నిట్టూర్చింది.

చంద్రప్రభ రాణిని పరీక్షగా చూసింది.

తాను వితంతువుననీ, చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయారని, "నా" అనే దిక్కు ఎవరూ లేరని తప్ప రాణి ఇంక తన జీవితం గురించి విపులంగా ఏమి చెప్పకపోవడం చంద్రప్రభకు విచిత్రంగానే తోచింది. అయినా పదిసార్లు ప్రశ్నిస్తేఆమె పురాతన దుఃఖాలు కెలికి ఆమెకు బాధ కలిగించడమెందుకని చంద్రప్రభ ఊరుకునేది. ఒంటరిగా రాణి వున్న సమయంలో చంద్రప్రభ దుఃఖించడం ఎన్నోసార్లు చూసింది. చంద్రప్రభ రాగానే కళ్లు తుడుచుకుని నవ్వుతూ కలిసి తిరిగేది రాణి.

కాంపౌండులో నిలచిన నీళ్ల మడుగుల్లో ప్రసాద్ కాగితంపడవలు వదులుతూ ఆడుకుంటున్నాడు. కాగితం పడవలు గాలికి ఒయ్యారంగా ముందుకు కదిలి తిరిగి ప్రసాద్ కూర్చున్న చోటికే వచ్చేస్తున్నాయి. భర్తను, తల్లిదండ్రులను పోగొట్టుకొని, పరిమితమైన సంసారజీవనం గడిపే రాణి బ్రతుకులో ప్రత్యేక రహస్యాలు ఏమి ఉంటాయని పరిమితమైన మడుగులో తిరిగే కాగితం పడవ యానంలాంటిదే ఆమె జీవనమని ఊహించింది చంద్రప్రభ.

నల్లమేఘాలు దట్టంగా గుంపులుగా ఆకాశంలోకి పరుగెత్తుకు వచ్చాయి. వాన

వేగం హెచ్చింది. ఆకులమీద రాలే చినుకులు టపటప శబ్దాలు చేస్తున్నాయి.

"ప్రభా ...... మీ నాన్నగారితో ఒక విషయం చెప్పాలి ... ఎక్కడైనా ఉపాధ్యాయినిగా ఉద్యోగం యిప్పిస్తే కృతజ్ఞురాలిగా ఉంటాన"ని ... రాణి నసిగింది.

"లేకపోతే కృతజ్ఞత చూపవన్నమాట... ఎంత కృతఘ్నురాలివే! ......" చంద్రప్రభ కోలాహలం చేసింది.

రాణి మౌనంగా నవ్వింది.

"ఇటువంటి విషయాలు నాన్నగారికి చెప్పనక్కర్లేదు... అయినా నేనూ చెబుదామనుకుంటున్నా!" నవ్వింది చంద్రప్రభ.

'ఏం చేస్తున్నారర్రా!' కామేశ్వరమ్మ కేక వేసింది.

'కథలు చెప్పుకుంటున్నామే!' అరిచింది చంద్రప్రభ.

'ఎవరిగురించి!" నవ్వింది కామేశ్వరమ్మ.

'పూర్వకాలపు రాజకుమారుల సాహసాల గురించి!......" చంద్రప్రభ కలకల నవ్వింది.

'ఈ కాలంలో రాజకుమారులెవరూ లేరులే నిన్ను పెళ్లి చేసుకోడానికి!" కామేశ్వరమ్మ వానలో తడుస్తూ రాణి కూర్చున్న గదిలోకి వచ్చింది.

'ఏమిటే పేలుతున్నావు?... పెళ్లయ్యాక వాడు రెండురెట్లు లావెక్కుతావు! కామేశ్వరమ్మ ఆప్యాయంగా చంద్రప్రభ తలమీద కొట్టింది.

ప్రసాద్ తడిసిపోయిన కాగితం పడవలు జేబులో కుక్కుకుని కామేశ్వరమ్మ దగ్గరకు వచ్చాడు.

'అమ్మా... నాన్న పిలుస్తున్నారే!" దీర్ఘంతీశాడు ప్రసాద్.

"ఆయన కేమీ పనిలేదు... ఈ ముసురులో కూడా అస్తమానూ నన్ను పిల్వడమెందుకూ?" చురచుర చూస్తూ పెదాలమున్నవ్వ నవ్వు బిగించుకుంది కామేశ్వరమ్మ.

"ఆ...పిలవలేదే...ఏం చేస్తున్నారో... చూసిరమ్మన్నారు!" ప్రసాద్ నవ్వాడు.

'పెద్ద గురానికి పళ్ళు తోముతున్నానని చెప్పు!' కోపం అభినయిస్తూ అరిచింది కామేశ్వరమ్మ.

'అమ్మా... మనయింట్లో ఎవరే పెద్ద గుర్రం?" ప్రసాద్ కొంటెగా ప్రశ్నించాడు.

"ఎవరా...నువ్వు!" నిజంగా కోపం తెచ్చుకొంది కామేశ్వరమ్మ.

తల్లి కోపానికి చప్పట్లుకొడుతూ ప్రసాద్ వానలోంచి దూకి యింట్లోకి పారిపోయాడు.

ఆ ఆడంగులు ముగ్గురూ గవ్వలాట మొదలెట్టారు కాలక్షేపానికి.

ఒక అరగంట గడించింది. వర్షం కుంభ పాతంలా పడుతోంది. పటపగలే మసక చీకటి అలముకొంది. ప్రసాద్ వంటింటి గుమ్మంలోంచే అరిచాడు నాన్నగారు పిలుస్తున్నారని.

"ఏమిటా అబద్దాలు...?" కూకలేసింది. కామేశ్వరమ్మ కొడుకుని...

"ఈసారి నిజమే నే ... కేరమ్సు ఆడుకుందాం ... రమ్మంటున్నారు...!" పెద్ద గొంతు చేసుకొని అన్నాడు ప్రసాద్.

కామేశ్వరమ్మ భర్త ఒంటరితనం గుర్తించింది. రాణిని చంద్రప్రభను కూడా రమ్మని వానలో ఎగిరి పరిగెత్తి యింట్లోకినడిచింది కామేశ్వరమ్మ. ఆమె పరుగులో వంటింటి గుమ్మంముందు మెట్లలో ఒక మట్టితిన్నె వానకు తడిసి ఆమె అడుగు పడగానే పూర్తిగా విడిపోయి మట్టిలోకలిసిపోయింది.

రాణి అణకువతో గౌరవంతో సోఫాలో కూర్చుంది కురంగేశ్వరరావు గారికి నమస్కరించి. ఆకర్షణీయమైన యౌవనంలో అందాల రాణిలా అగుపించేరాణి వితంతువైపోవడం ఆమె దురదృష్టమని లోలోపల సానుభూతి పొందారు కురంగేశ్వరరావు గారు.

ప్రసాద్ కేరమ్‌బోర్డు తెచ్చి బిళ్ళలు సర్దాడు. భార్యాభర్తలు ఒకపక్షాన, రాణీ, చంద్రప్రభ ఒకపక్షాన ఆడటానికి నిశ్చయమైంది. సంచీలలోంచి క్రిందకు జారిపోయే బిళ్ళలు తేడానికి.

ఆట ఆఖరిదశలో బిళ్ళలన్ని బోర్డు మీద నియమిత రీతిలో పేర్చడం ప్రసాద్‌కు అప్ప చెప్పారు. ఆట ప్రారంభమయింది. కురంగేశ్వరరావు గారు ఆనాడు తప్పనిసరిగా యిల్లు వదలకుండా చేసిన ముసురు కాలం సద్వినియోగం చెయ్యాలని పిల్లలతో ఆట మొదలెట్టారు. తండ్రి పక్షాన బిళ్ళలనడకలు పరిశీలిస్తూ ప్రసాద్ తండ్రికి సలహా యిస్తున్నాడు. అప్పుడప్పుడు బయటికి పోతూ వానముసుగుల్లో పడవలు ఆడిస్తూ యింట్లోకి వస్తున్నాడు.

కురంగేశ్వరరావు గారి బంగళా అంతర్భాగం నవనాగరికత కలిగిన ధన సంపన్నుయిల్లు లాగే అందంగా అలంకరించబడింది. వీధి కాంపౌండులో క్రోటను మొక్కలు, ప్రొద్దు తిరుగుడు, మెట్టతామరలతో కూడిన సుందరమైన చిన్న ఉద్యానవనం-ఒక కారు, డ్రైవరు...తోటమాలి...నౌకర్లు...మధ్య తరగతికి రెండు అంతస్థులు పెరిగిన వైభవ జీవితంలాగే వుంది. చిన్న మేపారు ఉద్యోగంనుంచి కష్టపడి పరీక్షలు ప్యాసయి, పెద్ద వాళ్ళ ప్రాపకాన్ని నేర్పుగా సంపాదించి, అందరిని హర్షింపచేసేలా చాకచక్యంతో మాట్లాడి, అంతో గౌరవం మన్ననలు పొంది ఒక పెద్ద ప్రభుత్వ ఉద్యోగంలో ప్రస్తుతం నెలకు వెయ్యి రూపాయిల జీతం కళ్ళ జూస్తున్నారు......కురంగేశ్వ

అన్వేషణ

రావుగారు చదువురాని మేనత్త కూతురు కామేశ్వరమ్మను వివాహం చేసుకొని, అత్తవారి పురాతనసంప్రదాయాల వాదాన్ని ప్రతిఘటించి, ఆమెకు స్వయంగా చదువు చెప్పి, బి. ఎ. చదివించి, పంతులమ్మ ఉద్యోగం చేయించాడు. ఆయన సంసారంలో చాలీచాలని జీతంతో సతమతమయ్యే రోజుల్లో, భార్య ఆదాయం ఆర్థికంగా ఒడుదుడుకులు లేకుండా ప్రశాంతంగా గడవడానికి అత్యవసరమని, ఆమె సహాయంతో, యిద్దరు తమ్ముళ్లకు ఇంజనీరింగు చెప్పించి. చెల్లెలును స్కూలు ఫైనలు దాకా చదువు చెప్పించి, పెద్ద కట్నంతో డాక్టరుకిచ్చి పెండ్లి చేసి, కుటుంబంయొక్క గౌరవ ఆదరణలు చూరగొన్నారు. ఉన్నత ప్రభుత్వ ఉద్యోగపదవి లభించగానే స్వీయ గౌరవప్రతిష్ఠలు కాపాడుకోవాలని భార్యను ఉద్యోగం మాన్పించి, మహిళాసంఘ కార్యక్రమాలలో పాల్గొనేటందుకు పూర్తి విరామం యిచ్చి సంతృప్తి పొందాడు. ఆయన సంపాదించిన పలుకుబడిలో నగరంలో ఒక హోదా పొంది ప్రజారంగంలో కొంత ప్రఖ్యాతి ఆర్జించారు కురంగేశ్వరరావు గారు.

సంభాషణల సందర్భంలో చంద్రప్రభ రాణి ఉద్యోగంగురించి తండ్రి ముందు కదిపింది: "ఆఅమ్మాయికి ఉద్యోగం ఎందుకు! ఎవరినైనా చక్కటి వరుణ్ణిచూసి పెళ్ళి చేసేస్తాను!" నవ్వేరు కురంగేశ్వరరావు గారు.

'చాల్లెండి...ఆ అమ్మాయి ఏమన్నా అనుకోగలదు...ఆ మాటలేమిటి?' కామేశ్వరమ్మ భర్తను మందలించింది.

సంఘ సంస్కరణలో ప్రత్యేక అభిమానమున్న కురంగేశ్వరరావుగారు ఆ వాక్యం హాస్యానికన్నా హృదయంలో రాణి వివాహం చేసుకుని భర్తతో కాలక్షేపం చేస్తే చూడాలనే కుతూహలం లోలోపల ఉంది. కాని బాధిత వ్యక్తి సంస్కరణకు అనుకూలత చూపించనప్పుడు సంస్కరణ కర్తలు చెయ్యగలది శూన్యమని నిరాశ పడ్డారు రావుగారు.

"నువ్వు కూడా మా అమ్మాయితో పాటు ఎం. ఏ. చదువుకో కూడదమ్మా?' మర్యాద విధ్యుక్త ధర్మంగా ఆ మాట వదిలారు రావుగారు.

రాణి తమ యింట్లో అడుగుపెట్టినప్పటి నుంచి అనాథ బాలికకు ఏవిధమైన సహాయం చెయ్యాలో ఓపినంత వరకు అంతా చేశారు. రావుగారు. రెండుగదులు ఉచితంగా నివాసానికిచ్చారు. తోటి స్నేహితుల యిళ్లలో ట్యూషన్సు రాణికి ఏర్పరచి, నెలకు అరవయి రూపాయలు, ఆమె స్వయం సంపాదించుకునేలా అవకాశాలు ఏర్పరిచారు. రెండుగది

జాల్లో అనారోగ్య సమయాల్లో తమ యింట్లో నే భోజనం ఏర్పాటు చేస్తూ స్వంత బిడ్డగా చూసుకునేవారు. వయసువచ్చిన చంద్రప్రభకు యింట్లోనే సత్ప్రవర్తనగల మరొక స్నేహితురాలు ఉండడం ఎంతో శ్రేయస్కరమని రావుగారు, కామేశ్వరమ్మ రాణికి ఎంతో ఆదరణ చూపించారు. రాణి కూడ వినయం, గౌరవం, భయభక్తులు చూపిస్తూ, రావు దంపతుల అనుగ్రహానికి పాత్రురాలైంది. కూతురుకు ఎం. ఏ. చదువు చెప్పించడానికి సన్నాహాలు చేసిన రావు గారు రాణిముందు చదువు విషయంలో ఆ పేచీ వహించడానికి కారణం రాణికి యిష్టంలేక పోవడమైనా, ఫలితంగా ఆమె చదువులు మానవలసి వచ్చిందని మాత్రం లోలోపల తన తప్పుగానే భావిస్తూ మథన పడే వారు రావుగారు.

రాణి యథాప్రకారం నవ్వుతూ మౌనం వహించింది; తన పరిస్థితులు తెలిసిన రావుగారికి తాను ప్రత్యేకం చెప్పవలసినది ఏమీ లేదన్నట్లు.

పరంగేశ్వరరావుగారు బి. ఏ. ప్యాసైన రాణికి ఉపాధ్యాయిని ఉద్యోగం యిప్పించడం అంత కష్టమైన విషయంగా భావించ లేదు. ఇంటింటికీ వెళ్ళి పిల్లలకు ట్యూషన్లు చెప్పే శ్రమ ఆమెకు తగ్గించిన సహాయం చేసినట్లుందని కూడ రావుగారికి తట్టింది. ఆ ప్రయత్నంలో నిమగ్నం కావాలని నిశ్చయించుకున్నారు.

కేరమ్సుఆట పూర్తయేటప్పటికి ఏడు గంటలయింది. రాణిని తమ యింట్లోనే భోం చెయ్యమని రావుగారు, చంద్రప్రభ, కామేశ్వరమ్మ బలవంతం పెట్టారు. అటువంటి బలవంతాలకు అలవాటుపడిన రాణి సులభంగానే ఒప్పుకుంది.

రుచికరమైన భోజనం ముగించి, సుగంధద్రవ్యాలతో కూడిన తాంబూలాదులు సేవించి, విద్యుద్దీపాల వెలుగు వెచ్చదనంలో, ముసురుగాలిచలిలో వంటలక్కవంటకాలపై హోటల్లోని తినుబండారాలపై విమర్శలు సాగించారు. కడుపునిండా భోజనం, చైతన్యం కలిగించే తాంబూలం అందుకున్న రావుగారు మేజాబల్లమీద నౌకరు తెచ్చిపెట్టిన గుట్టల ఫైల్సు చూసి, తలలో పురుగుదొలిచినట్లయి కలంపుచ్చుకుని వాటిపై దండయాత్రకు బయలుదేరారు.

రాణి పరుపుమీద మేనువాల్చింది. గతం కళ్ళముందు కదిలింది. వాతావరణాన్ని బట్టి వ్యక్తుల జీవితాలుకూడా మారిపోతాయని ప్రస్తుతం ఋజువు చేస్తోందనుకుంది రాణి.

ట్యుటోరియల్ కాలేజిలో చదివేరోజులలో చంద్రప్రభతో స్నేహం సంపాదించింది రాణి. చదువుకుందుకు తరుచు చంద్రప్రభ ఇంటికి వెడుతూ కామేశ్వరమ్మ ఆదరణ పొందింది. ఆఫీసులో నూతనను కొట్టినప్పుడు యజమాని రామనరసు చూపిన ప్రవర్తనలో తన ఉద్యోగానికి ఎలాగాముప్పు వస్తుందని గ్రహించుకున్న రాణి భావిగురించి ప్రణాళికలు వేసుకుంది. చంద్రప్రభను మరో ట్యుటోరియల్ కాలేజిలోకి రావుగారు మార్పించినపుడు, తానకూడా చంద్రప్రభ స్నేహం వదలలేనని ఆమెను అనుసరించి రాణికూడా కాలేజి మార్చింది; మరియమ్మకు తెలియకుండా. ప్రాణాపాయం, శీలానికి ప్రమాదం ఏర్పడే తీవ్రపరిస్థితులు వాతావరణంలో రూపొందగానే భయపడి, మరియమ్మను విడిచి ఒంటరిగా ఏ సంసారుల ఇళ్ళలోనో తలదాచుకుంటేగాని తనకు మనశ్శాంతి లేదని నిశ్చయించి, చంద్రప్రభ సహకారంతో వాళ్ళ ఇంట్లోనే అద్దెకని రెండుగదులు తీసుకుంది మొదటలో. తల్లిదండ్రులులేని ఒంటరి బీద వితంతువురాణి అని రావుదంపతులు తెలుసుకొన్నాక, ఆమెవద్ద అద్దెతీసుకోడం అన్యాయమని, కూతురు స్నేహితురాలికి ఈ కాస్త సహాయం చెయ్యడం ధర్మమని భావించారు. వారి కనుసన్నలలో మెలగుతూ రాణికూడా వారి అనుగ్రహం సంపాదించి, ట్యుటోరియల్ కాలేజీలో ఇంటరుచదివి ప్యాసయి, తర్వాత విశ్వవిద్యాలయంలో బి.ఏ. పూర్తిచేసింది, చంద్రప్రభతో. చంద్రప్రభ స్నేహం ఒంటరి స్త్రీ జీవితానికి కావలసినరక్షణ, సౌకర్యాలు, ఆనందం అందించినప్పటికీ, తన జీవితం వ్యర్థమై పోయిందనే దిగులు, నిరాశ, ఆవేదన రాణిని వెన్నంటుతూనే ఉన్నాయి. తన బ్రతుకుకు గమ్యం ఏమిటో అర్థంకాక, బాధగా కుమిలి ఏడ్చింది రాణి.

ముసురుగాలి కిటికీలను దబదబ బాదుతోంది. వానచినుకులు చప్పుళ్ళు చెవుల్లోకి ప్రసరిస్తున్నాయి. మూసిన కిటికీ తలుపుల సందుల్లోంచి రివ్వున దూసుకువచ్చే గాలి కిటికీ తెరలను అల్లలాడిస్తోంది. దొడ్లోంచి కీచురాళ్ళ గొంతులు సన్నగా వినిపిస్తున్నాయి. కళ్లుమూసిన చీకటి శూన్యంలో శివరాం ఆకారం కదిలింది. రూపొందలేని కోర్కెలు రాణి యెదను గుచ్చి, ఆలోచనల విత్తులను జల్లుతున్నాయి. తీరని ఆవేదనను తప్పని సరిగా అణచుకుని సుషుప్తిలో ఒరిగింది రాణి. ఉదయమవగానే కాలకృత్యాలు తీర్చుకుని ట్యూషన్లు చెప్పడానికి బయలుదేరింది రాణి. చేతిలో రెండు పుస్తకాలు, చిన్నగొడుగు. ఎత్తు మడమల స్లిప్పరు, సాదా తెలుపు చీర ధరించి రాణి నాంపల్లి వైపు నడిచింది. దారిలో భూమారావు కనిపించాడు. రాణి తలవంచుకునే నడిచింది. భూమారావు దగ్గరిగా ఎదురై నమస్కరించాడు పలకరిస్తూ. ఎవరో క్రొత్తవాడినిగా అతన్ని చూస్తూ మౌనంగా కదిలిపోయింది రాణి. ఆమె విచిత్ర ప్రవర్తన భూమారావుకు ఆశ్చర్యం గొలిపినా ఆడది నడిరోడ్డులో మాట్లాడకుండా పోతున్నప్పుడు పలుకరిస్తూ ఆమెను అనుసరించడం పరువు తక్కువ అనుకున్నాడు భూమారావు. తన దారిని వెళ్ళిపోయాడు.

అప్పుడప్పుడు రాణికి నాటకాలలో తిరిగే మునుపటి వ్యక్తులు కనిపించేవారు. ఆడదాని చనువును అపార్థంచేసుకునే ఆ రంగంనుంచి పూర్తిగా నిష్క్రమించ నిశ్చయించుకున్న రాణి ఆ రంగంలో మంచివ్యక్తులతో కూడా పరిచయాలు మానుకోడం శ్రేయస్కరమని తీర్మానించుకుంది. రాణి మారిపోయిందనే భావంతో, నటకులు మాత్రం ఆమెకు దూరంగా మసలజొచ్చారు.

విశాఖపట్నంనుంచి బదిలీఅయి వచ్చి నగరంలో ఇన్‌కంటాక్సు ఆఫీసులో పని చేస్తున్న హెడ్ గుమాస్తా శ్రీరాములుగారి యిల్లు నాంపల్లిలో ఉంది. ఆయనకు మొదటిభార్య వల్ల ఒక కూతురు కొడుకు కలిగారు. భార్య చనిపోయేక మళ్ళీ పెళ్ళి చేసుకుందామనే స్థితిలో పొరిగింటి వితంతు నాంచారితో పరిచయం కలిగి పెండ్లి చేసుకోకపోయినా ఆమెతో జీవితం గడపడం మొదలెట్టారు.

నాంచారమ్మ రోజూ రాణి రాగానే చూపే ఆదరణ,గౌరవం అపూర్వం. తన స్వంత బిడ్డల్లా చూచుకుంటూ శ్రీరాములుగారి పిల్లలకు తల్లికంటె ఎక్కువ సేవచేస్తోంది. ప్రొద్దున్నే రాణివచ్చే సమయానికి పిల్లలకు స్నానాలు చేయించి, ఫలహారాలు పెట్టి, ఇస్త్రీ బట్టలు తొడిగించి. తలలు దువ్వి, ఒక గదిలో చాప పరిచి, రాణికోసం నిరీక్షిస్తూ కూర్చుంటుంది. రాణి రాగానే వద్దన్నా బలవంతంగా ఆమెకు ఫలహారాలు పెట్టి

విచిత్ర సంభాషణలు

భర్త: మీ తమ్ముణ్ణి రమ్మని ఉత్తరం వ్రాస్తావేమిటి?

భార్య: ఏం? ఎందుకు?

భర్త: ఆఁ, ఏంలేదూ మా మిత్రబృందం కలిసి విరాటపర్వం నాటకమేద్దామనుకుంటున్నాము బృహన్నల వేసేవాడు ఒక్కడూ దొరకలా...

భార్య: ఇంతకీ మీరు వేసేది ఉత్తరుడా.

జి. యల్. యన్. శాస్త్రి, బందరు.

అన్వేషణ

పిల్లలు చదువుతూంటే చూస్తూ ఆనందించేది సాంబారమ్మ. ఉంచుకున్న స్త్రీగా పరిగణించబడినా, సాంబారమ్మ శ్రీరాములు గారిమీద ఆయన పిల్లలమీద చూపే అభిమానం రాణికి ఆశ్చర్యం కలిగించేది.

సైఫాబాదులో కృష్ణారావు నాయుడు గారి పిల్లలకు కూడా పాఠాలు చెప్పేది. నాయుడిగారి భార్య ఎప్పుడూ సంసార ఝంఝాటంలో ఏదో పని కల్పించుకుని, విరామంలేకుండా అవస్థపడుతూ, పిల్లల సంగతే పట్టించుకునేది కాదు. రాణి రాగానే పిల్లలే ఆమెను ఆహ్వానించి, పలక పుస్తకాలు తెచ్చుకుని చదివేవారు. పిల్లలు ఏమి చదువుతున్నారని నాయుడుగారు కాని భార్యగాని ఎప్పుడు ప్రశ్నించేవారుకాదు. నెలకాగానే రాణి జీతం సరిగా యిచ్చేసేవారు.

ఖైరతాబాదులో పెద్ద ప్రభుత్వ ఉద్యోగి ప్రభాకరరావుగారిఅబ్బాయిలిద్దరు ఎనిమిదవ ఫారం. తొమ్మిదవఫారం చదువుతున్నారు. వాళ్ళకు లెక్కలు, యింగ్లీషు నేర్పేది రాణి. రాణి యింటికిరాగానే నౌకర్లుగదిలో కుర్చీలు వేసి పాఠశాల ఏర్పరచేవారు. అందంగా స్నో పౌడరులతో ముఖం నింపుకుని అబ్బాయిలిద్దరూ పాఠాలు నేర్చుకోవడానికి వచ్చి బొమ్మల్లా కూర్చునేవారు. పాఠాలు అర్థమైనా కాకపోయినా, కొంటె ప్రశ్నలడిగి రాణిని వేధించేవారు. ఒక్కొక్కసారి తన భావతో ఆపిల్లల ప్రశ్నలకు సరియైన సమాధానం చెప్పడం కష్టమనిపించేది రాణికి.

విరామకాలంలో పిల్లలకు పాఠాలు చెబుతూ జీవనోపాధి సంపాదించుకోడం, కాలేజీకి వెళ్ళి బి. ఎ. చదవడంతో రెండు సంవత్సరాలు ఆమె జీవితంలో మందంగా ఒడుదుడుకులు లేకుండా గడచిపోయాయి. ఆ రోజు సాయంత్రం ఖైరతాబాదునుంచీ పిల్లలకు పాఠాలు చెప్పడము ముగించుకొని యింటికి వస్తూంటే రాఘవరావు ప్రథమంగా ఎదురయ్యాడు. వ్యక్తిగా అతన్ని చూసి అసహ్యించుకోనే రాణి అతని ప్రవర్తనలో నీచత్వము, మోసంవుందని శంకించి, అతన్ని చూడనట్లు ప్రక్క దారిలోంచి నడవ సాగింది. రాఘవరావు ఆమెను వెన్నంటాడు. 'చెల్లాయి!' అంటూ మృదువుగా పిలిచాడు ఆ పిలుపు విని భయపడి ఎదురుగా కనిపించిన రిక్షా ఎక్కి వడివడిగా కురంగేశ్వరరావుగారి బంగళాలోకి దూరింది రాణి. రాఘవరావు కూడ ఆమె బస కనుక్కోవలెనని నిశ్చయించి మరో రిక్షా వేసుకొని ఆ దారినె ఆమెను అనుసరించాడు. రాణి బంగాళాలోకి పోతేపోయాక బహుశా అదే ఆమె నివాసమై ఉండవచ్చునని, ఆ యింటి యజమాని భోగట్టా తెలుసుకొని, మెల్లిగా ఏదో ఆలోచిస్తూ వెళ్ళిపోయాడు రాఘవరావు. రాణికి చాలా భయంకలిగింది. రాఘవరావు ఆమెను అనుసరించినట్లు గుర్తించగానే తన పూర్వ జీవితంగురించి లేనిపోనివి కల్పించి కురంగేశ్వరరావుగారి మనస్సు చెరచి, తన ప్రశాంత జీవితంలో రాళ్ళు రువ్వగలడు రాఘవరావని శంకించింది. అయినా జరిగే పరిస్థితులకు భయపడే కంటే ధైర్యంగా ఎదుర్కోవాలనే మనస్తత్వంతో గుండె కుదుటపరుచుకుంది రాణి.

రాణి యింటికిరావడం చూచి చంద్రప్రభ కంగారుగా రాణిగదిలోకి వచ్చింది. చేతిలో ఏదో పుస్తకం పట్టుకుని నిలిచింది.

"రాణీ నీతో ఒకరహస్యం చెప్పాలి—ఎవరితోనూ చెప్పకూడదు!"

రాణి ఊ కొట్టింది: చంద్రప్రభ మాటలకు పుస్తకం తెరిచి ఒక ఉత్తరం చూపించింది రాణికి. ఎవరో విద్యార్థి తనపేరు తెలియకుండా చంద్రప్రభకు ప్రేమలేఖ వ్రాశాడు. ఇష్టమైతే తన్ను యూనివర్సిటీవద్ద ఆసుపత్రి వైపు పార్కులో చిట్టచివర బుధవారం ఆరుగంటలకు కలుసుకోమని అర్థించాడు. రాణి ఆ ఉత్తరంచూసి నవ్వింది.

"వెన్నెల్లా మెరిసే చంద్రప్రభను చూస్తే ఎవరైనా ప్రేమిస్తారు.....మాట వరుసకు నాకే..."
ఎగతాళి చేసింది రాణి.

"నాకీ ఉత్తరంచూస్తే భయమేస్తోంది... అతడు నా వెంటబడి ఏ అల్లరిపాలు చేస్తాడో అని...అయినా ఎవరితను? చంద్రప్రభ మనస్సు తొట్రుపడింది ఇటువంటి పరిస్థితులు చివరకు గౌరవప్రతిష్ఠలు రూపుమాపి అల్లరిపాలు చేస్తాయని కుమిలింది చంద్రప్రభ.

"ఆ ఉత్తరం ముక్కలుగా చించి పారేయి!"

రాణి సలహా యిచ్చింది:

"ముక్కలుగా చించిపారేస్తే మన గొప్పతన మేముంది? ... ఇటువంటి ఉత్తరాలు వ్రాయకుండా గుణపాఠం నేర్పాలి!"

చంద్రప్రభ తీవ్రంగా ఆలోచించింది:

ఆపేది మగవానికి గుణపాఠాలు నేర్పడం అంత సులువైన పనికాదని జీవితానుభవంలో నేర్చుకొన్న రాణికి చంద్రప్రభ ఆలోచనలు విని మౌనంగా ఊరుకొంది.

"అతని పేరు తెలిసికొని చివాట్లు పెట్టాలి...నువ్వు సాయం చేయాలి రాణీ!" చంద్రప్రభ బతిమాలింది.

"పోని అతన్ని, చూడాలని వుంది అని అనకూడదూ!..." రాణి హాస్యం చేసింది.

చంద్రప్రభకు కోపం చిరాకు హెచ్చయింది:

"అయితే నన్నేం చెయ్యమంటావు?" రాణి చంద్రప్రభదగ్గరగావెళ్ళి గెడ్డంపట్టుకుని బతిమాలింది కోప మెందుకని.

"ఏమీలేదు ... అక్కడికి వెడదాం... నువ్వు నా ప్రక్కనుండు...అతన్ని నానా చీవాట్లు పెడతాను...!" చంద్రప్రభ తన యుక్తి చెప్పింది.

రాణికి ఆ ఉత్తరం చంద్రప్రభకు ఎలా అందిందో అర్థంకాలేదు. కాలేజీ ఉత్తరాల పెట్టెలో తన పేరున ఉన్న ఉత్తరం తెచ్చి

తోటి స్నేహితురాలు యిచ్చిందని చెప్పింది చంద్రప్రభ.

బుధవారం సాయంత్రం పిల్లలకు పాఠాలు చెప్పడానికి వెళ్ళలేదు రాణి. సినిమాకి వెడుతున్నామని చంద్రప్రభ తల్లితో చెప్పింది. కారు తీసుకువెళ్ళమని కామేశ్వరమ్మ కూతురుకు సలహా యిచ్చింది. ఇంకా చాలా స్నేహితులు దారిలో కలుసుకుంటున్నారని, కారులో చోటు చాలదని సాకు చెప్పింది చంద్రప్రభ.

అనుకున్న కాలానికి అరగంటముందే రాణి, చంద్రప్రభ, పార్కుకువెళ్ళి చెట్ల గుబురులో పొంచి చూస్తున్నారు వేరుశెనగకాయలు తింటూ. దూరాన వంతెనమీద చీమలబారులు ప్రాకినట్లు జనం నడచిపోతున్నారు. నిరుద్యోగజనం నీరెండలో పచ్చగడ్డి మైదానాలమీద ఒరిగి దొర్లుతున్నారు.

ఉలెన్ సూటు, ఉలెన్ పాంటు తొడుక్కొని, టై కట్టుకొని, నీటుగా క్రాపు దువ్వుకొని, చేతిగడియారం పరిశీలిస్తూ, మెల్లగా మెట్లతిన్నె ఎక్కి పార్కు చివరి భాగంలోకిపోయి నిలుచున్నాడు ఒక విద్యార్థి. పార్కు చివరి పరివాహ్న కట్టకటాలముందు మలినంగావున్న చిన్న గోరీల్లాంటి స్థలంలో తుప్పలమధ్య ఏదో ఆలోచిస్తూ — చేతిగడియారం చూస్తూ నడయాడుతున్నాడు అతను. తన క్లాసులోని ఒక విద్యార్థిగా అతన్ని గుర్తించిన చంద్రప్రభ కాస్సేపు అతని ప్రవర్తన పరీక్షించి అతనే ఉత్తరం వ్రాశాడని శంకించి లేచి నిలుచుంది కోపంగా.

ఒకఅడుగువేసి ఆగిపోయింది చంద్రప్రభ.

"నాకు అతనితో మాట్లాడడానికి భయమేస్తుంది రాణీ!" చంద్రప్రభ బిక్కముఖం పెట్టింది.

డంబాలు పలికి, యుద్ధరంగంనుంచి పారిపోయే ఉత్తరకుమారునిలా చంద్రప్రభ భయపడటం, రాణికి నవ్వు తెప్పించింది. జీవితంలోని ఒడుదుడుకులే మనిషికి ధైర్య సాహసాలు కలిగిస్తాయనే సూక్తి అక్షరాలా నిజమయినట్లు భావించింది రాణి.

రాణికి ఒకయుక్తి తట్టింది. చంద్రప్రభ చేతుల్లో ఉత్తరం తీసుకొని ఆమెనుఅక్కడే వుండమని తనే వేగంగా పార్కు చివరికి నడిచింది. అక్కడ నడయాడుతున్న విద్యార్థికి కొద్దిదూరంలో తానూ కాస్సేపు నడయాడింది. అతనివైపు చిరునవ్వుతో చూసింది, కొద్దిక్షణాలు.

పైపడుకొని కోటు సవరించుకున్నాడు విద్యార్థి. రాణి ధైర్యం చేసి ముందుకు వచ్చింది అతనికి దగ్గరగా.

'ఈ వుత్తరం......' రాణి ఆగిపోయింది సిగ్గుగా నవ్వుతూ. ఆమె ముఖలక్షణాలు పరిశీలించి విద్యార్థి ధైర్యంతెచ్చుకొని కొద్దిగా నవ్వాడు.

'మీరు ఎవరికైనా వ్రాశారా?...' రాణి ప్రశ్నించింది:

'ఆ...ఆ...లే...దు" అంటూ కంగారుగా ఆ వుత్తరాన్ని అంగకొని విప్పాడు.

'చంద్రప్రభకు జ్వరం వచ్చింది యీవేళ ...నన్ను మీకు జవాబు చెప్పమని...' రాణి సిగ్గుపడింది.

అందంగా కనిపిస్తున్నా సాదా తెల్ల చీరలో ముతకగుడ్డరవికలో కనిపించే ఎదుటి స్త్రీ బహుశా చంద్రప్రభ యింట్లో పనిచేసే వంటలక్క, ఎవరో అనుకున్నాడు విద్యార్థి.........

'ఆ...ఆ...ఈ వుత్తరం నేనే వ్రాశాను ...యింకేం చెప్పింది?'...ఆత్రుతగా నవ్వుతూ అడిగాడు, విద్యార్థి.

'చెప్పవలసిన...దన్నీ చెప్పింది......' రాణి అతని ముఖలక్షణాలు పరిశీలిస్తూ సౌమ్యంగా జవాబు చెప్పింది.

'ఈ వుత్తరం పట్టుకెళ్ళి యిస్తావా'... కలం కాగితం జేబులోంచితీశాడు విద్యార్థి.

రాణి మౌనంగా ఒక నిమిషంవూరుకొంది. విద్యార్థి కాగితం మీద వ్రాసేస్తున్నాడు ఏదో. అతను వ్రాసే కాగితాన్ని దౌర్జన్యంగా పట్రువ లాగేసింది రాణి.

కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ రౌద్రంగా చూచిందిరాణి.

"ఏమిటి తమాషా...నీకు అక్క చెల్లెళ్ళు లేరా?'...ఇటువంటి ఉత్తరాలు వ్రాయడానికి నీకు సిగ్గులేదు—ఆ వుత్తరం వ్రాసినంతమాత్రాన చులకనగా అన్నీ లభ్యమౌతాయనుకున్నావా...!" రాణి రౌడీలా మాట్లాడింది.

> రోగి: డాక్టరుగారూ! నేను బ్రతికేసూచనలు వున్నాయా?
>
> డాక్టరు: అసలు ఈ జబ్బు వచ్చినవారిలో నూటికి తొంభై మంది చనిపోతారు. ఇప్పటికి నాచేతిలో తొమ్మిది మంది చచ్చారు కాబట్టి మీరు బ్రతకవచ్చు.
>
> ఎస్. అబ్దుల్ హాఫీజ్, హైదరాబాదు.

విద్యార్థి తెల్లబోయాడు. అతడిఒళ్ళంతా చెమటలు కాల్వలు కట్టాయి. తొట్రుపాటుతో గజగజవణుకుతూ స్తంభించిపోయాడు నోటిమాటలేక.

'ఇకముందైనా జాగ్రత్తగా మసలుకో... లేకపోతే కాలిక్రింద..." రాణి ఎత్తుమడిమల జోడు చూపించింది.

విద్యార్థి పరిస్థితి అర్థంచేసుకున్నాడు. మరోమాట లేక తలతిరిగి గబగబ జారుకున్నాడు.

రాణి జరిగిన వృత్తాంతం చెప్పింది చంద్రప్రభతో. చంద్రప్రభ విడ్డూరపడింది. సాత్వికంగా కనిపించే రాణికి యింత సాహసమెక్కడిదని.

రిక్షా ఎక్కి యిద్దరు మొజంజాహి మార్కెటు వీధిలోంచి ప్రయాణం సాగించారు. రిక్షా ఆపింది చంద్రప్రభ ఆపిలు పళ్ళు బత్తాయిలు కొనక్కోవాలని. రాణి ఆమెను అనుసరించింది. పళ్లు బాగులేక కొట్లుమారారు యిద్దరు. మూడవకొట్టువద్దకు ముందు చంద్రప్రభవచ్చి పళ్ళు బేరంచెయ్య సాగింది. రాణికి ఏదో ఆలోచన మెదడులో కదిలింది అక్కడ ఒకప్పుడు తనకు జరిగిన సంఘటనలు జ్ఞప్తికివచ్చి.

'నమస్కారం కమలమ్మగారూ!" పళ్ళదుకాణంలోవాడు చంద్రప్రభ అడిగినఆపిలుపండు అలాగే చేతులో వుంచుకొని సంభ్రమంతో రాణికి నమస్కరించాడు.

రాణి ఆశ్చర్యంతో ఒక్కనిమిషంమౌనం వహించింది. వినయంగా గౌరవంగా పలుకరించిన పళ్ళ దుకాణంవాడిమీద ఏమిటో అభిమానం కలిగింది. గౌరవపురస్సరమైన నమస్కారానికి ప్రతివందనం చెయ్యడం విధి అనుకుంది రాణి.

'రాముడూ!...'నవ్వింది రాణి.

'అవునండి...లాటరిలో నాకు వెయ్యి రూపాయిలు వచ్చాయి. దానితో మునపటి పని మానేసి దుకాణం తెరిచాను!" నవ్వుతూ చేతులు జోడించాడు రాముడు. పుష్టిగా బలిసి పెద్దదాక వున్న బొద్దు మీసంతో రాముడి రూపు చాలా మారిపోయింది.

'ఎప్పుడైనా మా దుకాణానికి వస్తుండండీ!" నవ్వాడు రాముడు.

చంద్రప్రభకు చిత్రమనిపించింది. ఆపళ్ల దుకాణం మనిషితో రాణికి పరిచయం ఏలా ఉందని, పైగా మరో పేరుతో పిలుస్తే రాణి గుర్తించి సమాధానమిచ్చింది. పరిస్థితి అయోమయమనిపించింది చంద్రప్రభకు.

(ఇంకా వుంది)

మూడు ప్రశ్నలు

యల్లాప్రగడ అన్నపూర్ణేశ్వరరావు

అనగా అనగా ఒక రాజు.

ఆయనకి అనుమానాలెక్కువ. ఎప్పుడూ ఆస్థాన వుద్యోగులను ఏదో ఒక ప్రశ్న అడుగుతువుండేవాడు. జవాబిచ్చేవారేగనుక వుంటే ఆయన ప్రశ్నలు రోజుల తరబడినా వేస్తునే వుంటారు. ఆయన ప్రశ్నలకు ఏదో జవాబులు చెప్తూ అప్పటికి తాత్కాలికంగా తప్పుకుంటూ వుండేవారు ఆస్థాన వుద్యోగులు. కాని వారి జవాబులకు రాజుగారు తృప్తిజెందక మళ్లీ మళ్లీ అవే ప్రశ్నలను అడుగుతూండేవారు.

ఇలాగే కాలం గడుస్తూంది. ఒక రోజున రాజుగారు తన శయ్యామందిరంలో పడుకొని వుండగా తన మనసుకి జవాబులు తట్టని మూడు ప్రశ్నలు తట్టాయి రాజుగారికి. వెంటనే సభ ఏర్పాటుజేసి ఆస్థాన వుద్యోగులను తనకు తట్టిన మూడు ప్రశ్నలూ అడిగారు. కాని ఆస్థాన వుద్యోగులకు వాటికి సమాధానములు దొరకలేదు. అందుచే మంత్రి, ఆస్థానకవులు, శాస్త్రజ్ఞులు మొదలగువారు ఒకరి మొఖాలు ఒకరు చూచుకోసాగారు. ఆ నిశ్శబ్దతకి రాజుగారికి కోపం వచ్చింది. "పలుకరేం? సరియైన సమాధానాలు మీకు తట్టలేదా?" ప్రశ్నించారు రాజుగారు గంభీరంగా. ఏమీ తోచలేదని అందరూ తల లూపారు అడ్డంగా.

ఆ మౌన సమాధానానికి రాజుగారికి చాలా కోపం వచ్చింది. వెంటనే "మీకు గనుక నా యీ మూడు ప్రశ్నలకి వారంరోజుల లోపల సమాధానములు చెప్పకపోతే అందరినీ కఠినంగా శిక్షించుతా. జాగ్రత్తగా ఆలోచించి త్వరగా జవాబులు చెప్పండి." అని అన్నారు రాజుగారు. ఒక్కొక్కరి మొహం తెలతెలబోయింది. వారి మొహాల్లో కత్తివాటుకి నెత్తురు చుక్కలేదు.

రెండో రోజున అందరూ మంత్రిగారి ఇంటిదగ్గర కూర్చుని ఆ మూడు ప్రశ్నల సమాధానములకోసం ఆలోచించసాగారు. ఇంతలో ప్రతివారం యాచనకొచ్చే రామయ్య అలవాటుచొప్పున ఆ వారం, ఆ రోజున మంత్రిగారింటికి యాచనకి వచ్చాడు. అక్కడి దృశ్యాన్ని రామయ్య చూచాడు. ఆ స్థానంలో పనిచేసే పెద్ద పెద్ద వుద్యోగు లందరూ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. ఆ దృశ్యం రామయ్యకి చాలా ఆశ్చర్యమేసింది. మెల్లిగా మంత్రిగారి పక్కకెళ్లి "మంత్రిగారూ! పెద్దలందరూ ఇలా కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్నారే! మీలో ఎవరికైనా శిక్ష పడిందా?"



అసలే ప్రశ్నలకి మంత్రిగారికి విసుగుపుట్టింది. విసుక్కుంటూ "ఏమిటయ్యా నీ గోల, పానకంలో పుడకలా వచ్చావు మా ఆలోచనలను చెడగొట్టటానికి. మా కష్టాలను నీవేమయినా అర్థం చేసుకుంటావా? తీరుస్తావా?" అని అన్నారు.

"ఏమిటండీ అలా అంటారు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు." అన్నాడు రామయ్య వ్యంగ్యంగా.

"ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు. మా పుట్టలోనే వుంది ఓ పెద్దపాము. మా పీకలను పిసుకటానికి సిద్ధంగా."

"ఏమిటీవిశేషం? అసలు విషయమేమిటి?"

రామయ్య వాలకం చూచేటప్పటికి మంత్రిగారికి విసుగుపుట్టింది. 'అసలు విషయం తెలిసినదాకా వీడు జలగలాగా వదలడల్లే వుందనుకొని చెప్ప

డం మొదలెట్టారు మంత్రిగారు.' "నిన్న సమయంకాని సమయంలో రాజుగారిదగ్గరనుంచి అర్జంటుగా రమ్మనమని పిలుపువచ్చింది. వెంటనే అందరంకలసి బయలుదేరి వెళ్లాం. సభకు. అంతకుముందే వచ్చివున్న రాజుగారు మమ్మల్ని చూచి లోప లికి రమ్మనమని ఆహ్వానించి ఆస నాలు చూపించారు. కొంతసేపు నిశ్శబ్దం తాండవించింది మా మధ్య. తరువాత రాజుగారు నిశ్శబ్దతని భంగ పరుస్తూ మమ్మల్ని మూడు ప్రశ్న లడిగారు సమాధానాలు చెప్ప మని......"

"ఏమిటా ప్రశ్నలు-ఆగారెందుకు —చెప్పండి—నాకు తెలుసునేమో ప్రయత్నిస్తా."

రామయ్యమాటలకు మంత్రి గారు మళ్లీ చెప్పడం మొదలెట్టారు. "మొదటి ప్రశ్న: 'నరకానికి, స్వర్గా నికి దూరమెంత?' రెండో ప్రశ్న: 'ఆకాశంలోవుండే నక్షత్రాలెన్ని?' మూడో ప్రశ్న: 'ప్రపంచమంతకీ నడిభాగమేది?' ఇవి రాజుగారు మమ్మల్ని అడిగిన మూడు ప్రశ్నలు. వీటి సమాధానాలు మాకు తోచ లేదు. సమాధానాలు మేము చెప్ప లేకపోయాం. రాజుగారికి కోపం వచ్చింది. 'వారంరోజులలో వీటికి సమాధానములు చెప్పలేకపోయా రంటే మిమ్మల్ని కఠినంగా శిక్షిస్తా' మన్నారు." ఇదీ సంగతి. మాకు దారేమీ తోచక ఇక్కడ కూర్చుని ఆలోచిస్తున్నాము."

మంత్రిగారి మాటలకు రామ య్యకి నవ్వాగలేదు. ఫకాలున నవ్వాడు. ఆ నవ్వుకు మంత్రిగారికి కోపం వచ్చింది. "ఎందుకలా నవ్వు తావు?" కోపంగా అన్నారు మంత్రిగారు.

"మీ పనులకి నవ్వాగింది కాదు. ఇందుకా మీ రిక్కడ కూర్చుని ఆలోచిస్తున్నది." అన్నాడు రామయ్య నవ్వుతూ.

అతని సమాధానానికి మంత్రి గారికి సిగ్గేసింది. "రామయ్యా వీటికి సమాధానాలు నీకు తెలుసా?" ఆశగా అడిగారు మంత్రిగారు.

"ఓ! తెలుసు. వీటికి జవాబులు ఎంత తేలిక. రేపు మీతోపాటు నన్నుగూడా సభకి తీసుకుపొండి. దీంతో రాజుగారికున్న జబ్బుని దెబ్బతో వదిలిస్తా' ఏమనుకున్నారో రామయ్యంటే."

రామయ్యమాటలకి మంత్రిగారి సంతోషానికి పట్టపగ్గాలు లేవు. "ఓసేవ్! అమ్మాయ్. ఇవ్వాళ రామయ్యకి మరి కాసినిబియ్యం ఎక్కువగా ధర్మం వెయ్యి" అని అన్నారు మంత్రిగారు ఆనందం లో. మంత్రిగారి కూతురు వేసిన ధర్మాన్ని తీసుకొని, రామయ్య అందరికి నమస్కరించి వెళ్ళి పోయాడు." రేపీపాటికి మీయింటి దగ్గర సిద్ధంగా వుంటానంటూ.

రాజుగారు విధించే కఠినశిక్ష తప్పించుకుంటున్నామన్న సంతో షంలో అక్కడున్న ఆస్థానవుద్యో గులు సంతోషంగా తమతమ ఇళ్ళకి వెళ్ళిపోయారు.

2

రెండోరోజున రామయ్య చెప్పినసమయానికి మంత్రిగారింటికి వచ్చాడు. తరువాత మంత్రిగారు, రామయ్య, మిగతా ఆస్థాన వుద్యో గులూ కలసి సభకి బయలుదేరారు. వీరందరూ కలిసి సభకి వెళ్లేటప్ప టికి ఇంకా రాజుగారు రాలేదు.



గేయకథా మంజరి

దైవగతి

క్రమలముల వికాసముతో - కన్నుల పండువు జేయుచు
కల దొక కాననమునసుత-జలపూరితమైన మడుగు॥

విరబూచిన జలజమ్ముల-వెలసెను మకరందమ్మను
తనివిదీర గ్రోలుచు ఝు-మ్మనుచుండును తుమ్మెదలట॥

ఒక్కనాటి సాయంతన-మెక్కడిదో భృంగ మొకటి
అక్కొలనం బూచిన యొక - చక్కని కమలమును జేరి॥

అందులోని మకరందము-నాస్వాదించుచునుండగ
అంతలోన కమలాప్తుం-డపరాంబుధిలోన గ్రుంకె॥

భానుడస్తమించగ నా-పద్మమ్మును మూతవడియె
మూతవడిన పద్మములో-నా తుమ్మెద తగులుకొనియె॥

బయలువెడలుటకునై శ్రమ-పడి లాభము లేకనుకొని
పద్మవ్యూహమునందలి-భ్రమరమిట్లు దలపోసెను॥

"రేయి వడిగ నడచునులే-రేపు త్వరగ వచ్చునులే
ఇనుడుదయించుటతో ని-వ్వనజము వికసించునులే"॥

అని యా తుమ్మెద తనమది-నట్లనుకొనుచుండగనే
మదపుటేనుగొక్కటి యా-మడుగు నీరు ద్రాగవచ్చి॥

ఆపద్మపునాళమునే - యవల బెటికి పారవైచె
అకటా! యేమని చెప్పుదు-వికటమైన దైవగతిని॥

("రాత్రిర్గమిష్యతి" అనుశ్లోకం ఆధారంగా)

సముద్రాల లక్ష్మణయ్య

★ మూడు ప్రశ్నలు ★

యథోచితంగా మంత్రిగారు తదితర వుద్యోగులు తమ ఆసనాలమీద కూర్చున్నారు. రామయ్యాని వుచితాసనంమీద కూర్చోబెట్టారు. రామయ్యా తను సభకి వచ్చేటప్పుడు తను కట్టుకొన్న ధోవతికి ఒకమూల ఏదో కట్టుకువచ్చాడు. ఆ మూట గుమ్మడికాయ ప్రమాణంలో వుంది.

ఇంతలో రాజుగారు వచ్చారు. అందరూ సగౌరవంగా లేచి నిలబడ్డారు. రాజుగారు మంత్రిగారిని చూచి చాలా ఆశ్చర్యపోయారు. అప్పుడే మంత్రిగారికి తన మూడు ప్రశ్నలకీ సమాధానములు దొరికాయా అని.

"మంత్రివర్యా మేమిచ్చిన ప్రశ్నలకి ఇంత కొద్దికాలములోనే సమాధానములు దొరికాయా?" అన్నారు రాజుగారు.

"మహారాజా మాదో చిన్న మనవి. మా బదులు మీ ప్రశ్నలకు సమాధానములు ఈయన చెప్పెదరు" అని రామయ్యాని చూపించారు మంత్రిగారు.

"మాకు కావలసినవి సమాధానములే, ఎవ్వరైననూ చెప్పవచ్చు. అయితే చెప్పమనండి. మొదటి ప్రశ్న: 'నరకానికి, స్వర్గానికి మధ్య దూర మెంత?'"

వెంటనే రామయ్యా తన ఆసనం మీదనుండి లేచి, "మహారాజా మీకూ, నాకూ మధ్య ఎంత దూరముందో నరకానికి, స్వర్గానికి అంతే దూరం."

"అదెట్లా, ఆ దూరం తప్పేమో?"

"కాదు మహారాజా, మిమ్మల్ని నరకంక్రింద, నన్ను స్వర్గంక్రింద లెఖ్ఖ కట్టుకొని చేశాను లెఖ్ఖని."

"అదేమిటి నన్నెందుకు నరకంగా పోల్చావు?"

"అవును మహారాజా! మీకు సర్వం తెలుసు, కాని అన్నీ తెలియవు. మీరు చాలా మూర్ఖునిలా అప్పటికి తోచిన ప్రశ్నలనువేసి, ఆస్థానవుద్యోగులను, అడకత్తెరలో పోకలా బాధిస్తున్నారు. కాబట్టి మిమ్మల్ని నరకంక్రింద లెఖ్ఖకట్టా. ఈ రాజ్యంలో ఎవ్వరికీ తెలియని ప్రశ్నలకు నేను సమాధానములు చెప్తున్నాను గనుక నన్ను నేను స్వర్గానికి పోల్చుకున్నాను"

మా కాలేజిలో ఆడవేషం వెయ్యడానికి నేనొక్కణ్ణే అందె వేసిన చెయ్యిని.

నవంబరులో నాటకపోటీ లన్నారు. మా కాలేజితరఫున ఒక నాటకం తీసికెళ్ళాడు మా డైరెక్టరు. (మీకు అతనిపేరు తెలియజేస్తే అతన్ని అవమానించిన ట్లవుతుంది. అందుకని క్షమించండి).అతని కింకా పెళ్ళి కాలేదు.

అందులో నాపాత్ర ఓ అందమైన యువతి, అందాలరాణి, జమీందారు కూతురు. నాటకం పోటీలు జరగడానికి 10 రోజులుందనగా సెప్టెంబరుపరీక్ష ఫలితాలు వచ్చాయి. నేను పాసయాను. అనుకున్నప్రకారం ఏడుకొండల స్వామికి ముడుపు చెల్లించాను. 'నాటకంఅయింతరువాత గుండు చేసుకోకూడదా?' అని చాల కోప్పడ్డాడు మా డైరెక్టరు! ప్రైజుమీద ఆశ వదులుకున్నాడాయన.

నాటకం వెయ్యవలసిన రోజు రానేవచ్చింది. మేకప్ అంతా అయింతరువాత అద్దంలోచూసుకుంటే ఒక అందమయిన అమ్మాయి ప్రత్యక్షమైంది. అద్దంలో ప్రక్కనుంచి నన్ను చూసి నవ్వాడు మా డైరెక్టరు. దగ్గఱకొచ్చి జడలో పువ్వు తురిమాడు. పైట జారిపోకుండా పిన్ను చేశాడు. అదోవిధంగా నవ్వాడు.

వయ్యారంగా తిప్పుకుంటూ స్టేజిమీదకెళ్ళాను నా పాత్ర పోషిస్తూ. ప్రేక్షకులు తికమక పడ్డారు కొద్దిగా. 'ఓరే నీలవేణీ' ఓసీ నాంచారమ్మత్తా! హేమా (యివన్నీ నేను వేసినడ్రామాల్లో నాపేర్లు) అని అరవడం మొదలెట్టారు నన్ను గుర్తించిన నా స్నేహితులు.

రెండుసీన్ లయ్యాయి. లాస్ట్ సీన్‌లో నేను వెళ్ళాలి. యింక టైముంది గనుక చీర మార్చుకున్నా. నీలినైలాన్ చీర కట్టాను యీసారి. కడసీనులో నా (నాటకం) ప్రియుడు నన్నే ప్రేమిస్తున్నాడో, నా ఆస్తినే ప్రేమిస్తున్నాడో అనే కఠిన పరీక్షకు లోనవుతాను. ఆ తరువాత కొన్నిపాత్రలు వచ్చి అతడు నన్నే ప్రేమిస్తున్నాడని నిరూపిస్తాయి. ఆ తరువాత నాటకం సుఖాంతం.

నాపాత్ర ఎప్పుడు వస్తుందోనని సైడ్ కర్టెన్‌దగ్గఱ నిలబడి వున్నా. అందరిదృష్టీ నాటకం మీద కేంద్రీకరించివుండి. అంతలో 'ఏమ్ యిలారా పిల్లా' అన్న మా డైరెక్టరుమాట వినిపించింది. వయ్యారంగా నవ్వు లొలకబోసుకుంటూ వెళ్ళా.'గాజులిలాగే వేసుకునేది' అని నా గాజులు సవరించాడు. అతని చెయ్యి ఎందుకో వణుకుతోంది. ముఖం ఎఱ్ఱబడింది. 'మన కే వస్తుంది సార్ ప్రయిజు, అలా యిదయిపోతాకేం" అన్నాను. ఆయనకు అది వినబడినట్లు లేదు. 'హేమా...నిన్ను...'అనిఏదో చెప్పబోయి తడబడ్డాడు. 'ఇదేం నాటకం కాదులెండి అదిగో పోర్షన్...అరెరె...' అంటూ పరుగుతీశా. డైరెక్టరు నా జడ పట్టుకున్నాడు. ఆయన చేతికి జడ వూడి వచ్చింది. నాప్రియుడు నారాకకు తెగతిరుగుతున్నాడు స్టేజిమీద.నీలినైలాన్ చీరె నెత్తిన కప్పుకుని స్టేజిమీదకు వచ్చా. నాప్రియుడు నీరైపోయాడు. 'ఏం అలా చూస్తావ్? చంద్రం. నేను నీ హేమను. ప్రేయసిని, నీప్రాణాన్ని...' అని యింకా ఏదేదో సొంత డైలాగులు సాధ్యమయినంతవరకు లాగించా. 'ఛీ...ఇంత నీచురాలవనుకోలేదు. మేకప్పులతో ఎంతమందిని మోసగించావ్?' అని యింకా అతనికి వచ్చిన డైలాగులు అతను చెప్పి సర్రుమని దూసుకుపోయాడు కర్టెన్ లోకి.

నేను అలాంటి పని ఎందుకు చేశానని అడిగారు అందరూ ఒక్క డైరక్టరుతప్ప. నాకు స్త్రీపాత్రవేసి ఫస్టు ప్రయిజులు వచ్చాయన్న గర్వం అన్నారు అందరూ. కాని, నిజం ఆ దేముడికెరుక, నాకెరుక, మా డైరెక్టరుగారి కెరుక, చెప్పాను గనుక మీకెరుక. ★

అన్నాడు రామయ్య రాజుగారి వంకచూస్తూ.

రామయ్యమాటలు వింటుంటే ఆ ప్రశ్నకి జవాబు తెలిసే నవిపించింది. "ఇది నా రెండో ప్రశ్న: 'ఆకాశంలో వుండేనక్షత్రాలెన్ని'?" అన్నారు రాజుగారు గంభీరంగా.

"ఇన్ని" అని రామయ్య తను తెచ్చిన మూట విప్పి అక్కడ గుమ్మరించాడు. అదేమిటని రాజుగారు ఆశ్చర్యంగా చూశారు. రామయ్య క్రింద గుమ్మరించింది

మూడు ప్రశ్నలు

ఇసుక.

"అదేమిటి ? సంఖ్య చెప్పకుండా ఇసుకతీసుకువచ్చి ఇక్కడ గుమ్మరించి 'ఇన్ని' అంటున్నావు ?"

"అవును మహారాజా ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో ఎవ్వరు చెప్పగలరు. అట్లాగే ఈ ఇసుకలో ఎన్ని రేణువు లున్నాయో ఎవరు లెక్క చెప్పగలరు. కాబట్టి, ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో ఈ ఇసుకలో గూడా అన్నే రేణువులు వున్నాయని నా నమ్మకం." అన్నాడు రామయ్య. దానికేమనాలో రాజుగారికి తోచలేదు.

ఇక మిగిలింది మూడో ప్రశ్న. రాజుగారు రామయ్యవంక తిరిగి. "ఇది నా మూడో ప్రశ్న, 'ప్రపంచము కంతకీ నడిమిభాగ మేది'?"

రామయ్య ఆ ప్రశ్నకి కొంచెము సేపు ఆలోచించి "మహారాజా ఈ మూడో ప్రశ్నకి జవాబు రేపు సెలవిస్తా. నేను చెప్పినట్లుగా మీరు నావెంబడి రావాలి, ఆ నడిమి భాగాన్ని చూడటానికి". దానికి రాజుగారు సరేనన్నారు. అంతటితో సభముగిసింది. మంత్రిగారు మొదలగువారు రామయ్య తెలివికి మెచ్చుకొన్నారు.

3

ఆరోజు సాయంత్రము రామయ్య ఒక గడను తీసుకొని ఆపట్టణానికి రెండు క్రోసులదూరంలో వున్న ఒక ఇసుకదిబ్బమీద పాతి వచ్చాడు.

రెండోరోజు పదిన్నర కల్లా రామయ్య రాజుగారిదగ్గరకు వచ్చి "మహారాజా నా వెంబడి రండి, ప్రపంచపు నడిమిభాగాన్ని చూపుతాను." అని అన్నాడు. వెంటనే రాజుగారు బయలుదేరారు. ఆయన వెంబడి మంత్రి మొదలగువారు తప్ప ఇంకెవరూ బయలుదేరలేదు.

రామయ్య రాజుగారిని తీసుకుని పట్టణం చివరికి వెళ్ళాడు. అక్కడ నుంచిపొలములలోనడిపించసాగాడు. అంతకంతకూ రాజుగారు నడవలేక పోతున్నారు. అందులో అది మిట్టమధ్యాహ్నము. మంచి ఎండాకాలం. చివరి కెలాగో ఆ ఇసుకదిబ్బదగ్గరకు వచ్చేసరికి రాజుగారికి తలప్రాణం తోకకు వచ్చింది. రామయ్య అంతటితో వదలక ఆ మాటా ఈమాటా చెప్తూ ఆ ఇసుకలో ఆదిబ్బచుట్టూ ఒక ప్రదక్షిణం చేయించాడు. తరువాత కొంత సేపటికి మెల్లగా తను పాతిన గడ దగ్గరకు తీసుకువెళ్లి. "ఇదే మహారాజా ప్రపంచము కంతకీ నడిమి భాగం."

"అయితే మనపట్టణానికి చాలా దగ్గరలోనే వున్నదన్నమాట," అన్నారు రాజుగారు ఎగరొప్పుతూ.


"అవును మహారాజా మన రాజధానికి చాలా దగ్గరలోనే వుంది." అన్నాడు రామయ్య వ్యంగంగా.

ఆ ఎత్తిపొడుపు రాజుగారికి అర్థమయింది. చాలాకోపం వచ్చిందాయనకు. ఒక బీదవాడు తన్నా ఎత్తిపొడిచేది. కాని వెంటనే తను వేసిన అర్థంపర్థంలేని ప్రశ్నలు గుర్తుకు వచ్చేటప్పటికి ఆయనకి సిగ్గేసింది.

ఎండ అంతకంతకూ తీవ్రం కావడంచేత రాజుగారు అక్కడ నిలబడలేక రాజధానికి బయలుదేరారు.

ఆ సంఘటన జరిగిన దగ్గరనుంచి రాజుగారు అటువంటి ప్రశ్నలు వేయడం మానుకున్నారు.

రామయ్య తన ప్రాణాలను కాపాడాడు కాబట్టి ఆస్థానవుద్యోగులందరూ రామయ్యకి తమకి తోచిన బహుమతులిచ్చి గౌరవించారు. అంతటితో రామయ్య బీదరికం పోయింది. ★



బొమ్మరిల్లు. ఫోటో : వి. కేశవశర్మ.

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

27-1-1960 బుధవారం మొదలు

2-2-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

గౌరవంతోపాటు కార్యభారం కూడా పెరుగుతుంది. ఎప్పటికప్పుడు లేదని అనుకుంటు విశేషంగా ధనవ్యయం చేస్తూ ఉంటారు. ఆప్తమిత్రులతో సమావేశం జరుగుతుంది. అనవసరమైన బాధ్యతలనుంచి తప్పుకుందామని అనుకుంటారు. కాని అది సులభంగా జరిగేపని కాదని నిదానంగా తెలుస్తుంది. కుటుంబంలో ప్రశాంతమైన వాతావరణం కనుపిస్తుంది. కాని సాధారణ అనారోగ్యాలు వస్తూపోతూ ఉంటవి. మీరు ఎవరి సహాయం నిమిత్తం ఎదురు చూస్తూ ఉంటారో వారివల్ల ఉపయోగం ఉండదనే విషయం చల్లగా తెలుస్తుంది. ఎంతో ప్రేమతో వాడుకుందామని కొన్న వస్తువులు ఈ సమయంలో నిరుపయోగం అయ్యేసూచన లున్నవి. ముఖ్యంగా ధనాదాయం బాగుంటుంది. ఆధ్యాత్మిక విషయాలయందు ఆసక్తి కలుగుతుంది. బంధుమిత్రులవద్దనుంచి ఎదురుచూస్తున్న వార్తలు నిదానంగా చేరుతవి. 30, 31లలో ధనలాభం, అధికారులతో స్నేహం.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా కనుపించవు. శ్రమకు తగినంత ఉపయోగం ఉండదు. స్నేహితులు తమలో తాము కలహించుకుంటు మిమ్ములను నిరాదరణగా చూడటం జరుగుతుంది. ప్రయాణాలుచేయవలసిన సూచనలున్నవి. వారం ఆరంభంలో ధనాదాయం బాగుంటుంది. ముఖ్యంగా వృత్తిలో స్థిమితమైనకాలం, ఇంతకుముందు కలుగుతూ ఉండే భయము, సందేహాలు తొలగిపోయి నిర్ణయం ప్రకారం పనులు జరుపుకోగలుగుతారు. అనారోగ్యం చేయదు. కాని మొత్తం మీద అసౌఖ్యంగానే ఉంటూ ఉంటారు. మిమ్ములను నమ్మించి కార్యరంగంలోదింపి తమాషా చూస్తూ ఉండే మనుష్యులు ఈ సమయంలో తటస్థపడతారు. సౌఖ్యమైనంత వరకు యుక్తిగా తప్పుకుంటు కలహ ప్రసంగాలు రాకుండా చూచుకోనండి. అకస్మాత్తుగా దెబ్బతగలటంవల్లగాని, జంతువుల వల్లగాని బాధకలుగవచ్చు. 28, 29 లలో నిరుత్సాహకరవార్తలు అధికశ్రమ, కుటుంబంలో అభిప్రాయభేదాలు.

మిధునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఒకసారి చేసిన పనినే తిరిగి తిరిగి చేయవలసి రావటంవల్ల మనస్సుకు సంతృప్తి, సంతోషము కనుపించవు. దానికి తోడు దేహంలో ఉష్ణసంబంధమైన బాధలు కలగటంవల్ల పనులయందు విరక్తి కలుగుతూ ఉంటుంది. డబ్బుకోసం మధ్య మధ్య కొంత ఇబ్బంది కనుపిస్తున్నా వెంట వెంటనే పుష్కలంగా చేతికి వస్తుంది. బంధుమిత్రుల శుభకార్యాలలో పాల్గొంటారు. దైవిక విషయాలయందు ఆసక్తి, పెద్దలతో మైత్రి లభిస్తవి. మీరు తప్పకుండా చేదామనుకున్న పనులు మధ్యలో ఆగిపోవటం, అసలు చేయటానికి అవకాశం లేదనుకున్న పనులు బహుసులభంగా జరగటం ఈ వారంలోని ముఖ్య విశేషం. అధికారులతో అభిప్రాయభేదాలు వస్తవి. అయితే అందువల్ల మొదట కొంత బాధ కనుపించినా చివరకు కార్య సాఫల్యం అవుతుంది. సాంఘిక కార్యాలలో మీ బాధ్యతలను చక్కగా నిర్వహించుకోగలుగుతారు. 27, 28 తేదులలో ఆందోళన, సంచారము, విలువగల వస్తునష్టము.

గ్రహస్థితి
కన్యలో రాహువు; ధనుస్సులో కుజ గురు శుక్ర శనులు; మకరంలో సూర్య బుధులు; మీనంలో కేతువు; ధనుర్మకర కుంభ మీనాలలో చంద్రుడు.

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

తలచినపని తలచినట్లు జరుగుతూ ఉండటంవల్ల మీ శ్రమ శ్రమగా తోచదు. ఇతరులతో కలిసి చేయుపనులలో పేచీలు రాగల అవకాశాలున్నవి. అయినా మొత్తం మీద సర్దుకుని పోగలుగుతారు. కార్యభారం అధికంకావటంవల్ల పొరపాట్లు చేసి సర్దుకుంటు ఉంటారు. ధనసంబంధమైన సర్దుబాట్లలో శ్రమపడి సమర్థించుకోవలసి వస్తుంది. శ్రమ పడకుండా ధనం లభించవలెనని లాటరీవంటి వాటిలో ప్రవేశించటంవల్ల ధననష్టం అయ్యే సూచనలున్నవి. విలువగల నగలు, వస్త్రాలు మొదలయినవి కొంటారు. క్రొత్త మనుష్యులతో చేరి చేయు వ్యాపారం వంటి పనులలో అనుకూలత, ఆదాయము బాగుంటవి, సేవకులవల్ల కార్యసిద్ధి ఉంటుంది. వ్యవహారరంగంలో కొద్దిగా నిదానము, అసంతృప్తి గోచరిస్తవి. అయితే అందువల్ల మనస్సుకు ఎంతమాత్రం విచారం కలుగవలసిన పని ఉండదు. 1, 2 తేదులలో పుణ్యకార్యాలు, భాగ్యాభివృద్ధి.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1వ పాదం,)

మీ పనులు మీరు నెరవేర్చుకొనే అవకాశం లేకపోయినా ఇతరులకు సహాయం చేయవలసిన అవసరం కలుగుతూ ఉంటుంది. మీ మనస్సులో ఒక కార్యం తలపెట్టగానే అందుకు ప్రతిబంధకం ప్రత్యక్షం అవుతూ ఉంటుంది. ఆదాయాన్ని మించిన ఖర్చులు చేయవలసి వస్తుంది. మిత్రులు సలహాలు ఒకదానికొకటి విరుద్ధంగా ఉండటంవల్ల మీ ఉత్సాహం చల్లబడిపోతుంది. కుటుంబంలో అందరిని ఒక మార్గంలో నడిపించటం శ్రమకరంగా తోస్తుంది. రాజకీయాలలో మీ అంతస్తును కాపాడుకో గలుగుతారు. అనేక రకాలు మనుష్యుల స్నేహం, క్రొత్త క్రొత్త అనుభవాలు కలుగుతవి. స్వకీయ వృత్తి వ్యాపారాలలో శ్రమ కనిపిస్తుంది. కాని అవతలి వారిని సంతృప్తిపరచలేక పోతారు. వ్యవహార విషయాలలో మీ బుద్ధిబలంవల్ల చిక్కులను గ్రహించి తప్పుకో గలుగుతారు. 30 31 లలో వినోదాలకై ఖర్చులు, ఇతరులవల్ల వంచన.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

విశ్రాంతిగా, సుఖంగా ఉందామనుకుంటు అనవసరమైన కార్యకలాపాలు పైన పెట్టుకుంటారు. బంధువులవద్దనుంచి అసంతృప్తికరమైన వార్తలు తెలుస్తవి. ధన విషయంలో ఇంతకుముందు ఉంటున్న చిక్కులు తొలగిపోతవి. శుభపుణ్యకార్యాలు జయప్రదంగా నిర్వహించగలుగుతారు. పదిమందిలో మీ పేరుప్రతిష్ఠలు పెరగటమేకాక అన్ని విధాలా ప్రయోజనం పొందగలుగుతారు. మనస్సు చురుకుగా పని చేయగల సమయం. సకాలంలో మీ బాధ్యతలను నెరవేర్చుకుని సక్రమమైన ఫలితం


సొగసైన రూపము
"'హేజ్‌లైన్' స్నో" ప్రతి రోజూ వాడుచుండుటవల్ల
మీ చర్మము అతి మృదువుగాను, అతి నునుపుగాను అత్యంత
సొగసుగాను వుండును. చర్మరంధ్రములలోకి చొచ్చుకుపోయే
దీని శక్తి దీనిని చర్మసౌందర్యమును కలిగించుటకు దివ్యమైనట్టిదిగా
పౌడర్‌కు ఆధారమైనట్టిదిగా చేసినది. చోర-నిరోధక
ప్యాకింగ్ అసలైన సరుకును సమకూర్చుచున్నది.
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బరోస్ వెల్కమ్ ఉత్పత్తి
HAZELINE SNOW

★ రాశిఫలాలు ★

పొంద గలుగుతారు. అయితే మన్య మన్య ఇతరుల మాటలను నమ్మి ఆత్మీయులతో విరుద్ధంగా ప్రవర్తించగల సూచన లున్నవి. అధికారుల మూలంగా తాత్కాలికంగా ఉపయోగం ఉంటుందనుకో వద్దు, మొత్తం మీద ఈ వారంలో ప్రతివిషయంలోను మొదట ఆందోళన అనుమానాలు వస్తూ ఉంటవి. అయితే పర్యవసానంలో అనుకూలం కనుపిస్తుంటుంది. 1,2 తేదీలలో అకస్మాద్ధనలాభం, శుభ కార్యసిద్ధి, ప్రయాణ సూచనలు.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారం సంఘంలో పేరు ప్రతిష్ఠలు బాగా పెరుగుతవి. మనస్సులో యోచించిన కార్యం సకాలంలో ఆచరణలోకి తీసుకుని రాగల అవకాశాలు కనుపిస్తవి. ముఖ్యంగా మిమ్ములనుగురించి అనవసరంగా జరుగుతున్న దుష్ప్రచారం తగ్గిపోయి మనశ్శాంతి లభిస్తుంది. వ్యవహారరంగంలో అనుకూలమైన సమయం. వృత్తి, ఉద్యోగాలలో శ్రోత్రియ మనుష్యులవల్ల సహాయం లభిస్తుంది ధనాదాయం విశేషంగా పెరగకపోయినా సుఖము. మానసిక మైన సంతృప్తి బాగుంటవి. మీ ఆరోగ్యం కుటుంబంలోని వారి ఆరోగ్యముకూడా సంతృప్తికరంగా ఉంటుంది. వారం రెండవభాగంలో కార్యభారం అధికం కావటంవల్ల యోచనాశక్తి తగ్గే అవకాశాలున్నవి. విసుగుదల, పొరపాట్లు చేయటం మొదలయినవి కనుపిస్తవి. 30, 31 తేదీలలో పిల్లలవల్ల ఆనందం. సంఘంలో గౌరవం, ధనప్రాప్తి.

వృశ్చికం:

(విశాఖ4 వపాదం, అనూరాధ, జ్యేష్ఠ).

దాదాపుగా అన్నివిషయాలలోనూ సంతృప్తికరమైన సమయం, సాటివారివల్ల ఆదరాభిమానాలు. కార్యరంగంలో సహాయము లభిస్తవి. అనుకున్నపని నిరాటంకంగా నెరవేర్చుకోగల సమయం. ధనవ్యయం విశేషంగా చేస్తారు. దేహసౌఖ్యం బాగుంటుంది. పశ్చిమ దిక్కునుంచి సంతోష వార్తలు తెలుస్తవి. మిత్రులకు సహాయం చేయవలసిన బాధ్యతలు పైనవేసుకుని కొంత శ్రమపడవలసివస్తుంది కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి పండితులలో స్నేహం శ్రోత్రవిషయాలు తెలుసుకోగల అవకాశము లభిస్తవి. ఈ వారంలో కొన్ని సమయాలలో ఇతరుల మనస్సును బాధించే ప్రసంగాలు తలవని తలంపుగా జరుగవచ్చు. జాగ్రత్తగా ఉండటం మంచిది. సంఘ కార్యాలలో విశేషంగా జోక్యం కలిగించుకోవలసి వస్తుంది. కాని ప్రయోజనం తక్కువ. 1, 2 తేదులలో వృత్తిలో అభివృద్ధి, బంధుమిత్రులరాక, కోర్టుకచేరీలలో అనుకూలత.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఇతరులమీద ఆధారపడవలసిన అవసరం క్రమంగా తగ్గిపోతుంది. శ్రమను సహించి మనోనిబ్బరంతో పనిచేసి మీ హోదాను నిలబెట్టుకుంటారు. ఆరోగ్యం సరిగా ఉండదు. కాని అందువల్ల మీ వృత్తి వ్యాపకాలకు అంతరాయం కలుగదు. అధికారులవల్ల అనుకూలమైనకాలం. చాలా సందర్భాలలో ఎవరితో కఠినంగా మాట్లాడతారో వారివల్లనే అనుకూలం పొందుతువుంటారు. తొందరపడి ఖర్చులు పెంచుకోనటంవల్ల వారం చివరలో శ్రమపడవలసివస్తుంది. పుణ్యస్థలాలకు ప్రయాణం చేయగల అవకాశాలున్నవి. తలవని తలంపుగా మీ మీద అపవాదు వస్తుంది. కాని వెంటనే సర్దుబాటు అవుతుంది. విలువగల వస్తువులుగాని, డబ్బుగాని అకస్మాత్తుగా పోయే అవకాశాలున్నవి. 29, 30 లలో శుభసంతోష కాలక్షేపం, మిత్రులవల్ల కార్యసిద్ధి సన్మానం.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

కావలసిన హంగులన్నీ యథార్థంగా కనుపిస్తుంటవి. కాని ఎప్పటికప్పుడు అనుభవించటానికి మాత్రం అవకాశం ఉండదు. మీతో ఎవరైనా ఆదరంతో మాట్లాడితే వెంటనే ఒక బాధ్యతకూడా పైన పడుతుందనే విషయం గుర్తుంచుకోనటం అవసరం. ఇతరులసౌఖ్యం నిమిత్తం బయటివారికి సహాయంచేయటం నిమిత్తం శ్రమపడతారు. కాని అవతలి వారివల్ల ఆదరణ పొందలేకపోతారు. ఆదాయం లోగడకన్నా బాగుంటుంది. కాని, ఖర్చులుకూడా అమితంగా కనుపిస్తవి. దూరమందున్న మిత్రులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. మీకు డబ్బు రావలసిన చోట నిష్ఠురాలు రాకుండా జాగ్రత్తపడండి. ప్రస్తుతం మీ ఆలోచనలు, మీ సలహాలు ఇతరులకు బాగా ఉపయోగపడతవి. 27, 28 లలో అధిక శ్రమ, డబ్బుచిక్కు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా,

సాహసంతో కూడిన సమయం. అకస్మాత్తుగా మార్పులు కనుపిస్తుంటవి. అందువల్ల ముందుముందు సంఘంలో స్థానం నిలబెట్టుకోగల అవకాశాలు లభిస్తవి. తాత్కాలికంగా స్నేహితులవద్ద నిష్ఠురాలు వస్తవి. వృత్తిలో అనుకూలమైనకాలం. ప్రతివారూ మీ కార్యక్రమాలలో శ్రద్ధగా పనిచేయటంవల్ల గౌరవము, ధనలాభము, సుఖము పొందగలుగుతారు. ఇంతకుముందు వుంటున్న పోటీలు, మనస్పర్ధలు క్రమంగా తగ్గిపోతవి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది. చిన్న చిన్న విషయాలలోకూడా పట్టుదలలు ప్రధానం కావటంవల్ల కొన్ని పనులు నిలుపుకోవలసివస్తుంది. వాతప్రకోపంవల్ల అనారోగ్యసూచనలు కనిపించి నివర్తికాగలవు. నౌకర్లు మొదలయినవారితో కలహాలువస్తవి. 31, 1, 2 లలో వ్యవహారవిషయాలలో అనుకూలత, ఖర్చులుఅధికం, వృత్తిలో ప్రోత్సాహకరమైన మార్పులు.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఒక్కవిషయంలో కూడా అసంతృప్తికి అవకాశంలేని సమయం. సమస్తులైనమిత్రులు మీ కార్యభారాన్ని పైనవేసుకుని మిమ్ములను గౌరవిస్తారు. ఇతరులవద్దనుంచి రావలసినధనం వస్తుంది. సాధారణంగా మీరు తలచుకున్న ప్రతిపనీ సులభంగా చేసుకోగలుగుతారు. కుటుంబంలోనివారు మీమాటను ఆదరణతో అనుసరిస్తారు. మీవృత్తి వ్యాపారాలలో అభివృద్ధి కనిపిస్తుంది. వ్యవహారవిషయాలలో ప్రతికూలం వుండదుకాని పని శీఘ్రంగా జరిగే అవకాశాలులేవు. సహనం లేని మనుష్యులు ముందు హాస్యప్రసంగాలతో ఆరంభంచేసి కలహప్రసంగాలకు దించటానికి ప్రయత్నిస్తారు. వారాంతంలో దైవకార్యాలలో పాల్గొంటారు. దూరపుప్రయాణాలు చేయవలసిరావచ్చు. 28, 29 లలో మానసిక ఆందోళన, ఇష్టవస్తుప్రాప్తి. ★

మహిళాలోకం

ఉమ్మడి వ్యవహారాలు

సీత

సాధారణంగా, మరీ పల్లెటూళ్ళు కాకుండా, పట్టణాలలోని యిళ్ళకు, వుమ్మడిదొడ్లు వుండడం సహజం. ఒక పెద్ద యింట్లో 2,3 లేక నాలుగు కుటుంబాల దాకా వుంటారు. ఒక్కొక్కరికి 2 లేక 3 గదుల వాటాలు వుంటాయి. కాని నీళ్ళ గదులు, పాకీదొడ్లు, పెరట్లో అందరూ కలిపి వాడుకునేట్లు వుమ్మడిగా వుంటాయి. (మధ్య కుటుంబీకులను దృష్టిలో పెట్టుకుని చేసిన వ్యాసం (వ్రాస్తున్నను) ఎవరి యిల్లు వారు శుభ్రంగా వుంచుకోవడం సహజం. కాని వచ్చిన చిక్కల్లా యీ వుమ్మడివాటికే. మాదికాదంటే మాదికాదని ఎవరిమట్టుకు వాళ్ళు తమతమ పనులయ్యాక తప్పించుకు పోతారు. చివరికి ఆ వుమ్మడిదొడ్లు చూడడానికి చాలా అసహ్యంగానూ, నీళ్ళగదులు లోతే పాచిపట్టి జారిపోడానికి వీలుగా కూడా వుంటాయి. కాలుజారి మనమే పడతాం. అందువల్ల ఎవరైతేనేం, కొత్త మనమే శుభ్రంచేద్దాం అనిమాత్రం ఆ 2,3 కుటుంబాలలోని వ్యక్తు లెవరూ అనుకోరు. పైగా చెత్త చెదారం కూడా పోసి యితరులకు కష్టం కలిగిస్తారు. పోనీ ఎవరిమట్టుకు వాళ్ళు, వాళ్ళవాళ్ళపనులు అయాక ఓ చాల్చేడు నీళ్ళుపోస్తే ఇతరులు వెంటనే వాడుకునేందుకు శుభ్రంగా వుంటుందిగా. అద్బే అంత పనిచెయ్యడమే! ఇంక ఆడవాళ్ళు తలంటిపోసుకుంటే చిక్కులు. కుంకుడుకాయ పిప్పి, లేక సీకాయిముద్ద అన్నీ అలాగే పడివుంటాయి. కనీసం మనంపోసిన చెత్త మనం ఎత్తేస్తే బాగుంటుంది. ఇంక వుమ్మడి వరండాలుగానీ, మెట్లుగాని వుంటే, అవి జన్మానికి శుభ్రపడవు. దుమ్మూ, ధూళి అలా పేరుకుంటూ వుంటాయి. ఏ అమ్మైనా కొత్త శ్రద్ధచూపించి ఓరోజు తుడిస్తే, ఇంక ఆ అమ్మే రోజూ తుడవాలి. లేకపోతే మళ్లీ ఆ దుమ్ము అలాగేవుంటుంది. తక్కినవాళ్లంతా 'అవిడే తుడుస్తుందిలే మనకెందుకు' అని వదిలేస్తారు. ఇలాంటివి ఎక్కడో, నూటికి ఒకటి వుంటుంది, అందరినీ అనడం బాగులేదని మీరంతా అనవచ్చు. అదీ నిజమే. మంచివాళ్ళు లేకపోలేదు. కాని పట్టణాలలో సాధారణంగా జరిగే సంఘటనలు యిలాంటివే. నేను స్వయంగా యిలాంటివి చాలా చూశాను. చూడ్డమేమిటి స్వయంగా అనుభవించాను. నా అనుభవాలు కొన్ని క్రిందరాస్తాను. నాకు అతిశయం అనుకోకుండా, చదవండి.

మేం పూర్వం వుండే యింట్లో రెండు వాటాల వాళ్ళకు ఒకటే నీళ్ళగది పాకీదొడ్డి కొంచెం వరండాలాటిది (బొగ్గులు మొదలయినవి పెట్టుకోడానికి) వుండేవి. మేం స్టౌల మీద వండుకోవడంతో, అసలు బొగ్గులు కొనేవాళ్ళమే కాదు. నీళ్ళ దగ్గర నుంచీ స్టౌమీదే కాచుకునేవాళ్ళం. కిరసనాయిలు డబ్బా ఒక్కటీ యింట్లోనే పెట్టుకునేవాళ్ళం. ఇంకవరండాలో, పాత డబ్బాలు సీసాలు వుంటే ఓమూల పడేసేవాళ్ళం. మా పనన్నీ పొద్దున్న 9 గంటలకే అయిపోయేవి. పెరటి తలుపు వేసేస్తే, పక్కవాళ్ళతో సంబంధమే వుండేదికాదు. కాని యింక చూసుకోండి మా పక్కవాళ్ల సంగతి. వాళ్ళకు బాయిలర్ వుండేది. బొగ్గులకుంపటి స్టౌ, రెండూ వాడేవారు. అంటే బొగ్గుల బస్తా, కిరసనాయిలు డబ్బా బాయిలర్ లో వేసే కర్రలతో ఆవరండా అంతా నింపేసేవారు. ఇంకో వాటావాళ్ళకి కూడా యిందులో భాగం వుందనే జ్ఞానం కూడా వాళ్లకుండేదికాదు. మేం ఎక్కడికక్కడే సర్దుకుపోయేవాళ్లం. ఆవరండా ఎప్పుడూ ఆమె తుడిచేదికాదు. మా కాళ్ళకే దుమ్ము అంటుకుంటుందని నేనే రోజూ తుడిచేదాన్ని. ఇక నీళ్ళగది వ్యవహారం చూద్దాం. వాళ్ళ బాయిలర్ నీళ్ళగదిలోనే వుండేది. బొగ్గు, కర్ర బాయిలర్ లో వేస్తే కింద నుసి పడుతుందికదా. కింద పళ్ళెంలాంటిది ఏమీ పెట్టేవారుకాదు. ఆర్పినప్పుడు, బుగ్గికిందపడి చాలా అసహ్యంగావుండి ఒక్కొక్కప్పుడు నీళ్లు పోయే తూముకు కూడా అడ్డం పడి నీళ్ళు నిల్చిపోయి, బాత్ రూమంతా నీళ్ళమయం అయిపోయేది. స్నానంచేద్దామంటే, ఒకవైపు బొగ్గునుసితో చాలా అసహ్యంగా వుండేది. ఆఖరికి విసుగెత్తి (చెప్పి కూడా చూసి) మేమే, ఒక పత్తుగిన్నె పడేశాం. ఆమెకు నుసి ఎత్తడానికే బద్ధకమైతే యింక నీళ్ళగదేం శుభ్రం చేస్తుంది? అందుకని ఆ భారం నామీద పడేది. ఈ వూళ్ళో దొడ్లు కూపాలలా వుంటాయి (Flushout). అందువల్ల కళ్ళు లోపలే వుంటాయి. ఆనీళ్లు వదలడానికికూడా వాళ్ళకు బద్ధకమే. అంత శుభ్రంలేని మనుషులుకూడా వుంటారా అని చాలా ఆశ్చర్యం వేసేది. వారానికి ఒకసారి దొడ్డి కడిగే మనిషి వచ్చేది. పావలా యిస్తే కడిగేది. మొదట్లో ఒకటి రెండు నెలలు మేమే కడిగించేవాళ్ళం. ఇవన్నీ చూస్తూ వూరుకునేవారు. ఆఖరికి మేమే ఓరోజున వాళ్ళనుకూడా సగం ఖర్చు పెట్టుకోమని అడిగాం. ఒక నెల యిచ్చి తరవాత మానేశారు. ఆ యిచ్చిన నెల కూడా, నచ్చే ప్రధానంలాగా, కడిగించేప్పుడు దగ్గరైనా వుండేవారు కాదు. దగ్గరుండకపోతే బాగా కడగదని, నేనే దగ్గరుండి కడిగించేదాన్ని. ఓరోజు మేం భోజనాలుచేస్తుండగా కడిగే మనిషి వస్తే, తక్కొమెను కొత్త నిలుచో [illegible]

సరళ సలహా...

మితం మన మతం కావాలని నేనన్న మాట తనకు నచ్చిందంటూ పాలకొల్లునుంచి ఒక సోదరి వ్రాశారు.

భగవంతుడికికూడా మతం ఉందనీ బహుశా అది 'మితం' అయివుంటుందనీ నా నమ్మకం. మనం అనంతమనుకునే వాటి కన్నిటికీ పరిశీలించిచూస్తే 'మితం' ఉండనే ఉంది.

అయితే కాలానికి లేదంటారు అంతా. మర్త్య జీవిత కాలానికి ఉంది మితం. ఎక్కడి కక్కడికి 'మితం'గా పరిమితం చేసుకుంటేనే అనంతమైన కాలాన్ని మానవుడు అనుభూతికి మేళవించుకోవచ్చు. అలా చేసుకుని అనుభవించడమే చక్కని జీవిత విధానం.

దాంపత్య జీవితానికి స్త్రీ పురుషుల అలవాట్ల సమన్వయం ముఖ్యం. ముఖ్యమే అయినా ఇది ప్రధాన కారణం కాదని ఇటీవల జరిగిన పరిశోధనలలో తేలినది. ఒకే మనిషి ఒక్కొక్కప్పుడు అందంగా కనిపించవచ్చు. ఇంకొకసారి వికృతంగా కనిపించవచ్చు. ఒకరికి వికృతంగా కనిపించిన ఒక మనిషి ఇంకొక మనిషికి సరిగ్గా అదే సమయంలో అందంగా కనిపించవచ్చు. ఈ అనుభవాలను బట్టి అందం అనేది వ్యక్తుల అభిలాషలను బట్టి మారుతూ ఉంటుందని మామూలుగా అనుకొంటూంటాము. చాలా వరకూ ఇది నిజంకూడా.

అంతమాత్రాన అచ్చంగా అందంగా పుట్టేవాళ్ళూ, వికృతిరూపులుగా జన్మించేవాళ్ళూ అనే తెగలేమీ లేవని ఇప్పటి పరిశోధనలవల్ల విశదమవుతోంది. అంతేకాదు. అందమనేది అంత అవ్యక్తంగా, అనిశ్చితంగా ఉండే భావన కాదని కూడా ఈ పరిశోధనలలో తేలినది. అందరూ కాకపోయినా చాలామంది ఆమోదించే అందమనేదీ దాంపత్య జీవితంలోని స్త్రీ పురుషులకు అవసరం. అభిలాష, ఆసక్తి, అనురక్తి, ఆకర్షణలకు అతీతంగా శరీరావయవాలలో కనిపించే అందం ఉంటుంది ఈ అందం కారణంగానే ఆకర్షణ, అభిలాష, ఆసక్తి అనురక్తి యేర్పడుతయ్.

దాంపత్యం

దాంపత్య జీవితం అనేదొక కుదిబండయా అనే సమస్య ప్రాతిపదికగా ఈ పరిశోధనలు జరిగినయ్. ఇరవై సంవత్సరాలుగా, దాంపత్య జీవితంలో ఉన్నవారితో ప్రారంభించి ముప్ఫయి నలభై సంవత్సరాల దాంపత్య జీవితానుభవం గల వారి అలవాట్లనూ, అభిప్రాయాలనూ, శరీరావయవాల తీరునూ ఈ పరిశోధనలలో పరిశీలించారు.

సంవరత్ర సుఖజీవనం

అనాకారిగా భర్తచేత తిరస్కరింపబడిన స్త్రీని వలచిన రసికులున్నారు. వికృతాకారమని భార్యచేత నిరసింపబడిన పురుషుణ్ని వలచి, వలపించుకొంటున్న స్త్రీలున్నారు. ఇంతవరకూ మన స్త్రీ శాస్త్రవేత్తలు ఆయా పురుషుల అభిప్రాయాలకూ, అలవాట్లకూ పొందిక కుదరకపోవడమే దానికి కారణమని చెబుతూవచ్చారు. అంతకు పూర్వం ముక్కూ ముఖం ఎరగని యువతీ యువకులు ఒక శుభోదయాన వివాహమాడే సంప్రదాయం అమలులోఉన్న దేశాలలో మాత్రమే కాక, కొంతకాలం పరిచయమూ,

వి. సీతారామమ్మ

ఇంకా కొంతకాలం స్నేహం అయిన తరువాతనే వివాహమాడే సంప్రదాయాలు అమలులో ఉన్న దేశాలలో కూడా పెండ్లి అనేది కుదిబండగానే తయారవుతోంది. కొత్తలో కాక ఇద్దరు ముగ్గురు పిల్లలు పుటిన తరువాత ఎందుకొచ్చిన లంపటంరా ఇది బాబూ అనిపిస్తోంది దీనికి ఆర్థిక కారణాలు ఉండనే ఉన్నయ్. అయితే చేసుకున్న స్త్రీని సుఖపెట్టేందుకు లేనిడబ్బు ఇంకొక స్త్రీని పొందేందుకు ఎక్కడినుంచి వస్తుంది? అదో సంతృప్తి అనేదృష్టితో డబ్బు వెచ్చిస్తారనే వాదన ఉన్నది. మరి అసంతృప్తి నిజంగా పోయిని ఇస్తోందా లేదనే ఈ పరిశోధనలలో తేలినది.

పిల్లలతో....

విచిత్ర మేమిటంటే ఈ విపరీతాలన్నీ పిల్లలు పుట్టిన తరువాతనే ప్రారంభమవుతాయ్. పిల్లల పోషణకు కొంత ఖర్చుచేయవలసి వస్తుంది. అందువల్ల సంపాదన చాలక విసుగూ, విరక్తీ, నిరసన కలుగుతున్నాయని ఇదివరకు సిద్ధాంతీకరించారు. అటువంటి బలహీనతలను నివారించడానికని యేవేవో సంక్షేమాది కార్యకలాపాలను సూచిస్తున్నారు. ఇది నిజంగా విచిత్రం. పిల్లలు పుటిన తరువాత ఖర్చు పెరిగేమాట నిజమే. ఆ పిల్లల జాగరణతో రాత్రిపూట స్త్రీలు హాయిగా నిద్రపోవడం లేదన్న సంగతిని ఇదివరకటి పరిశోధనలు విస్మరించినయ్. పిల్లల జాగరణతో హాయిగా నిద్రపోని కారణాన వికృతంగా తయారవుతున్న మహిళలు నేటి సమాజంలో చాలామందున్నారు. మరి పిల్లలందరూ రాత్రిపూట జాగరణ చేస్తారా యేం? జాగరణ చెయ్యని పిల్లల తల్లులు ఎందుకని అనాకారులుగా తయారవుతున్నారనే ప్రశ్నను కూడా ఈ పరిశోధనలు పరిశీలించినయ్. పిల్లల జాగరణ అనేది రకరకాలుగా ఉంటుంది. పోషణ అనేదానికోసం తల్లి చాలాశ్రమ పడుతుంది. వాస్తవానికి తగిన జాగ్రత్త తీసుకోనిపోతే స్త్రీ వికృతంగా తయారుకావడానికి పగలల్లా పిల్లల పోషణలో సతమతం కావడమే చాలునని, అటువంటి స్త్రీలలో జీవశక్తి వారికి తెలియకుండానే క్షీణించిపోవడమే నేటి సమాజంలో విపరీతాలకు కారణమనీ ఈ పరిశోధనలు చెబుతున్నయ్.

ఖర్చయ్యే జీవశక్తిని భర్తీ చెయ్యడానికి పండ్లూ, పాలూ, వ్యాయామం, కులాసా కాలక్షేపం వంటివి వినియోగపడ్తయ్. వీటన్నింటికంటే ముఖ్యం నిద్ర. సినిమానటీనటుల అనుభవమూ, వేశ్యల అనుభవమూ ఇందుకు నిదర్శనలు.

జీవశక్తి!

ఇంకొక విచిత్రం యేమిటంటే పనివల్ల జీవశక్తి క్షీణిస్తుందనీ, పాలూ, పండ్లూ తింటే ఖర్చయిన జీవశక్తి భర్తీ అవుతుందనీ మన డాక్టర్లు తరుచు మనకు చెప్పడం. జీవశక్తి అనేదేదో ఒకవస్తువు అయినట్టు. అదేదో ఖర్చయితే మళ్ళీ దానికి బదులు ఇంకొకదానితో ఆఖాళీని పూరించవచ్చునని అనుకొంటూంటాము. ఇది కూడా సగం నిజం. ఇందులో కొంత మంచి ఉన్నది. ఇదే నిజమైతే సిరిసంపదలతో తూగేవారు వికృతంగా తయారు కావడం అసమంజసమూ, అసాధ్యమూ కావాలి. అనేవి తింటున్నా,

వచ్చి, కడిగించకుండానే ఆ మనిషిని పంపించివేసింది. కాని నిల్చోడానికి మాత్రం తప్పలేదు. రాసినకొద్దీ యిలాటివి ఎన్నైనా వున్నాయి. అందుకని ఇంతటితో సొంత సోది ఆపేసాను.

ఇలాంటి విషయాలు ఆడవాళ్ళకేనా, మగవాళ్ళు పటించుకోరా అంటే, మన మొగవాళ్ళువెళ్ళి అవతలవాళ్ళతో చెప్పితే, ఏవో చాడీలు చెప్పినట్లువుంటుంది. అయినా యిలాంటి చిన్న విషయాలు, రోజంతా యింట్లో తిరిగ్గా కూర్చునే మనమే పరిష్కరించాలి. మంచిగా తక్కిన వాటాల వాళ్ళతో చెప్పి, వంతులు వేసుకుని పుమ్మడి వ్యవహారాలు పరిష్కరించుకోవాలి. లేదా, యింకొళ్లు ఏం చేస్తే మనకేం, మన పని అయ్యాక ఆ జాగా శుభ్రం చేసేద్దాం అని అనుకోవచ్చు. కొంతమంది యితరులను చూసి నేర్చుకుంటారు. కొంతమంది చూసి వాచెయ్యరు. ఎవరూ చెయ్యక్కరలేని పద్ధతి మరొకటి వుంది. ఒక పనిమనిషిని మాట్లాడుకుని దానిచేత అన్ని వుమ్మడిపనులు చేయించుకుని, అందరూ కలిసి ఏదో కొంత మొత్తం దానికి యిస్తే చాలా బాగుంటుంది. ఒకళ్లతో ఒకళ్ళు పోటీలు పడక్కరలేదు. చెయ్యనివాళ్లతో చెప్పి చేయించుకోకూడదా అంటారు. కాని చెపతే కోపం వచ్చే, మా పక్కింటావిడలాంటివాళ్లు ఎంతమంది లేరు?

అందువల్ల యిటువంటి వ్యాసాలు వనితాలోకంలో ప్రచురించడంవల్ల అనేకమైన (స్వల్పమైన) సంగతులు తెలిసి మనం జాగ్రత్తగా మసలుకొంటాం అని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను. ★

★ సుందరత; సుఖజీవనం

జీవశక్తి యథాస్థితికి రాకపోవచ్చు. తిన్నది పుష్టి నివ్వాలంటే అందుకు వినియోగపడే శక్తి జీర్ణకోశానికి ఉండాలి. వ్యాయామం వల్ల ఈశక్తిని కొంతవరకూ పొందవచ్చు. వ్యాయామం వల్ల కలిగే మంచి నిద్ర సమగ్రం చేస్తుందని ఈ పరిశోధనలు తెల్పుతున్నయ్.

సరే నిద్ర అంటే యేమిటి? కళ్ళు మూసుకు పడుకోవడమా? కళ్ళు తెలియకుండా పడుకోవడమా? కళ్ళు మూసుకుని మరో ప్రపంచంలో విహరించుతూ పలకరించడమా? కాదు. శరీరావయవాలన్నీ పూర్తిగా విశ్రాంతి పొంది రక్త ప్రసరణం ఉష్ణోగ్రతం మెల్లమెల్లిగా తగ్గి కనిష్ఠ వేడికి పోవాలి. ఇటువంటి నిద్ర చాలామంది స్త్రీ పురుషులకు నేటి సమాజంలో లేదు కనుకనే అందచందాలూ, అనురక్తి, ఆకర్షణా తగ్గుతున్నయ్యని ఈ పరిశోధనలలో తేలింది.

నిద్ర పట్టకపోవడానికి కారణమేమిటి? రాత్రి నిద్రపట్టలేదండీ అని డాక్టరుకు చెబితే తిన్నది అరిగిందా అంటాడు. వ్యాయామం చేసే అలవాటున్నదా అంటాడు. వీటన్నింటికీ సరయిన సమాధానాలు చెప్పిన తరువాత టెంపరేచర్ చూస్తాడు. టెంపరేచర్ రావడానికీ, అజీర్ణానికీ, తలనొప్పివంటి వాటన్నింటికీ కారణం మనస్సు—ఆలోచనలు, దిగులు. దిగులు కారణంగా రక్తం చాలా త్వరగా రసాయన మార్పులు పొందుతుంది. జీవశక్తి మామూలుకంటే త్వరత్వరగా చాలా ఎక్కువగా ఖర్చవుతుంది. పండ్లరసం తాగినా, వ్యాయామం చేసినా దిగులుపోదు. దిగులుతో చింతలతో చివికే మనస్సు విశ్రాంతి పొందలేదు.

దిగులు

ముఖ్యంగా భారతదేశంవంటి దేశాలలో చాలామంది స్త్రీలు చాలా చిన్న వయస్సులో నే ముసలివాళ్లుగా కనిపించడానికి ఈదిగులే ప్రధాన కారణం. సంసారభారమంతా తనదే అయినట్టు భారతదేశంలో మధ్య తరగతి గృహిణి భావిస్తూంటుంది. సంసారభారమంటే సంపాదన బాధ్యత కాదు. అయ్యో వాళ్ళేమైపోతారో, వీళ్ళేమైపోతారో, రేపటిరోజు ఎట్లా గడుస్తుందో అని దిగులుపడే భారం మాత్రమే భారత గృహిణి అనేక కారణాలవల్ల స్వీకరిస్తోంది. తెలియకుండానే ఈ దిగులు ఆమె రక్తాన్ని పీల్చి పిప్పిచేసి, రాత్రిపూట సొమ్మసిల్లిపోతుంది. అదంతా నిద్ర అని అనుకొంటూంటుంది. అవకాశాలు లభించి, రాణువచ్చి ఉద్యోగాలు చేసి, సంపాదిస్తున్న స్త్రీలలో ఈ దిగులు ఇంకొక రూపంలో ప్రవేశించి వేధిస్తోంది. వారివి మధ్యతరగతి స్త్రీల చింతలు కావు. ఆ అంతస్తును దాటిన తరువాత ఈర్ష్య, అసంతృప్తి దర్పం వంటివి మహిళలను వేధిస్తున్నయ్.

పడకగది, పడకమంచం, నిద్రకు ముఖ్యం. పడకగది గోడలనిండా ఆడంబరమైన అలంకరణాలున్నా లేక అసలేమీ లేకపోయినా మంచి నిద్రపట్టదు. బల్లవంటి దానిమీద పడుకున్నా "నిద్ర" పట్టదు. మరీ మెత్తగా ఉండే పరుపుమీద పడుకున్నా మంచి నిద్రపట్టదు. నిద్రలో అవయవాల కదలికకు లాయికీగా ఉండాలి పక్క. మరీ వేడిగా ఉండరాదు. చల్లగానూ ఉండరాదు.

నిద్ర అంటే

తిండి తింటూండగానే కళ్లు మూసుకుపోవడం నిద్రకాదు. తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకున్నా సరిగ్గా నిద్రపట్టని స్త్రీలు పడుకోబోయేముందు మంచిమంచి సంగతులను గుర్తు తెచ్చుకోవడం నేర్చుకోవాలి. అవకాశాన్నిబట్టి వీలు ననుసరించి కొంతదూరం నడచిరావడం మంచిది. చాలీచాలని సంపాదనతో పతమతమయ్యే భార్యలు సంపాదన సంగతిని పూర్తిగా భర్తకు వదలెయ్యడమే దిగులును దూరం చెయ్యడానికి ఉత్తమ మార్గం. ఆ వచ్చే కష్టమేదో రానేవచ్చిందని దృష్టితో ఎప్పుడో అది వస్తుంది యేం చెయ్యాలి అనే దిగులు మానేస్తే దాంపత్య జీవితం సఫలమవుతుంది. అనవసర ఖర్చును నివారించడమే భార్య చేసే పెద్ద సంపాదన అన్నాడు ఓ ఆర్థిక శాస్త్రవేత్త. అట్లాగే దిగులు కారణంగా వికృతంగా తయారు కాకుండా రాజీ దృష్టితో ఇంటిని స్వర్గం చేయడమే భార్య చేయగలిగిన ఉత్తమ వైద్యం అన్నాడు ఓ మనస్తత్వశాస్త్రవేత్త.

ఇంతకూ అందచందాలకు నిద్ర ముఖ్యమని గమనించితే ఇటు భర్తలకూ, అటు భార్యలకూ కూడా సుఖం.

ఆర్థిక కారణాలనేవి ఉండనే ఉంటయ్. వాటి కారణంగా అందచందాలను పాడు చేసుకోనవసరం లేదని యీ పరిశోధనల సారాంశం. అనవసరంగానో, అవసరంగానో దిగులుపడే బదులు చేతనైనవృత్తిని స్త్రీ స్వీకరించవచ్చు లేదా నేర్చుకోవచ్చు. వాటన్నింటికీ ఏవో అవాంతరా లున్నవని అనుకునే స్త్రీ ఇక ఆ దిగులుకు అంతటితో స్వస్తి చెప్పి తన ఆరోగ్యం కాపాడుకుంటే తన సమస్యలను దీటుగా పరిష్కరించుకోగలదు.

ఎప్పుడూ ఇంతే—17 శంకర్.



తన సమస్యలను పరిష్కరించుకోగలిగే స్త్రీ, పురుషునికి అన్నివిధాలా చేదోడు వాదోడుగా ఉండగలదు. ఇక్కడ తన సమస్యలు అంటే ఆర్థిక సమస్యలు కావు. ఆరోగ్యం, స్త్రీ అందచందాలూ అని ఈ పరిశోధనలలో తేలినది.

మూడు ముక్కలు

దిగుళ్ళను దూరంచేసే మనస్సు శరీరానికి నిజమైన విశ్రాంతిని ఇస్తుంది. నిజమైన విశ్రాంతినిపొందే శరీరంలో రక్తం సరయిన నివృత్తితో ప్రవహించి, అవయవాలకు అందమిస్తుంది. ప్రవహించే రక్తాన్నిబట్టే వివిధావయవాలలో అందం కన్పిస్తుంది. అంతమాత్రాన అవయవాలకు వచ్చే జబ్బులకూ, అందానికీగల సంబంధాన్ని ఈ పరిశోధనలు నిర్లక్ష్యం చెయ్యవు. నిద్రపట్టడం లేదనే కారణాన మాత్రలు మింగవలసిన అవసరం లేదని, అందంగా కనిపించాలనే అభిలాషతో స్నోలూ, పౌడర్లూ, లిప్‌స్టిక్కులూ వగైరా వాడవలసిన అవసరం లేదని మాత్రమే అంటున్నయ్.

వ్యాయామంచేసే అవకాశం లేని స్త్రీలు మంచంలోనో లేకపోతే చాపమీదనో పడుకుని ఆహ్లాదం కలిగించే పుస్తకాలు చదువుతూంటే నిద్రపడుతుంది. భయంకలిగించే పుస్తకాలు చదవరాదన్న సూత్రాన్ని అందరూ అంగీకరిస్తారు. చదువురాని ఆడవాళ్ళు హాయిగా మరోసంగతి గుర్తుచేసుకొంటూ పడుకుంటే నిద్రపడుతుంది.

రాత్రిపూట పనిఅంతా అయినతరువాత చలికాలంలో వేడినీటిస్నానం, వేసవిలో చన్నీటిస్నానం హాయిగా నిద్రపట్టిస్తవి. కారణం మెదడు విశ్రాంతిపొందడమేనని ఈ పరిశోధనలలో తేలినది. మనస్సుతో

అత్తలూ - కోడళ్లూ

వింజమూరి లక్ష్మి

"అత్తలూ కోడళ్లూ" అనే శీర్షికలో యిచ్చిన ప్రశ్నలు చదివేక ఆ ప్రశ్నలు వేసుకొని ఎన్ని మార్కులు పొందగలనో అనే విషయం నాకు ఏవిధంగానూ అక్కరలేకపోయినా అసలు ఈ "అత్తలూ, కోడళ్ళు అనేది" సమస్య అవకుండా వుంటే బావుండేదేమో అనిపించి నా వ్యక్తిగత భావాలను యీ సమస్యగురించి తోటి సోదరీమణులకు తెలియజేద్దామనే ఆశ కల్గింది.

అసలు యీ అత్తాకోడళ్ళ సమస్య హిందూ దేశంలోనే ఎక్కువగావుంది. అయితే "అత్తాకోడళ్ళ" సమస్య లేకుండా వుండాలంటే ఒకటే ఒక మార్గం. మరి! ఆ విషయం చెబితే నీకేం "ఏకో నారాయణా" అని "చెప్పడం సులభమే! ఆచరించవద్దా!" అని అన్నా డగవచ్చు! కాని నేను చెప్పబోయే విషయాలు అంత కష్టతరమైనవి కావు. ప్రతి స్త్రీ సులువుగా ఆచరణలో పెట్టి ఆ యింటిని ఆనందసీమగా చేయగల్గుతుంది.

ప్రతి స్త్రీకి వివాహమైనాక జీవితం మారుతుంది. నూతన వాతావరణంలో అత్తగారింట్లో కొత్తభావాలమధ్య, కొత్తమనుష్యులతో ప్రవర్తించాల్సి వస్తుంది. మొదట భయం, మొహమాటం వీటితో గడిచిపోతుంది. కాని కాలక్రమాన ఆయింటి పరిస్థితులన్నీ గ్రహిస్తూవుండాలి. ఆ యింట్లో పెద్ద బలగం వుందనుకోండి. అంటే ముగ్గురు మరుదులూ అయిదుగురు ఆడబడుచులూనూ, సరే కొత్తగదా అని మొదట పనిచెప్పరు. అల్లా అవి అదే అదనుగా తీసుకొని ఏ పత్రికో ప్రభో ముందు వేసుకుని గదిలో కూర్చో కూడదు. మెల్లిగా వంటింట్లోకి వెళ్ళి ఏదో ఒక పని చెప్పమని పని కల్పించుకొని చెయ్యాలి. అయితే కొందరు "అత్తగారి యింట్లో ఎలాదూరిపోతాం" అంటారు. "ఆ మాటంటే నే ఒప్పుకోను!!" 'ఏం? మన స్నేహితులింటికి వెళితే సహాయం చెయ్యం? పైగా యిప్పటి కాలం జ్ఞానంవచ్చాక వివాహాలు జరుగుతున్నాయి గదా! అలాంటప్పుడు భయం అంటే అసలు ఎవ్వరూ నమ్మరు? ఇల్లా కొన్నాళ్ళకి ఏ పనీముట్టుకోకపోతే సోమరితనం అలవడటం, ఆ తర్వాత ఆ యింటికి పెద్దకోడల్ని గదా! అనే అహం రావటం జరుగుతాయి.

అక్కణ్ణించి 8 గంటల వరకూ పడుక్కుంటూను "మా యింట్లో అది అలవాటు" అనటం. ఇది చాలా శోచనీయమైన విషయం. నేను ఎందరో యిళ్ళల్లోనో చూశా 8 గంటలకు లేచిన స్త్రీలను. అసలు ప్రతి స్త్రీ కూడా 6 గంటల తర్వాత పడుక్కో కూడదు. ఆయింటికి కళేవుండదు. మొగవాళ్లకంటే ముందు లేచి ఇల్లు శుభ్రంచేసి కాఫీలు వగైరా చెయ్యాలి. ముఖ్యంగా తనభర్త వైపు వారంతా తన ఆత్మీయులనుకోవటం ప్రతివివాహిత స్త్రీ ముఖ్యంగా నేర్చుకోవలసిన విషయాల్లో ఒకటి. భర్తజీతం ఆ యింటివారికి ఖర్చు పెట్టేస్తున్నాడే అని బాధపడటం. "మీ వాళ్ళతో వుండొద్దు వేరే వెళ్ళిపోదాం" అని భర్తని బాధపెడితే ఇంకేం చేస్తాడు. ఆయిల్లు నరకం అవుతుంది.

అలాగాకుండా ఆ యింట్లో వారు తనవాళ్ళనుకొని ఆత్మీయంగా చూస్తూ, వున్నదాంతోనే సంతోషపడి ఆనందంగా జీవిస్తూంటే ముచ్చటగా వుంటుంది. ఐతే దీనికి చాలా త్యాగంఅవసరమనుకోండి!! అయితే త్యాగమనేది చేయటం ముఖ్యంగా స్త్రీకి ఏమంత కష్టమైన పనికాదు.

ఒక స్నేహితురాలుంది. ఇంట్లో చాలా ముద్దుగా పెరిగింది. కారులో తప్ప ఎక్కడికీ వెళ్ళేది గాదు. అయితే ఆ అమ్మాయి అత్తవారు అంత జమీందార్లు గారు. కానీ అంత లేనివాళ్లూ కారు! భర్తకి 400 రూ|| జీతం. అది చూసే ఆ అమ్మాయిని ఇచ్చేరు. నిజంగా ఆ అమ్మాయిని చూస్తే నాకుచాలా సంతోషంగా వుంటుంది. మరదళ్లు ఆరుగురు అందరికీ బట్టలు తనే కుట్టేది. వాళ్ళకి పరిమితిగా దుస్తులవాడిక తెలిసేది కాదు. వాళ్ళకి స్నానం చేశాక బట్ట లేవి వేసుకోవాలో తనే ఇచ్చేది. మరదు లందర్నీ తమ్ముళ్లలా చూసేది. ఎవరైనా ఆడబడుచు అత్తవారింటికి వెళితే భర్తకి ముందరే చెప్పి, చీర, రవికెల గుడ్డ బొట్టుపెట్టి ఇచ్చేది. ఆ ఆడబడుచులు నాతో "ఆవిడ మా వదిన కాదండీ, మా సోదరికంటే ఎక్కువ" అని. ఆ మాటచాలు ఆ అమ్మాయి జీవితానికి.

ఇంకో ఆవిడ మా స్నేహితురాలి అన్న భార్య వుంది. ఆవిడ పెళ్లయిన 10 రోజులకు అత్తవారింటికి వచ్చింది. చాలా గొప్పవాళ్లమ్మాయి, ఒక్కర్తె కూతురు. అత్తారిల్లు చాలా పెద్ద బలగం గలది! అయితే భర్తకి కలకత్తాలో ఉద్యోగం. అతనికి రు 1500 జీతం. ఈవిడ వంటవాళ్ళు, కారు స్టయిలుకి లోటులేదు. ప్రొద్దుట భర్త లేచిన అరఘంటకి లేచి కాఫీ త్రాగటం. భర్తవైపు బంధువులొస్తే నిరసనగా చూచి అవమానించటం చేసేది. ఈవిడ ప్రవర్తనకి భర్త అసహ్యం వేసి దెబ్బలాడితే, "నా యిష్టం, యిది నా సంసారం నేను అందరికీ దాసీనిగాను" అని గోల పెట్టి నానా హంగామా చేసేది!! ఆఖరికి అతని ప్రాణస్నేహితులను గూడా రానిచ్చేది గాదుట. అతగాడికి తల్లితండ్రి అంటే ఎంతో గౌరవం, భక్తిని. ఈవిడ నిరసన అహం అతన్ని గాయపరచేది కాని స్త్రీ స్వభావం బహిరంగాను చూర్చటానికి! కట్టుకున్న భర్త హృదయాన్ని గాయపరచిన భార్య ఏం భార్య. ఆవిడ నరరూప రాక్షసే అవుతుంది! వివాహం అంటే "భార్యాభర్త" లేగాదు, ఆ ఒక్క పవిత్ర బంధంలో ఎన్నో సున్నితభావాలు, సున్నిత విషయాలు వున్నాయి. భర్త తన్ను గౌరవించి ప్రేమించి, తన జీవితంలో భాగస్వామిగా హక్కు తనకిచ్చినప్పుడు, నువ్వెంత కృతజ్ఞురాలిగా వుండాలి! అతని జీతం అతని అభిమానమే నా కావలసింది, అతని అభిరుచులు, అతని భావాలు, అతనెవర్ని గౌరవిస్తాడో వారిని అంతకంటే గౌరవించటం రాకపోతే వత్తి శుష్కదండగకదూ ఎంత విజ్ఞానమున్నా!

చేయవలసిన పని అంతా భోజనానికిముందే చేసెయ్యాలి. ఏవిధంగానూ నిద్రపట్టని వ్యాధులు స్త్రీలలో నూటికి ఎలభైమంది సరిగా కల్గు చెప్పుతూంటే వింటూ నిద్రపోయారు (నూటికి 60 మంది). నూటికి ఇరవైమంది మగవాళ్ల మీద మాత్రమే యీ పద్ధతి పనిచేసింది. పెద్దోటన పోవలసిన అవసరం మగవానికి స్త్రీ తగ్గించగలిగితే, సంసారజీవితానికి ఆమె చాలా సేవచేసినట్లే అవుతుందని ఒక శాస్త్రవేత్త అంటున్నాడు. అందువల్లనే యీ పరిశోధనల ఫలితాలన్నీ సాంఘిక సేవకుల దృష్టినీ, కొన్ని దేశాలలో వ్యాయామశాస్త్రవేత్తల దృష్టినీ ఆకర్షించినయ్. ★



అత్తలూ - కోడళ్లూ

గౌరవం అంటే జ్ఞాపకం వచ్చింది. ఒకమ్మాయి బి. ఎ. ఫస్ట్ యియర్ చదువుతుండగా పెళ్లైంది. ఆ అమ్మాయి చదువూ అందం చూసి ఒక అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు. సరే పెళ్లైయాక ఆమె పెద్దలను గౌరవించాలన్న విషయం మరచి పోయిందిట! మామగారు హాల్లో కూర్చుంటే, అక్కడే కుర్చీలో కూర్చొని (చేతిలో పేపరు పెట్టుకొని చదువుకొనేది. చదువుకుంటేగా మరి) పైగా కాలు మీద కాలుకూడా వేసుకుని మరీనట! పేపరు చదివేది. ఇది ఆ మామగారికే కాకుండా ఆ యింటిల్లి పాదికీ బాధాకరంగా వుండేదిట! ఏమైనా అంటే. "చదువుకున్న దాండుకు అనేదిట" బహుశా కాలేజిలో లెక్చరర్ రాగానే మర్యాదకు ముందులేచి సుప్రభాతం ఎందుకు చెప్పేవారమో అనే విషయమేనా ఆ అమ్మాయికి జ్ఞాపకం లేకపోవటం చాలా చింతించవలసిన విషయం. పెద్దల యెడ అణకువ చూపకూడదు" అని ఏ కాలేజీలోనూ చెప్పరు మరి!".

ఆడబడుచులు గదిలోకి వస్తే యీసడించుకొని గదికి తాళం వేసుకునేదిట. ఇంతకంటే అనాగరికత ఎక్కడైనా వుంటుందా! ఇల్లా వ్రాస్తూంటే ఎన్ని పుస్తకాలైనా వ్రాయొచ్చు.

జీవితం సుఖాంతం అయినా, దుఃఖాంతమైనా అది ఆ యింటి స్త్రీమీదే ఆధారపడి వుంటుంది. ఇది గమనించి ప్రతి స్త్రీ తన జీవితాన్ని నడుపుకొని తనకూ తనని అంటిపెట్టుకున్న వ్యక్తులకూ ఆనందాన్నిస్తూ తను అనుభవిస్తే అదే స్వర్గసీమ అవుతుంది!!

ఇంకా మరికొందరు స్త్రీలున్నారు. ఎం. ఎ. చదివి పెళ్ళిచేసుకుంటారు. భర్త ఏ పల్లెటూళ్ళోనో ఉద్యోగి అయితే "అబ్బ ఏకవపూరు! ఇక్కడ సినిమాలేనా లేవు. ఇంత చదువూ చదివి యిక్కడపడి యేడ్వాలని వచ్చింది అనుకుంటారు. అసలు ఎం. ఎ. చదివి తప్పకుండా ఉద్యోగం చేయ్యాలని వుంటే పెళ్ళిమానెయ్యాలి. "అది నిష్ఠూరం మేలు, అంత్యనిష్ఠూరంకన్నా!" అల్లాగే సంగీతం మొదలుగాగల కళలుకూడా!! వివాహమయ్యాక నాకళ పాడైపోయింది మీవల్లే అని గోలపెట్టేబదులు మునుపే మానెయ్యాలి. అల్లా అని మరీ మరచిపొమ్మని కాదు! ఎల్లా అయినా పెళ్ళయాక కొస్త కష్టంగా వుండవచ్చు. అటువంటప్పుడు కొంచెం సర్దుకుంటే పోతుంది.

పరిస్థితుల్ని బట్టి జీవితం గడిపితే ఎవ్వర్నీ కష్టపెట్టనక్కరలేదు. ★

పాకశాల:

గుత్తి కాకరకాయ కూర

'ఏం కూరలు వండారండీ?' ప్రక్కింటి పిన్నిగారు రాగానే నేను అడిగిన ప్రశ్న అది. 'ఏమికూరలో ఏమిటో! ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్కరకం కావాలి. కాకరకాయ వుంటే వేయించి పడేశాను. తిన్నవాళ్లు తినని, లేనివాళ్లుమానని' అన్నారు విసుగ్గా ఆవిడ. 'మసాల దట్టించి గుత్తికాకరకాయ కూరవండకపోయారూ? అందరు తినేవాళ్లు' అన్నాను. 'ఏమిటేమిటీ! గుత్తి కాకరకాయా? ఆ పేరే వినలేదే. ఎలావండాలమ్మాయ్?' ఆశ్చర్యంగా అడిగారు.

'చెప్తాగాని, చేసి రుచి ఎలావుందో చెప్పాలి మరి.'

"తప్పకుండాను. ఓ అర్థసేరు కాయలు మిగిలినట్టున్నాయి. మా కోసలమ్మకి చెడ్డ ఇష్టంగా, చేసి రుచి చూపిస్తాను."

"అర్థసేరు కాకరకాయలకి, 2 పెద్దవుల్లిపాయలు, పచ్చిమిరపకాయలు, నూనె, 4 టమాటపండ్లు. తగినంత వెల్లుల్లి, అల్లం, గసగసాలు, కొబ్బరి, మసాలాదినుసులు లవంగా, పట్టా, ధనియాలు.

ప్రొద్దుట కూరచేద్దామనుకుంటే రాత్రే కాకరకాయలు కడిగి గుత్తులుగా కోయాలి. బాడి వుప్పుతీసుకుని గుత్తులలో బాగా అంటేట్లు కూరి, ఒక గిన్నెలో ఉంచి, మూత పెట్టి రాత్రంతా అలాగే వుంచాలి.

ప్రొద్దుటే అల్లం, వెల్లుల్లి; గసాలు, కొబ్బరి వేరువేరుగా మెత్తగా నూరుకోవాలి. ఉల్లిపాయలు సన్నగా తరగాలి. మసాలదినుసులు మెత్తగా నూరుకొని, అందులో కొంచెం వుల్లిపాయముక్కలు వేసి, కచ్చాపచ్చాగా నూరుకొని తీసుకోవాలి. పచ్చిమిరపకాయలుకూడ అందులోనే నూరేయాలి. ఈ నూరి వుంచిన ముద్దలన్నీ కలిపి, చిటికెడువుప్పు, కారం, పసుపు, కొత్తిమీర వేసి కలపాలి.

ఉప్పు రాసి వుంచటమువల్ల కాకరకాయలో నీరువూరుతుంది. నీరు వంపేసి, గిన్నె అలాగే పొయ్యిమీద 3 నిముషాలుంచితే గుత్తులలో ఏమైనా నీరుంటే (పసరు) వచ్చేస్తుంది. గిన్నె దింపి, పిడికిట్లో ఒక్కొక్క గుత్తివుంచి పిసికి నీరంతా తీసేయాలి.

'అలా పిసికేస్తే దాంట్లో సత్తువంతా పోదూ?'

'ఏం పోదుగానీండి! పసరంతా వచ్చేసి చేదు తగ్గిపోతుంది. చేదన్నమాటే వుండదు. తర్వాత ఆ గుత్తులను కడిగేసి, ఒక్కొక్క గుత్తిలో కలిపి వుంచిన మసాల కూరి. ఓపికవుంటే దారంకటు

అనూరాధ డైరీ

'నడమంత్రపు సిరి అల్లాగే అనిపిస్తుందిలే' అన్నాడుట అతను. అంటే అన్నాడుగాని, మా మేనత్త కొడుకని కాదుగానీ మహాచక్కగా, లక్షణంగా అన్నాడు పుత్రవాడు- 'ఇల్లూ వాకిలీ లేనివాళ్లకు ఎదటివాళ్ళసంగతి అలాగే అనిపిస్తుంది. అభిమానం ఉండయేమస్తేగా ఎక్కడికి పోతుంది లక్షణం' అని చాలా సీరియస్‌గా అనేసి వెళ్లిపోయిందని చెప్పుకున్నారు.

ఆపిల్లనని లాభమేముందీ? తల్లిదండ్రులు అలా తర్ఫీదు చేశారు! వాళ్లననాలి- అనీ లాభంలేదు.

అభిమానం అంటే 'ఆస్తి' అని వాళ్ళ శిక్షణలో పెదబాలశిక్షలో మొదటి పాఠం. గౌరవం అంటే కార్లూ బంగళాలూను! హోదా అంటే వచ్చే 'అదా' అన్నమాట. మాటపడలేరు మాట అనకుండా ఉండలేరు. పంచభూతాల్లో ధనంకూడా ఒకటని వాళ్ళ నమ్మకం.

మరింకా ఆపిల్ల ఎట్లా మాట్లాడుతుందీ! పాపం మోహన్‌నిచూస్తే జాలి వేస్తుంది. సహజం. సువర్చలపై అతనికి చెప్పరాని మమత. ఆమె అతిశయం అతనికికోత-ఈ రెంటితో సతమతమై పోతున్నాడతను.

సువర్చలద్వారా డబ్బు అహంకారంగలవాళ్ళందరికీ ఓ గుణపాఠం చెప్పాలి. అందుకు మోహన్ నిలబడాలి గాని అలా జావజావలా జారిపోకూడదు. సువర్చల బంగారు తాలపిచ్చుక కానీ, తనకు తను అన్యాయం చేసుకుని ఆ అమ్మాయికి లొంగిపోతాడా. అలా అయితే డబ్బుకే అభిమానం మరోసారి అంకితం అయిపోతుంది.

నేనడుగుతే సువర్చల నిర్మొహమాటంగా అనేసింది.

'పచ్చిపులుసూ ఓపులుసేనా మేనత్త కొడుకూ ఓ మొగుడేనా' అని. ఇహ దానికేం చెబుతాం! మరి ఆ మేనత్త కొడుకునే 'ప్రేమించి' నన్నాళ్ళూ- అద్వైతంలో పడిపోయింది. మాట పట్టింపు లొచ్చేసరికి వీళ్ళ అన్యోన్యం కూడా. ఇట్టే తీసిపారేసుకుంటారు. ఆవేశాలూ, అపేక్షలూను. అయినా ధనమదం కొంతచేస్తుంది.

వివకంటికి మాబామ్మ అంటుండేది. 'ఏమిటే తల్లీ ఈకాలప్పిల్లాను. మీరు రేపు మొగుళ్ళతో కాపురాలెలాచేస్తారోగానీ' అని. శ్రీమంతురాలి బిడ్డ సువర్చలాదేవిగారిని చూస్తుంటే నాకీనాడు అలాంటి అనుమానమే కలుగుతోంది.

మోహన్ కూడా మొత్తానికి జీవితంలో ఓ మంచి గుణపాఠమే నేర్చుకున్నాడని చెప్పాలి. సువర్చలను ఒకవైపునుంచే గాక రెండోవైపునుంచి కూడా అర్థం చేసుకున్నాడనక తప్పదు. అయితే ఈ అనుభవజ్ఞానం అతని ఆచరణలో కనిపించాలి. స్త్రీ ఒకసారి తిరస్కరిస్తే - తన అంతరం మరచిపోతే - రేపు జీవితంలో పెటుకునే ముడి పీటముడి కాకతప్పదు. తనకుతగ్గ పిల్లనీ, బామ్మ చెప్పినట్టు 'తలలో నాలికలా' ఉండే అనుకూలవతినీ చూసుకుని చేసుకుంటే మోహన్ జీవితం ప్రశాంతంగా గడిచిపోతుంది. లేదా మనశ్శాంతి ఉండదు.

సువర్చలా వాళ్ళఅమ్మ చంపకంతో చెప్పనే చెప్పిందట—'ముషి వెధవలకు ఆశయాలుట ఆశయాలు. కాళ్లవిరగ్గొట్టే వాళ్లు లేక మా అమ్మాయివెంట పడ్డాడు. వీటికితోడు ప్రేమలూ, స్వయంవరాలు తక్కువైనయ్'...ఈ ధోరణిలో.

ఇవన్నీ ఆలోచిస్తుంటే నాకు ఈనాటి మన సాంప్రదాయాలూ, జీవిత విధానాలూఅంటే రోతపుట్టుకొస్తోంది.

చదువనీ, సంధ్య అనీ, మనిషి జీవితంలో ఈనాడు కనీసం పాతికేళ్ళు ఖర్చు అయిపోతుంది. ఈపాతికలో కనీసం పదిహేనేళ్ళు తల్లిదండ్రులను విడచి పిల్లలు దూరప్రదేశాలలో ఉండటం ఒకటి. 'ఏయీడు కా ముచ్చట' అనేది బొత్తిగా ఒప్పుకోదు నేటి సంఘం! దివితో తాడు తెగిన గాలిపటాల్లాగా ఎవరిష్టం వాళ్ళదిగావుంది.

వయసొచ్చినవాళ్ల మనోభావాలు కట్టేస్తే పడివుండేవి కావు. అసలు వాటిని కట్టివేసేందుకు తాళ్ళా, పంజరాలూ వెతకటం కళవిసాణంకోసం అన్వేషించటమే.

వయస్సులో ఉన్నవాళ్ల మనస్సు పాదరసంలా పట్టుచిక్కదు. జారిపోతుంది, పారిపోతుంది. మొదటినుంచీ సరైనజాగ్రత్త తీసుకోకపోతే ... తరువాత దానికోసం చిందులు తొక్కి లాభంలేదు.

పాకశాల

వచ్చు. కూరిన తర్వాత అన్నీ ఒక ప్రక్కగా వుంచుకొని, పొయ్యిమీద ఒక బాణలి గాని, వెడల్పాటి గిన్నె గాని వుంచి నూనె పొయ్యాలి. నూనె మరిగాక వుల్లిపాయ ముక్కలు, మిగిలిన మసాల ముద్ద వేసి, మగ్గాక, వుల్లిపాయకి సరిపడినంత వుప్పు, పసుపు, కారం వేయాలి. మసాలా గుత్తులు పరచి, కొద్దిగా నీళ్ళు చల్లి, మూతపెట్టి సన్నని సెగమీద వుడకనివ్వాలి.

వుల్లిపాయలు యిష్టంలేనివారు అవి లేకుండగనే, బాణలిలో నూనె కాగాక, గుత్తులుపరచి ఎఱ్ఱగా వేయించుకోవచ్చు.

"అయితే టమాటా సంగతి ఏం చేయాలో చెప్పావు గావు?" "ఉండండి! చెప్తున్నాను. గుత్తులు కొంచెం మగ్గాక టమాటాల పైని పొట్టు తీసి, మెత్తగా పిసికి అందులో పోయాలి, లేకపోతే నిమ్మకాయంత చింతపండు రసం తీసి పోయవచ్చు. నిమ్మకాయ రసమయితే కూర దించిన తర్వాత పిండాలి, అప్పుడప్పుడు గరిటెతో గుత్తులను తిప్పుతుండాలి. సన్నని సెగమీద నెమ్మదిగా వేగితేనే, గుత్తులు ఉడికి ఉప్పు కారం పడుతుంది. లేకపోతే లోపల పచ్చిగా వుంటుంది. దించే ముందు రుచి చూచి, వుప్పు కారం తక్కువైతే వేసుకోవచ్చు. దొండకాయలు కూడా యిదేమాదిరి వండుకోవచ్చు. చిప్స్:— కాకర కాయలు చిప్స్ మాదిరి గాకూడా వేయించుకోవచ్చు. కాకరకాయలు యిష్టమున్న వారికి 'కరకర' లాడాలనుకుంటే యివి బాగుంటాయి. పెద్ద పెద్ద కాకరకాయలు పలుచని, గుండ్రటి చక్రాలు మాదిరి తరిగి వుప్పు, నీరు ఎక్కువ పోసి పదినిముషాలు పొయ్యిమీద వుంచి, నీరంతా వార్చెయ్యాలి. చేదంతా పోతుంది. బాణలిలో కొద్దిగా నూనెగాని, నెయ్యిగాని వేసి కొంచెముగా ముక్కలు వేస్తూ, దోరగా వేయించి తీయాలి. వేయించే ముందు కొంత కారం, పసుపు వేయండి. బావున్నాయని ఎక్కువగా తినకండి. వేడిచేసేను" అన్నాను నవ్వుతూ.

మరునాటిరోజు భోజనాల వేళకి "అత్త కాకరకాయ కూరమ్మ కోడలా, కోరి వండి నావే కోడలా!" ప్రక్కింట్లో పిన్నిగారి పాట వినిపించింది. 'ఏమండోయ్! పిన్నిగారూ! అప్పుడే పాట కట్టేసారే. కూర ఎలా వుంది?' అన్నాను ఆవిడ రాగానే. ఇంతలో కోడలు పరుగెత్తుకొచ్చి, "మా అత్తగారికి ఆ మసాలాలు సరిపడలేదు గాని, నాకు మాత్రం చాలా చాలా బావుంది" అంది గంతులు వేస్తూ.

—సి. రాధ.

★ ఉత్తరాలు ★

(2- వ పేజీ తరువాయి)

ఆనందించాను. ముఖ్యంగా "కళామూర్తి" శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు వ్రాసిన "దైవం-స్వర్గం" పాఠకులనెంతో ఉత్సాహపరచిందనుటకు సందేహం లేదు. నాకు వ్యాసం చదివినదగ్గరనుంచి ఆయనతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలని కోరికగా ఉంది.

టి. ఎస్. నారాయణ్, బి. వి. ఆర్. ఎస్.

* * *

ఇంతవరకూ, శ్రీ అక్కినేనిని కేవలము ఒక కళాకారుడే అని భావించాము. కాని వీరి రెండు రచనల్నిబట్టి, ఇప్పుడు ఒకమంచి వ్యాసకర్త అని మీ ఆంధ్రపత్రిక ఋజువు చేస్తోంది. ఇక ముందుగూడ వీరు ఇంకా ఇంతకన్న మంచి వ్యాసాలను వ్రాసి మీ ఆంధ్రపత్రికద్వారా ఉత్తమ రచనల్ని పరిచయం చేయగలరు.

విద్యాశ్రీ, సికింద్రాబాదు.

* * *

వేట

సంక్రాంతి పత్రిక చాలా బాగుంది. అందులో శ్రీ ఎస్. వి. రంగారావుగారు వ్రాసిన "వేట"అనే వ్యాసం మరీ బాగుంది. సహజంగా పిరికివాడైనా (పిరికివాడని తానే చెప్పాడులెండి) ఎంతో ధైర్యం తెచ్చిపెట్టుకొని ఒక చిఱుతపులిని వెంటాడి (వేట అలవాటు లేకపోయినా) ఒక రాత్రిలోపల చంపారంటే ఆశ్చర్యంగా, సంతోషంగా వుంది. సినీ నటుడలో "వేట" అంటే అభిలాష వుండడము చాల ఆశ్చర్యకరమైన విషయము. రంగారావుగారూ! తమ మిత్రుల పేరు తెల్పలేదేమండీ!

పోకల రాధాకుమారి, నెల్లూరు.

* * *

18-1-1960 వారపత్రికలో వ్యాసాలు, కథలు చాల బాగున్నాయి. వాటిలో సినీ నటులు వ్రాసిన కథలు, వ్యాసాలు చాల బాగున్నాయి! మొట్టమొదట భానుమతిగారి అత్తగారూ–ఆవు నెం. 28, రెండవది ఎస్. వి. రంగారావు వ్రాసిన 'వేట' చదివి కొలది చదవాలని ఉత్సాహము కలిగించే సస్పెన్సుతో నిండియున్న ఈ 'వేట'. అత్యద్భుతముగా ఉన్నది. ఈ పై రెండూ ఈ పత్రికకు ఒక ప్రత్యేకత. సావిత్రీ గణేశన్ వ్రాసిన 'ఆగ్రా యాత్ర', నాగేశ్వరరావు వ్రాసిన 'దైవము–స్వర్గము' ఏమంత గొప్పగానూ లేవు, అంత చెడ్డగానూ లేవు. 'మీ కేం కావాలి?' ప్రశ్నావళి ఫలితాలు అత్యద్భుతముగా ఉన్నవి. శ్రీ భోగ శ్రీనివాసమూర్తి (తిరుమల) ఫోటో ఒక స్పెషల్ ఎట్రాక్షన్. ఈ సంక్రాంతి సంచిక గురించి ఎంత వ్రాయాలన్నా వ్రాయాలనే ఉన్నది.

టి. వి. ఎస్. ఎస్. రావు, తుని.

అత్తగారూ, భానుమతీ

భానుమతిగారు వ్రాసిన "అత్తగారూ–ఆవు నెం. 28" అనే కథ చాల రసవత్తరంగా అత్యంత హాస్యరసభరితంగా ఉన్నది.

గంటా తిరిటిరెడ్డి, బరంపురం.

* * *

ఈ కథ చాలా బాగుంది. వ్యాసం చదువుతోంటే కడుపుబ్బ నవ్వొచ్చింది. శ్రీమతి భానుమతీ రామకృష్ణగారు సినీఫీల్డులో నా అభిమాననటీమణి. కేవలం నటీమణిగా, గాయకురాలుగా, డాన్సరుగానే గాకుండా గొప్ప రచయిత్రిగా వెలుగొందుచున్నందుకు చాలా అభినందనీయులు.

రోజా సుబ్రహ్మణ్యం, విజయనగరం.

* * *

భానుమతిగారు వ్రాసిన "అత్తగారు ఆవు నెంబరు 28" చాలా బాగుంది. వీరి రచనలు వారి అత్తగారికి తెలియునో–తెలియదో.

మునగాల వెంకటేశ్వరరావు, పెదపూరపాడు.

* * *

చదువుతున్నంతసేపూ ఒకటే నవ్వు వచ్చింది.

పి. చిన్నారావు, సామర్లకోట.

* * *

ఈ కథ మా అమ్మకు చదివి వినిపిస్తే, "భానుమతి బంగారంగాను, ఎప్పుడూ ఇలాటి 'కథ'లే రాస్తుంది," అన్నారు... నాకు చాలా బాగుంది.

కె. ఎస్. శంకరం, రాయగడ, (ఒరిస్సా)

* * *

అత్తగారి అమాయకత్వాన్ని, ఆమె చూపిన దాబుదర్పాన్ని హాస్యంగా చక్కగా వ్రాశారు రచయిత్రి. అత్తగారిపై ఇప్పటికే వ్రాసిన రెండు మూడు బాగానే ఉన్నాయి. ఇహ. కోడళ్ళపై కూడ ఒక వ్యాసం వ్రాసి ఆమె ఆంధ్ర పాఠకలోకానికి చవిచూపిస్తే చక్కగా ఉంటుందని ఆశిస్తున్నాను.

గోపి రాఘవేంద్రరావు, భిలాయ్.

* * *

శ్రీమతి భానుమతి వారి అత్తగారిపై వ్రాస్తున్న వ్యాసపరంపరలో మొదటి ఒకటి రెండు కొంచెం బాగున్నప్పటికీ, రానురాను చదవడానికి వెగటు పుట్టిస్తున్నాయి. పాతకాలంవారైన అత్తగారికి కొంచెం పురాతన భావాలు, నమ్మకాలు ఉండటం సహజం. వాటిని పెద్దదిగా చూపించి వారిని అవహేళన చెయ్యడం చిన్నలకి తగదు. కాగా వారి ఉద్దేశాలను మనం అర్థంచేసుకుని అందులోని మంచినిమాత్రం గ్రహించవలసిన అవసరం ఎంతేనా వుంది. ఇటువంటి వ్యాసాలు కేవలం అత్తలపై కోడళ్ళకి దురభిప్రాయాలని పెంపొందింపచేయుటానికేగాని ఇంకెందుకు ఉపయోగపడవు.

అందువల్ల శ్రీమతి భానుమతిగారు ఇకమీదునైనా ఈ అత్తగారిపై వ్యాసాలు మాని, అంతకంటె మంచివిషయాలని ఎంచుకుని తమ చక్కని వ్యాసాలతో పాఠకులను ఆహ్లాదపరచగలరని ఆశిస్తున్నాను.

చేబోలు రామకృష్ణశాస్త్రి, బొంబాయి.

* * *

సంక్రాంతి సంచికలో ప్రకటించిన సినీ తారల వ్యాసాలు చాలా బాగున్నవి. ముఖ్యంగా సావిత్రి వ్రాసిన వ్యాసం మరీ బాగుంది.

టి. హెచ్. కె. భరద్వాజ, కరీంనగరం.

* * *

ముఖచిత్రం

ముఖచిత్రం శ్రీ తిరుపతి వెంకటేశ్వరస్వామివారిని చూడగానే మనసులో ఏదో తెలీని భక్తి కలిగింది. పూజ్యభావంతో పత్రిక తెరచి నాకు నచ్చినవన్నీ చదివాను. "కలియుగ వైకుంఠం", "పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం" వ్యాసాలు చాలాబాగున్నవి. నేను తిరుపతివెళ్లి ప్రత్యక్షంగా అవన్నీ చూడకపోయినా – తిరుపతి స్వామివారి చిత్రాలనుచూసి, వ్యాసాలు చదువుతుంటే నిజంగా చూసినట్లే విచిత్రానుభూతి పొందాను. "పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం" వ్యాసం చదువుతుంటే మనసదోలాగయిపోయింది.

కుమారి ఆచంట కృష్ణవేణి, పేరవరం. ★

సినిమా

సాలుకెన్ని చిత్రాలు?

ప్రపంచ దేశాలలో—సినిమాకు సంబంధించినంతవరకు— రెండవ మూడవ స్థానాలలో ఉంటున్న భారతీయ చలనచిత్ర పరిశ్రమ ఈసారి, బహుశా ప్రథమ ద్వితీయస్థానాలలో నిలబడవచ్చునని అభిజ్ఞులు అనుకొంటున్నారు. కారణం, హాలీవుడ్ లో టెలివిజన్ పోటీ వల్లగాని, డబ్బు, కాలం ఎక్కువ మింగేసే భారీ బాక్సు చిత్రాల వల్లగాని, మామూలు చిత్రాల సంఖ్య తగ్గినట్లు తోస్తున్నదనీ, అందువల్ల జపాన్ భారతదేశాలు ఇంచుమించుగానో, మించుగానో రావచ్చునని అంచనాలు వేస్తున్నారు. నాలుగైదు రోజులలో వివరాలు రావచ్చు. ఈ అంచనాలకు తగ్గట్టుగానే ఈ యేడాది భారతీయ చిత్రాల సంఖ్య బాగా పెరిగింది—మొత్తం 310. అంటే, సెలవు రోజులూ వగైరాలు మినహాయిస్తే, సగటున రోజుకు ఒక చిత్రం తయారైనట్టు అని ఒక సినిమాపత్రిక లెక్క వేసింది. గత సంవత్సరం కన్న ఈసాలు చిత్రాలు 14 ఎక్కువ. ఉత్తరాది చిత్రాలు 123 కాగా, దక్షిణ భారతానివి 187. హిందీ, బెంగాలీ, మహారాష్ట్ర, కన్నడ చిత్రాల సంఖ్య తగ్గి, తమిళ, తెలుగు చిత్రాల సంఖ్య పెరిగింది. తమిళ చిత్రాలు గత సంవత్సరం 62 నుండి ఈసాలు 78 కి, తెలుగు 35 నుండి 47 కు (డబ్బింగు సహా) పెరిగాయి.

ఎందుకిన్ని చిత్రాలు?

ఎందుకిన్ని చిత్రాలు? ఇన్నిటిలోనూ డబ్బు సంపాదిస్తున్నవెన్ని? నష్టపోతున్నవెన్ని? వాటికోసం ఈ వ్యాపారంలో మీరు 'పోస్తున్న' డబ్బు ఎంతో తెలుసా? వద్దు. తగ్గించండి అని దక్షిణ భారత సినిమా ప్రతినిధులకు మద్రాసు విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గత వారం హితబోధ చేశారు.

మీరు సినిమాపై సాలుకు 20 కోట్ల రూ.లు ఖర్చు పెడుతున్నారు. ఆరు కోట్ల రూ.లు పన్ను కడుతున్నారు. ఇంత డబ్బుతో జరిగే వ్యవహారంలో ఎన్నో చిత్రాలు నష్టపోవడం, అవి తీయడంకూడా అందుకు తగ్గట్టుగా ఉండడం చూడగా ఇది కుర్ర ప్రయత్నాలను సూచిస్తోంది అని మంత్రి సుబ్రహ్మణ్యం అన్నారు.

జనవరి 8 నుండి 10 వరకూ ప్రభుత్వంతో సినిమా ప్రతినిధులు జరిపిన చర్చలలో నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నటులు ఇతర శాఖలవారు పాల్గొని సినీ సమస్యలను వాటి సాధకబాధకాలను వివరించారు. ఆ వివరాలేమిటో వెల్లడి కాలేదు.

చలనచిత్రోత్సవాలు

విదేశాలలో భారతీయచిత్రాల పట్ల గౌరవాభిమానాలతో పాటు, ఆసియాదేశాలలో విపణివీధులు కూడా విశాలతరం అవుతున్నాయి. గత సంవత్సరంలో తొమ్మిది నెలలపాటు మన చిత్రాలు ఆర్జించిన విదేశీ ద్రవ్యం ఒకకోటి ఇరవై మూడు లక్షల రూపాయలు. '58 లో మొత్తం సంపాదన కన్న ఇది పది లక్షల రూ.లు హెచ్చు.

చలనచిత్రోత్సవాలు ఇందుకు కొంతదోహదం చేస్తున్నాయి. ఈసారి అంకారా, జకర్తా, సింగపూర్ లలో భారతీయ చలనచిత్రోత్సవాలు ఏర్పాటు చేస్తున్నారు.

ముడిఫిలిం ఫ్యాక్టరీ

1959 లో చలనచిత్రాలసంఖ్య పెరుగుతుందని ఎవరూ అనుకోలేదు. కరువు ప్రభావం ఎరిగినవారు తప్ప. '58 లోను '59 లో కొంతవరకూ పరిశ్రమను చాలా హైరాన పెట్టి తగ్గిపోయిన ముడిఫిలిం కరువుతో ఒక్కమారుగా కొత్త ఊపువచ్చి, నిర్మాతలూ చిత్రాలుకూడా పెరగడం జరిగిందని కొందరి తాత్పర్యం.

మొత్తానికి ముందు ఇటువంటి కరువులూ, అధికమాసాలూ మళ్ళీ వచ్చిపడకుండా దేశంలో ముడిఫిలిం ఉత్పత్తి కర్మాగారం నిర్మించ నిశ్చయించారు. రెండుమూడేళ్ళ చర్చలు అన్వేషణ సాగిన మీదట [illegible]



వాహినివారి 'రాజమకుటం'లో రాజసులోచన.



రౌతూ పిక్చర్సువారి "నిత్యకళ్యాణం పచ్చతోరణం'లో రమణాచలం, కృష్ణకుమారి,

గృహప్రవేశం

తెలుగు చలనచిత్ర రాజధానిలో, ఫిలిం ఛేంబర్ జనవరి 11 న గృహప్రవేశం జరుపుకొంది. 11 వేల చదరపుగజాల స్థలంలో 60 వేల రూ.ల ఖర్చుతో నిర్మించిన ఈ భవనానికి ప్రసిద్ధనిర్మాత 'విజయాధిపతి బి. నాగిరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ అజిత్ బోస్ సభకు అధ్యక్షత వహించి, ఫిలిం పారిశ్రామికులను అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

"...ఆంధ్రలో చలనచిత్ర పరిశ్రమ సాధించిన అభివృద్ధికి మేము ఎంతో గర్విస్తున్నాము...సాంకేతికంగా కూడా మీరు చాలా అభివృద్ధి సాధించారు...ఈ రోజున మీరు స్వంతభవనం నిర్మించుకొన్నందుకు చాలా సంతోషం..." అని ఫెడరేషన్ అధ్యక్షుడు అన్నారు.

శ్రీ నాగిరెడ్డి భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ-ఎప్పటికప్పుడు మారే అభిరుచులను ఆకళింపు చేసుకొంటూ, అభివృద్ధికి అవసరమైన మార్పులు చేసుకొంటూ అటు ప్రభుత్వం గౌరవం ఇటు ప్రజల అభిమానం చూరగొంటూ ఫిలిం పరిశ్రమ ముందుకు సాగుతున్నదని, అన్నారు. ఇందులో సాధకబాధకాలు, ప్రజలలో ఉన్న గౌరవాభిమానాలూ చూడకుండానే తీవ్రంగా విమర్శలు చేసే సంస్కారుల ఉద్దేశం ఏమిటో అర్థం కావటంలేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు. ప్రభుత్వం ఈ పరిశ్రమను ఇతోధికంగా ఆదరిస్తే ఇది విదేశీ ద్రవ్యార్జనకే గాక, విదేశాలలో గౌరవ ప్రతిష్ఠలను కూడా ఆర్జించి పెట్టగలదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలోనే శ్రీ అజిత్ బోస్, ఛేంబర్ నూతనభవనంలో శ్రీ నాగిరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఛేంబర్ అధ్యక్షుడు కె. వి. గంగాధర్ నూతన వస్త్రాలతో సత్కరించారు. సుందర్ లాల్ నహాతా, ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు నాసిరా కోశాధికారి జి. డి. బరూచా మొదలగువారు నాగిరెడ్డిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. అజిత్ బోస్ మాట్లాడుతూ నాగిరెడ్డి ఫిలిం పరిశ్రమకు మణిపూసవంటివారనీ, ముడిఫిలిం సమస్య విషయంలో ఆయన సాగించిన కృషి, సాధించిన ఫలితాలూ ఎన్నటికీ మరువలేమనీ అన్నారు.

ఆంధ్ర ఫిలిం ఛేంబర్‌కు 1958 జనవరి 26 న పృథ్వీరాజ్ కపూర్ ప్రారంభోత్సవం జరిపారు. సెప్టెంబరులో రిజిస్టరు అయింది. నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ, ప్రదర్శకులూ ఇందులో సభ్యులు. ఇది భారత ఫిలిం ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థగా వ్యవహరిస్తుంది.

ఇప్పుడు గాంధీనగరంలో నిర్మించిన ఈ కొత్తభవనానికి 1956 ఆగస్టులో, అప్పటి ఆంధ్రరాష్ట్ర గవర్నరు శ్రీ సి. ఎం. త్రివేది శంకుస్థాపన జరిపారు.

ఇందులో భవనం కార్యాలయం విభాగం పూర్తిఅయింది. ఇంకా అతిథుల వసతి గదులు నిర్మించవలసిఉంది.

* * *

జనవరి 12 న ఫిలిం ఛేంబరువారు ఇద్దరు కళాకారులకు సన్మానం చేశారు. ఒకరు 116 చిత్రాలలో నటించిన రేలంగి వెంకటరామయ్య, మరొకరు 1959 లో ఉత్తమ సంగీత దర్శకుడుగా బొంబాయి ఫిలిం విమర్శకుల సమితి బహుమతిని అందుకొన్న ఆదినారాయణరావు. ఈ సభకు అజిత్ బోస్ అధ్యక్షత వహించారు. బి. నాగిరెడ్డి, పి. పుల్లయ్య, పూర్ణా పిక్చర్స్ అధిపతి జి. కోమరాజు మొదలగువారు కళాకారులను అభినందిస్తూ ప్రతిభను ప్రశంసిస్తూ మాట్లాడారు. వాణిజ్యమండలి తరఫున నాగిరెడ్డి, ఆదినారాయణరావుకు రజతపేటికను, రేలంగికి వెండితో చేసిన ఫోటో స్టాండును బహూకరించారు. విజయవాడ చలనచిత్ర ప్రేక్షక సంఘంవారు సన్మాన పత్రాలు చదివి సమర్పించారు. ★



శ్రీ సరళ చిత్రవారి 'మగవారి మాయలు' చిత్రంలో రమణారెడ్డి, కృష్ణకుమారి.

చిత్రకథా చక్రనేమి

ఎక్కడో హాలీవుడ్ లో ఒక చిత్రం విడుదలయింది. దాన్లో పెద్దనటులనుకునే హాలీవుడ్ తారలున్నారు. ఒకమాదిరిగా కథకూడా మంచిదే వుంది. ఈ చిత్రం హాలీవుడ్ లో బాగా నడిచింది. డబ్బొచ్చింది...

ఈ చిత్రం బొంబాయిలోనూ విడుదల అయింది. ఈ చిత్రం హాలీవుడ్ లో బాగా పోయిందని, బొంబే వాసులు విన్నారు కాబట్టి — బొంబాయిలోనూ బాగా పోనిచ్చారు. ఒక బొంబే నిర్మాత అందులో ఏదో వున్నట్టు పసికట్టాడు. అంతంతమాత్రంగా కథను తీసుకుని, పెద్దనటులను పేర్చుకుని— అక్కడా ఇక్కడా భాలీ రూమ్ డాన్సులు బాత్ రూము డాన్సులూ గుప్పించి-పాటలు జొప్పించి - హాసుకు హైటిచ్చి పెట్టేసి విడుదలచేసేశాడు. ఈ చిత్రానికి డబ్బొచ్చింది. "ఫలానా హాలీవుడ్ చిత్రానికి అనుకరణ" అని ప్రేక్షకులు బహిరంగంగానే చెప్పుకున్నారు. ఐనా, చిత్రం చూశారు...

ఒక తమిళ చిత్రనిర్మాత ఏదో పనిమీద (బహుశా హిందీసినిమాలు చూట్టానికే వెళ్తుంటుంది) బొంబాయి వెళ్ళాడు. ఈ చిత్రాన్ని చూశాడు. అతనికి అమితంగా నచ్చింది. ఆ బొంబాయి నిర్మాతను కలుసుకుని - యీ చిత్రాన్ని తాను తమిళంలో నిర్మించుకుంటాను - అన్నాడు. బొంబాయినిర్మాత వినుక్కుని, అయిష్టంగా 'ఎస్' చేసి-దక్షిణభాగాల్లో తయారుచేసుకోటానికి గాను, ఆ చిత్రాన్ని తమిళనిర్మాతకు అమ్మేశాడు!...

తమిళనిర్మాత కథను కొద్దిగా మార్చాడు. పెద్దనటులను పెట్టుకొన్నాడు. పొడుగ్గా అతని అడుగుల డైలాగులూ, సాంఘికమే అయినా

ళ థియేటర్లలో ఆడించి విడుదలచేశాడు. లాభానికి పట్టింది డబ్బొచ్చింది.. ఇంక తెలుగులోనూ నిర్మించాలని, ఆ తమిళనిర్మాత ఊహించాడు...

ఈ తమిళచిత్రాన్ని చూసిన ఒకానొక తెలుగునిర్మాత, ఆ తమిళనిర్మాతను కలుసుకొన్నాడు. తెలుగులో తాను తీసుకుంటానని బతిమాలి బతిమాలి, బేరమాడి బేరమాడి, తెలుగులో తీసుకోటానికి హక్కులు కొనుక్కున్నాడు, సంభాషణలు మార్పిచేశాడు, టైటిల్లో ఆకారత తీర్చాడు. తాళలను పెట్టాడు. పబ్లిసిటీ ఎక్కువ చేశాడు— ఆంధ్రదేశంలో "అద్వితీయమైన" విడుదల చేశాడు!— ఈ చిత్రానికీ డబ్బొచ్చింది. అంతేకాదు శతదినోత్సవాలూ చేసుకున్నది.


దరిమిలా ఈ తెలుగుచిత్రం, మళయాళ భాషలో తయారుచెయ్యబడి, కన్నడంలో 'డబ్' చెయ్యబడి బాగానడిచింది. అప్పుడు విడుదలయిన ఆ హాలీవుడ్ చిత్రానికీ— ఈ చిత్రాలు విడుదలకావటానికిమధ్య—రెండేళ్లు గడిచినై.

ఒక హిందీ చిత్రనిర్మాత. ఈ తెలుగు చిత్రం శతదినోత్సవాలకు అధ్యక్షతవహించటానికి వచ్చి—చిత్రంచూసి, మూర్ఛపోయినంతయి— తేరుకొని— ఈ చిత్రాన్ని తాను హిందీలో నిర్మించుకుంటానని, అనుమతివ్వాల్సిందని పట్టుపట్టి బేరాలాడితే ఎక్కువ డబ్బేపోసి, కాని హిందీలో ఈ చిత్రాన్ని తయారుచెయ్యటానికి సన్నాహాలు చెయ్యసాగాడు. తెలుగులో బ్రహ్మాండమైన ఘనవిజయాన్ని పొందిన. ఒక చిత్రాన్ని హిందీలో తయారుచేస్తున్నారని విని— ఒక హాలీవుడ్ నిర్మాత— ఈ హిందినిర్మాతతో సంప్రదింపులు చేసి - ఇండో హాలీవుడ్ కో-ప్రొడక్షన్ చేదామని - భారీగా తీద్దామని ప్రతిపాదించాడు. హిందీ నిర్మాత ఒప్పుకున్నాడు. చిత్రం సగంనిర్మాణం— హాలీవుడ్ లోనూ, మిగతా సగం ఇండియాలోనూ 'షూట్' చెయ్యాలని నిర్ణయించుకున్నారు.

ఇట్లా ఒక మహోన్నతచిత్రం తయారుకాబోతున్నదని విన్న ఒక తెలుగు నిర్మాత తమిళనిర్మాత హుటాహుటిని బొంబాయి, హాలీవుడ్ 'పరుగెత్తి' వెళ్లి— ఆ చిత్రాన్ని తామూ తమభాషల్లో తయారు చేసుకుంటామని మాట్లాడి, ఎంతకు ఎంత డబ్బుపోసి కొనేశారు. ఆ చిత్రం ఇంకా 'స్క్రిప్టు' దశలో వుండగానే!

తయారు కాబోతున్న ఆ జాయింట్ ప్రొడక్షన్ చిత్రాన్ని అనుకరిస్తూ తెలుగు, తమిళభాషలలో నిర్మింపబడుతున్న చిత్రాలకు ప్రస్తుతం జోరుగా 'స్క్రిప్టు' కార్యక్రమాలు నడుస్తున్నై... ★

—ఆశ్రీ



'టాకీ పులి' కన్ను మూసింది ...

ప్రేమతో 'పాపాజీ' అనీ, భయభక్తులతో, గౌరవంతో "టాకీ పులి" అనీ అందరూ పిలుచుకొన్న చలనచిత్ర-పితామహుడు హెచ్. ఎం. (హనుమంతప్ప మునియప్ప) రెడ్డి సంక్రాంతి రోజున, తమ 81వ ఏట కాలధర్మం చెందారు.

మూకీలయుగంలోంచి టాకీలలోకి మొట్టమొదటి పాదం ప్రతిష్ఠించిన పాపాజీ విగ్రహం, ఆత్మవిశ్వాసం ఎంత పుష్టిగా ఉండేవో. అలాగు ఆయన తీసిన చిత్రాలూ అంత దర్జాగా ఒప్పాయి. 1931 లో మొట్టమొదటి తెలుగుటాకీ భక్త ప్రహ్లాద, మొదటి తమిళటాకీ కాళిదాసు ఆయన దర్శకత్వంలోనే వచ్చాయి. మొదటి భారతీయ టాకీ చిత్రం ఆలం ఆరాకు కూడా ఆయన చాలా పనిచేసి పెట్టారు. అప్పటికే, ఆయన ఉత్తరాదినకూడా గౌరవ ప్రతిష్ఠలు సంపాదించారు. అక్కడా జీవనిపించుకొన్న మొదటి దక్షిణ భారతీయుడు ఆయనే. కొల్హాపూర్ లో రెండేళ్లు స్టుడియో నడిపిన మీదట మద్రాసువచ్చి కొందరు మిత్రులతో కలసి రోహిణీసంస్థ నెలకొల్పారు రెడ్డిగారు తీసిన సాంఘికాలు గృహలక్ష్మి, సత్యమే జయం అనాలి ఆంధ్రప్రేక్షకుల గౌరవాభిమానాలు చూరగొన్నాయి. ఆ చిత్రాలు నేటి మేటినటుడు నాగయ్యను (గృహలక్ష్మి) దర్శకుడు ఎల్. వి. ప్రసాద్ (సత్యమేజయంలో దొంగ)ను పరిచయం చేశాయి. కన్నాంబ ఆ చిత్రంతో ఉత్తమ శ్రేణి నటిగా నిలబడింది. రెడ్డిగారు, శతకాల, ఆ కాలాలు ఇచ్చిప్రోత్సహించిన వారు పలువురు వృద్ధికి వచ్చారు. ఆయన మాట ఎంతకటువో హృదయం అంత మెత్తన. అభిప్రాయం అనేది వ్యాపార సమయాలను బట్టి లాభ నష్టాలనుబట్టి తప్ప కేవలం అభి[illegible]

స్థితిగతులనుబట్టి అది తిరగాబోర్లపడే యుగం రాజ్యమేలుతున్న రోజులలోనే రెడ్డిగారు అనుకున్న మాటా అన్న మాటా ఒకటేగా, మాట్లాడే వ్యవహారం చేసేవారు. అవతలవారెవ్వరైనా అయన ఉన్నదీ ఉన్నట్లు అనటానికి వెనక్కి తగ్గేవారుకాదు. ఒకసారి ఒక పెద్దమనిషి ఆయనను చూసిపోయి "మీదగ్గరకు రావాలంటేనే భయమండీ" అన్నారట.

"జో నా స. సి కే ఏ మి టి. మహామహావాళ్లే గడగడ లాడిపోతారు" అన్నారు రెడ్డిగారు పకపకనవ్వి. ఆ తర్వాత మాత్రం మహామహావాళ్ళని గడగడలాడించే వాడినికాక, సౌమ్యంగా వినమ్రుడుగా ఆయన ఆ వచ్చిన పెద్దమనిషిని ఆదరించి మాట్లాడారు.

వ్యక్తిగానేకాక దర్శకుడుగా కూడా ఆయనతత్వం బి. గృహలక్ష్మి, సత్యమేజయంవంటి ఇతివృత్తాల చిత్రాలలో ఆయన ఆత్మవిశ్వాసం, పనివాడితనంతో పాటు నాటి పట్ల ఆయనకు గల గౌరవప్రవృత్తులు కూడా విదితం అవుతాయి. ద్రౌపదివంటి చిత్రాల పోటీపడి తీయటంలో ఆయన ధైర్య సాహసాలు తేటపరిచినం విదితం అయ్యాయి.

రెడ్డిగారు ఒకతరం వ్యక్తి. ఆతరం, ఆతరహా తెలుగుసినిమాకు ఆయనతో నేఅరంభమయ్యాయి. ఏ తరహాలు ఆయనలో ఇమడలేదు. "ఇప్పుడు ఆయనతో ఆకాలం ఆతరహా పరిసమాప్తమయ్యాయి. ఉదారుడు. ధైర్యశాలి అయిన ఒకగొప్పవ్యక్తి మరణించాడు" అని ఆయన మిత్రుడు, కొన్నాళ్లు భాగస్వామి, అయిన బి. ఎన్. రెడ్డి అన్నారు.

"పాపాజీ భీష్ముడువంటివాడు... అలాగే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించిన తర్వాత వెళ్ళిపోయారు. ఆయనవల్ల నేను, నాలాగే ఎందరో కళాకారులం ఎన్నోవిధాల ఋణపడిఉన్నాము" అన్నారు నటుడు, దర్శక[illegible]

వార్తావరణం

దక్షిణభారత భాషాచిత్రాలలో ఏటేటా ఉత్తమ చిత్రాలను, నటీనటులనూ ఎన్నిక చేసి సత్కరిస్తున్న మద్రాసు చలనచిత్ర ఫిల్మ్ ఫాన్సుల సంఘం 1959 లో బహుమతులకు అర్హమైనవాటికి ఎన్నిక ఆరంభించింది. మద్రాసు ప్రిన్సిపల్ జండ్ సెషన్సు జడ్జి శ్రీ అలగిరిస్వామి అధ్యక్షుడుగా పరిశీలక సంఘాలను భాషలవారీగా నెలకొల్పింది. ఈ సారి తెలుగులో 17 చిత్రాలు, తమిళంలో 19, కన్నడంలో 5, మలయాళంలో 8, పోటీకి నిలచాయి. తెలుగుచిత్రాలు: ఆలుమగలు, అప్పుచేసి పప్పుకూడు, బాలనాగమ్మ, భాగ్యదేవత, భక్త అంబరీష, ఇల్లరికం, జయభేరి, కృష్ణలీలలు, మాయింటి మహాలక్ష్మి, మనోరమ, పెళ్లి మీద పెళ్లి, రేచుక్క—పగటిచుక్క, మాంగల్యబలం, శభాష్ రాముడు, సిపాయికూతురు, వచ్చిన కోడలు నచ్చింది, వీరభాస్కరుడు.

* * *

ప్రముఖ చలనచిత్ర నటుడు అక్కినేని నాగేశ్వరరావు, విజయవాడలో ఒక నాటకప్రదర్శన మందిరాన్ని నిర్మించ నిశ్చయించారు. ఈ నాటక మందిర నిర్మాణం నిర్వహణలతోపాటు, లలితకళా వికాసానికి దోహదం చేయగల కార్యకలాపాలు నిర్వహించే నిమిత్తం "నాగార్జున కళా సమితి" అనే పేరుతో కొందరు పెద్దలు సభ్యులుగా ఒక సంఘాన్ని నెలకొల్పారు. డిసెంబరు 28 వ దీనిని బందరులో రిజిస్టరు చేయించారు.

నాగార్జున కళాసమితి పాలకవర్గంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. సుబ్బరాజు, ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ కె వి. గోపాలస్వామి అయ్యంగార్, ప్రముఖ దర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీయుతులు పర్వతనేని బ్రహ్మయ్య, డి మధుసూదనరావు, నార్ల వెంకటేశ్వరరావు, శ్రీమతి ఎ అన్నపూర్ణ సభ్యులు. శ్రీ నాగేశ్వరరావు దీనికి యావజ్జీవ అధ్యక్షుడుగా ఉంటారు. కార్యదర్శి శ్రీ పి. రామచంద్ర కాశ్యప. కోశాధికారి శ్రీ పి బ్రహ్మయ్య జిల్లా పరిషత్తు నుండి, ప్రభుత్వం తరఫునా, లలిత కళా సంఘాల తరఫునా మరి ముగ్గురు సభ్యులను వేసుకొంటారు.

విజయవాడలో థియేటర్ నిర్మాణం, మ్యూజియం ఆవరణలో జరుగుతుందని తెలుస్తుంది దీనికి 'నాగేశ్వరరావు నాట్య మందిరం' అని నామకరణం చేసారు. రేపు ఉగాదినాడు శంకుస్థాపన, పై ఉగాదికి ప్రారంభోత్సవం జరిగించాలని మా సంకల్పం అని నాగేశ్వరరావు చెప్పారు.

వాహినీవారి భారీ జానపదచిత్రం "రాజ మకుటం" ఫిబ్రవరి 24 న విడుదల కాబోతోంది. బి. ఎన్. రెడ్డిగారు తీర్చిదిద్దిన ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, రాజసులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజనాల, పద్మనాభం, శివరావు మొదలగువారు పాల్గొన్నారు. మాటలు డి వి. నరసరాజు, పాటలు దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, కొసరాజు వ్రాశారు. సంగీతదర్శకుడు మాస్టర్ వేణు. నృత్యాలు పసుమర్తి కృష్ణమూర్తి, వేదాంతం జగన్నాథశర్మ సమకూర్చారు. కళా దర్శకుడు శేఖర్. ఛాయాగ్రహణం బి.ఎన్. (భాగ్యరేఖ) కొండారెడ్డి నిర్వహించారు.

* * *

రవుతూ పిక్చర్స్ వారి తొలి చిత్రం "నిత్యకళ్యాణం, పచ్చతోరణం" కూడా ఫిబ్రవరిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రమణా చలం, కృష్ణకుమారి, సంధ్య, హేమలత, సూర్యకాంతం, రాజశ్రీ, సీత, సి. ఎస్ ఆర్. గుమ్మడి, రమణారెడ్డి, నల్ల రామమూర్తి మొదలగువారు నటిస్తున్నారు. రచన, దర్శకత్వం పినిశెట్టి శ్రీరామమూర్తి నిర్వహిస్తున్నారు ఈ చిత్రానికి సంగీతం పెండ్యాల సమకూర్చారు ఛాయాగ్రహణం కె ఎస్. ప్రసాద్ నిర్మాత తోట కృష్ణమూర్తి. రచనాదికాలు ముందరే పూర్తిచేసుకొని నిర్ణీత కార్యక్రమం ప్రకారం పని చేస్తున్న ఈ బృందం 50 కాల్ షీట్లలో 13 రీళ్ళ షూటింగు పూర్తిచేశారు. 5 పాటలు రికార్డు చేశారు.

వీరి తరువాతి చిత్రం "నవమంత్ర సిరి" మార్చిలో ఆరంభిస్తారు. రచన దర్శకత్వం పినిశెట్టి నిర్వహిస్తారు.

* * *

ఇవాళో ఫిబ్రవరికే రాగల మరొక చిత్రం చేతనావారి "ఇల్లో పెళ్ళి" గ్రామీణ వాతావరణంలో నిలిచి చిత్రించిన ప్రేమగాథకు రచయిత అనిసెట్టి సుబ్బారావు. దర్శకుడు కె ఎస్. ప్రకాశరావు. నటులు కృష్ణకుమారి, శోభ, నిర్మల, సూర్యకళ, రమణమూర్తి, బాలయ్య, రమణారెడ్డి, ధూళిపాళ, పేరుమాళ్ళు కె. వి. ఎస్. శర్మ మొదలగువారు. సంగీత దర్శకుడు రమేష్ నాయుడు.

"ఒలియో ఒలియో పొలికోడ కూయ్.. రతనాల రాజనాల రాశి పోయండి" అనే పాటను ఇటీవల ప్రకాష్ స్టుడియోలో నృత్య రూపకల్పన చేసి చిత్రించారు. నృత్య దర్శకుడు వేణుగోపాల్, జ్యోతి బృందం పాల్గొన్నారు.

* * *

జగపతి పిక్చర్స్ వారి తొలిచిత్రం ఆరు రీళ్ళు పూర్తి అయింది

జమున, జగ్గయ్య, గిరిజ, ఛాయాదేవి, బేబీ (కృష్ణలీలలు) ఉమ, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సి. ఎస్ ఆర్ ముక్కామల, డా॥ శివరామకృష్ణయ్య సీతారాం, పాల్గొంటున్నారు కథ మాటలు సదాశివబ్రహ్మం, ఆరుద్ర, పాటలు ఆరుద్ర వ్రాస్తున్నారు. సంగీతం సుసర్ల దక్షిణామూర్తి ఛాయాగ్రహణం కమల్ ఘోష్ కళాదర్శకుడు



లలితా మూవీస్ వారి 'నాగమోహిని'లో నిరూపారాయ్.

ఎస్. కృష్ణారావు. దర్శకత్వం వి. (సతీ తులసి) మధుసూదనరావు. నిర్మాతలు వి. బాబూ రాజేంద్రప్రసాద్, బి. రంగారావు.

* * *

బి. వి. (చెంచులక్ష్మి) సుబ్బారావు కొత్త చిత్రం, జానపదం—వాహినిలో చురుకుగా తయారవుతోంది. ఎన్. టి. రామారావు, అంజలీదేవి, రేలంగి, బాలకృష్ణ, సుమ్మడి, సురభి బాలసరస్వతి నటిస్తున్నారు. రచయిత సదాశివబ్రహ్మం. సంగీతదర్శకుడు రాజేశ్వరరావు. ఆపద సమయంలో వచ్చిపడ్డ అదృష్టవశాత్తు ఒకానొక బాజాభద్రయ్య కాసేపు రాజాభద్రయ్య అయిపోయి వైభోగం మీద సవారీ చేసే సన్నివేశాలు కొన్నిటి ఇటీవల హుషారైన తీరున చిత్రించారు దర్శకుడు సుబ్బారావు. రేలంగి, బాలసరస్వతి, కొన్ని సన్నివేశాలలో బాలకృష్ణ, ఒకటి రెండిట హీరో రామారావూ కలగచేసుకొని సందడిని మరింత సందడి చేశారు.


* * *

ఎస్. ఎ. టి. వారి 'సీతారామ కల్యాణం' ఆరు రీళ్లు పూర్తి అయింది. రావణబ్రహ్మ వృత్తాంతంగా కథను ఆవిష్కరిస్తున్న ఈ చిత్రంలో ముఖ్య పాత్రను ఎన్. టి. రామారావు నిర్వహిస్తున్నారు. మండోదరిగా బి. సరోజాదేవి నటిస్తుంది. విభీషణుడు ఎ. వి. సుబ్బారావు జూనియర్. కుంభకర్ణుడు ఉదయకుమార్. నారద పాత్రను కాంతారావు ధరిస్తున్నారు. ఆంధ్రా సిస్టర్స్‌లో లక్ష్మి అనే అమ్మాయికి సీత భూమికను ఇచ్చారు. రాముడు ఎవరో ఇంకా నిర్ణయించలేదు. ఈ చిత్రానికి కథ మాటలు పాటలు సముద్రాల రాఘవాచార్య వ్రాస్తున్నారు. సంగీతదర్శకుడు గాలి పెంచల (బాలరాజు) నరసింహారావు ఇందులో శాస్త్రీయమైన బాణీలలో పాటలు చేస్తున్నారు. ఇంతకుముందు ఒకటి రెండు పాటలు రాజేశ్వరరావుగారు చేశారు. ఈమని శంకరశాస్త్రిగారి రుద్రవీణాగానసభ ఒకటి హృద్యంగా రికార్డు చేశారని తెలుస్తూంది.

ఈ చిత్రంతోపాటు ఒక సాంఘికం కూడా నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్మాత త్రివిక్రమరావు చెప్పారు.

* * *

చలన చిత్ర నృత్యదర్శకుడు వేణుగోపాల్ నిర్వహిస్తున్న నృత్యకళాకేంద్రం "ఇండియన్ బాలే సెంటర్" జనవరి 8న వాణీమహల్‌లో చతుర్థవార్షికోత్సవం జరుపుకొంది. మద్రాసు ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షతన జరిగిన సభను నటుడు శ్రీ కె. జగ్గయ్య ప్రారంభించారు. భరతనాట్యశాస్త్రప్రవీణురాలు శ్రీమతి జీవమ్మాళ్‌కు (వెల్లూరు) సన్మానం జరిపారు. తరువాత నృత్యకేంద్రం సభ్యులు, విద్యార్థులు నృత్య ప్రదర్శనా లిచ్చారు.



'రేణుకామాహాత్మ్యం' లో రమణారెడ్డి, ఆదోని లక్ష్మి.

గోల్డెన్ ఏజ్ ఆఫ్ కామెడీ

"చడీ చప్పుడూ" లేకుండా పెరిగి తిరిగిన రోజులలోనే సినిమా హాస్యం బంగారంలా ఉండేది. నిక్షేపంలా తవ్విన కొద్దీ దొరికేది. ఈ రోజున హాస్యం చేస్తాను కాసుకో మరి అని హెచ్చరించి బెదిరించి మరీ ఆపని చేసి, వాళ్ళే నవ్వేసి నవ్వించేవారిలో మంచి హాస్యగాళ్లకు కూడా డైలాగు తోడిగితేగాని హాస్యగాడి వేషం పూర్తి కావటం లేదు. మాటలలో హాస్యం లేదనీ, ఉన్నదాన్ని ఏమాత్రం వాడకూడదనీ చెప్పడం ఈ వాక్యాల తాత్పర్యం కాదు. హాస్యం అనేది దాదాపు పూర్తిగా మాటల మీద ఆధారపడిపోయి, నటనకు, హాస్య నటనకు ఆస్కారం లేకుండా చేసివేసింది. అందుకనే కాలం నాడు— మూకీలు టాకీలు అయిన కాలం నాడు—ఛాప్లిన్ భయపడ్డాడు—హెచ్చరించాడు. చలన చిత్ర కళకు శబ్దం అరిష్టమని. దృశ్యకవిత అంతరించిపోయిందనీను. శబ్దాన్నీ దృశ్యాన్నీ అద్భుతంగా వ

క

హాలివుడ చలన ...

పెట్టిన ప్రముఖులు మాక్ సెన్

"...?...". బస్టర్ కీటన్. విల్

హారీ లాంగ్ డన్, బెన్ టర్పిన్ స్టాన్ లారెల్, ఆలివర్ హార్డీలు ఆనాడు ఎంత నవ్వించారో ఈనాడూ అదే హాస్యంతో అంతా నవ్వించ గలిగారు. అంతకన్న ఎక్కువే నవ్వించారు. చెంపలు నొప్పి పుట్టి, కంటనీరు తిరిగే పర్యంతం. గుర్రం ఎక్కడం ఎక్కకపోవడం, ఒకళ్లనొకళ్లు తరుముకోవడం, పడడం, ఆశ్చర్యపడడం, లేవడం ఇవన్నీ పొట్ట చెక్కలయేలా నవ్విస్తాయి. తగవులాటలో అట భాగాన్ని భూతద్దం కింద పెట్టి తగవును పోషణ చేయడం, ప్రతీకారసమయంలో మనుషుల అమాయకత్వాన్ని, మూర్ఖతను ఘనీభవింపచేసి చిత్రించడం ఆనాటి చిత్రాలకే చెల్లాయనిపించింది. మనందరి ఆలోచనలను అలవాట్లనూ తీరుతెన్నులనూ అందమైన అతిశయోక్తులుగా చేసి చూపించిన లారెల్, హార్డీల శిల్పం నేటికీ ఉత్తమమే అనిపించింది.

హాస్యనటులందరి (టాకీలు వచ్చే వరకూ) చిత్రాల్లో హాస్య సన్ని-

పుస్తక సమీక్ష

మేల్కొన్న ఆకాశం

రచన మాదిరాజు రంగారావు. వెల రూ. 1.25 ముద్రణ సాధనా ప్రింటర్స్, హైదరాబాదు.

కావ్యాలను (నేను) స్థూలంగా రెండు రకాలుగా విభాగించవచ్చు, రసవైవిధ్యంతో, కథనశిల్పంతో ఏదో ఒక కథా వస్తువు ఆధారంగా వెలువడేది ఒకరకం. రసప్రసక్తి, కథాకమామిషూ లేకుండా వెలసేది రెండవరకం. ఇలా టూకీగా కావ్యాలను విభజించుకునే పక్షంలో మాదిరాజు రంగారావుగారి 'మేల్కొన్న ఆకాశం' రెండోరకం కావ్యమే అవుతుంది.

పేరునుబట్టే యీ కావ్యం అభ్యుదయ కవిత్వమని ఇట్టే తెలుసుకోవచ్చు. కాగా ఇది నిజంగానే ఆకాశమంత ఎత్తుపెరిగి, విశాలంగా విస్తరించుకొన్న ఊహావధి కలదై—అభ్యుదయం కవిత్వానికే పరిమితమై, ఆకవిత్వంలోంచి బయటికిరాని యీ కాలంలో మనుష్యుల కంటేముందు సర్వప్రకృతి మేల్కొంటోంది. శూన్యమైన ఆకాశం సైతం మేల్కొంటోంది—మానవుడే నిదరపడుతున్నాడు.

"శైశవప్రాయుల, ఉన్మాదుల
అలౌకిక విచిత్ర భావుకుల
స్నిగ్ధమైన మనసులు
గాయపడి బాధపడుతవేమో"

అనే ఆలోచనతో ఎంతమంది కవనం చెబుతారికి అభ్యుదయం ప్రపంచిస్తారు!

ఈ కావ్యంలో ఎ?ంటి ఇంద్రధనుస్సు, సూర్యుడు, చంద్రుడు వస్తారు. ఇవి ఏవి ఎందుకు సంకేతమో సదరు శైశవప్రాయులు, అలౌకిక భావుకులు, స్నిగ్ధమైన మనసులు (?) గలవారికి దురూహ్యం.

'ప్రేమోత్సృష్టి' వంటి పదాల ప్రయోగం, ముక్తిపక్షం వంటి పదాల పునః పునః ప్రయోగం—'చంద్రకాంతి బింబం' లాంటి మాటల కూర్పు ఈ కావ్యంలో కనిపించి బాధిస్తాయి.

ఈ రచనలో కవి కలం అదిమిపట్టి వ్రాసిన ఘట్టాలు కొన్ని చిన్న వాక్యాలలో కనిపిస్తాయి. 'ఒక పరమాణువుపై ఆధారపడిన విశ్వ సంస్కృతీ భవిష్యత్తు' వంటివి ఇందుకు తార్కాణం.

ఆకాశం ఏమిటో—ఎన్నాళ్ళు నిద్రపోయిందో, ఎందుకు మేల్కొందో, మేల్కొని ఏం చేసిందో, చేయలేకపోయిందో తెలీని ఈ కావ్యంలో 14 వ ఖండంనుంచి స్వాగతత్వమూ, చల్లదనమూ కలని 'అవ్యక్త మధురిమ' ను పఠితకు ప్రసాదిస్తాయనటంలో సందేహం లేదు.

—శుభశ్రీ

* * *

ఐదు మొగ్గలు, పది పిందెలు

(బాల రచనలు) రచన: సి. ఆర్. దాసు ప్రచురణ. రావి శోభనాద్రి చౌదరి, క్లాత్ మర్చంటు, గుడివాడ. క్రౌన్‌లో 60 పేజీలు. వెల: 50 న. పై.

పిల్లలకోసం గానూ సి. ఆర్. దాసు రచించిన ఐదు నాటికలూ (మొగ్గలూ) పది గేయాలూ (పిందెలు) ఈ పుస్తకంలో వున్నై. ఇందులో కొన్ని నాటికలు రేడియోలో ప్రసారితమైనవి. ఐతే, 'ప్రదర్శన కోసం' అన్న నాటికలు బొత్తిగా చిన్నవి. ఈ నాటికలు ఎవరయినా ప్రదర్శిస్తే, 'చూదాం' అని ఎంతో సేపుగా కూచుని వున్న ప్రేక్షకులు తెరఎత్తితే సర్దుకుని కూచునేసరికి, తెరపడిపోయి నాటిక అయిపోతుంది. అంత మరీ చిన్న నాటికలుగా కాకుండా, 20 నిమిషాలూ, అరగంటా వచ్చేటట్లున్నా రాసి వుండాల్సిందనిపిస్తుంది. పోతే, నాటికలకోసం తీసుకున్న ఇతివృత్తాలు కూడా, ఇంకా నీతివంతమైనవీ, వినోదాత్మకమైనవి తీసుకుంటే ఇంకా బాగుండేది. అప్పుడుగాని పిల్లల నాటికలకు పరిపూర్ణత వుండదు. దాసుగారు ముందుముందు పిల్లల నాటికలురాస్తే, ఇవి సవరించుకోటం అవసరమనిపిస్తుంది. (అంతేకాదు పుస్తకం ఆకర్షణీయంగా వుండేట్టు కూడా చెయ్యటమూ అవసరమే.)

గేయాలూ, పాటలూ బాగున్నాయి. "జాతి నేతలకు జేజేలు" అన్నపాట అన్నిటికంటే బాగుంది. కానా—

"వేల సంఖ్యలో వెళ్ళిరి జైళ్ళకు
దేశమాతకై దేహము లిచ్చిరి
త్యాగము లెన్నో తెగజేసినయా
అగపడని వీరులందరికినీ మా జేజేలు"

అన్న ఆఖరి చరణంలో 'దేహములు', 'తెగజేసిన' వంటి పదాల ప్రయోగంవల్ల 'ఏదో మాటవేసి తోసేద్దాం' అనే నిర్లక్ష్యభావం కనిపించటంమాత్రం బాగుండలేదు!

శ్రద్ధ తీసుకొంటే, దాసుగారు పిల్లల కోసం మంచి పాటలు పాడగలరనీ, మంచి నాటికలు రాయగలరనీ ఎంతైనా అనిపిస్తుంది. "ముందు ముందు ఇంకెన్నో పువ్వులూ కాయలూ పండ్లూ పిల్లలకందించగలడని నమ్ముతున్నాను" అని—ఈ పుస్తకానికి 'తిలకం' దిద్దిన వి. వి. నరసింహారావుగారు చెప్పనే చెప్పారు కూడానూ.

—సుకుమార్

గమనిక

ఈ సంచిక 17 వ పేజీలో "దొంగ" కథ రచించినవారు టి. వి. రత్నావళి అని గమనించ ప్రార్థన.

చదరంగం

15.వ సమస్యకు పరిష్కారం

మా—గు 1. రా × బ అయితే; 2 మా—శ 5. రా × గు (మ 7) అయితే; 2. మా—గు 7 దా.

రా × గు (శ 7) అయితే 2. మా—ఏ 7 మా.

క్రీడా రంగం:

నాలుగో టెస్టులో నగుబాటు

నాలుగవ టెస్టు నాలుగు రోజుల్లోనే సమాప్తమైనది. ఒక ఇన్నింగ్సు తేడా పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అవలీలగా విజయం సాధించినది. భారతీయులు వరుసగా రెండు పర్యాయాలు బాట్ చేయవలసి వచ్చినది. రెండు పర్యాయాలూ విఫలమైనారు. ఈ విధంగా గత చరిత్ర పునరావృత్తం అయినది.

మొదటి టెస్టులో (ఢిల్లీ) ఓడిపోయిన భారతీయులు కాన్పూర్‌లో జరిగిన రెండవ టెస్టులో ఆస్ట్రేలియాను ఓడించారు. దానికి అదృష్టం కారణం కాదని ఋజువు చేయడానికి అన్నట్లు మూడవ టెస్టు (బొంబాయి) లో సమఉజ్జీ అయినారు. దానితో దేశంలో అంతటా ఉత్సాహం రేకెత్తినది. భారత జట్టుపై కోట్లకొలది అభిమానులు కొండంత ఆశ పెట్టుకొన్నారు.

ఇప్పుడు పరిస్థితి అంతా మారిపోయినది. తిరిగి దేశంలో అంతటా నైరాశ్యం అలముకొంటుందనడంలో అతిశయోక్తి లేదు. ఈలాంటి పరిణామం సంభవించడానికి కారణమైనవారిని నిందించడం సులభం. అలాంటి విమర్శ ఎంత సమంజసమైనా మనం ఆశించే ప్రయోజనం చేకూరడానికి అది దోహదమివ్వదు.

అంతటి ఆశాభావం జనింపచేసిన సామర్థ్యం ఉన్న మన ఆటగాళ్లు రెండు పర్యాయాలు విఫలం కావడానికి గల కారణం ఏమిటి?

మనదే పైచేయిగా ఉన్నప్పుడు మన శక్తిసామర్థ్యాలు ప్రదర్శించడం తేలిక. పరిస్థితే అందుకు అనుకూలంగా ఉంటుంది. కాని పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పుడు? దానిని అధిగమించి క్రిందయిన చేయి పైకి తీసుకొని రావటానికి నిజమైన గొప్పతనం అవసరం అవుతుంది.

బొంబాయి టెస్టులో రెండు పర్యాయాలు అలాంటిఘనత ప్రదర్శించిన అబ్బాస్ అలీ బేగ్ నాలుగవ టెస్టులో పాల్గొనలేదు.

ఘనకార్యాలు చేయకపోయినా పుష్కలంగా అనుభవం గడించిన పాలీ ఉమ్రిగర్ గాయపడి విరమించుకోవలసి వచ్చినది. అస్వాస్థ్యం మూలంగా మొదటిఇన్నింగ్సును పంకజ్ రాయ్‌తో కలిసి ప్రారంభించేస్థితిలో నారీకంట్రాక్టర్ లేరు. మూడు టెస్టులలో రామ్‌చంద్‌ను వరించిన 'టాస్' ఈ పర్యాయం బెనాడ్‌ను ఎన్నుకొన్నది.

టెస్టు ప్రారంభమే ఈవిధంగా కొంత నిరాశాజనకంగా ఉన్నది. దానికి తగ్గట్లు రాయ్ ఇట్టే అవుటు అయ్యారు. రెండవ ఇన్నింగ్సులోనూ రాయ్ అదేవిధంగా ఆట నుంచి నిష్క్రమించారు.

ఎంతటి సమర్థులు అయిన ఆటగాళ్లు ఉన్నా ఇన్నింగ్సు చాలామట్టుకు ఓపెనింగ్ బాట్స్‌మన్‌పై ఆధారపడి ఉంటుంది. రాయ్ వైఫల్యం ప్రభావమే ఈ పరిణామం అన్నా ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

ఇక తతిమ్మావారిలో మొదటి ఇన్నింగ్సులో కుందెరామ్, రెండవ ఇన్నింగ్సులో నారీకంట్రాక్టర్ ఎదిరిపక్షం బౌలర్లను ప్రతిఘటించి చాలాసేపు నిలిచినా ప్రయోజనం లేకపోయినది.

కాప్టన్‌గా నియమితులైన రామ్‌చంద్ నాలుగు టెస్టులలోనూ కూడా బౌలింగులోనేమి, బాటింగులోనేమి తన నాయకత్వానికి తగుసామర్థ్యం ప్రదర్శించలేకపోయారు.


ఈ లోపాలను సవరించుకోవకపోతే కలకత్తాలోజరిగే ఆఖరి టెస్టులో కూడా మన బృందానికి ఓటమి తప్పదు. ఆ టెస్టులో విజయం సాధించకపోతే మనం ఆస్ట్రేలియా జట్టుతో సమఉజ్జీ కాలేము. అది డ్రా అయినా మొత్తంమీద ఆస్ట్రేలియాకే విజయం సిద్ధిస్తుంది.

మిల్కాసింగ్, జయసింహ, నాడ్, సలీమ్ మున్నగు ప్రతిభావంతులైన యువకులకు స్థానం కల్పించడంద్వారా ఈ నీరసం తొలగిపోతుందని, మన జట్టు విజయం సాధించగలుగుతుందని ఆశించుదాము.

ఆస్ట్రేలియా ఆటగాళ్లలో ముఖ్యంగా అలెన్ డేవిడ్సన్, రిఛీ బెనాడ్ (కాప్టన్) భారత జట్టు రెండు ఇన్నింగ్సులోనూ గొప్పగా బౌల్ చేసి తమ జట్టుకు విజయం చేకూర్చినారు. వారి పట్టుదలను ప్రతిభను ప్రశంసించక తప్పదు. ★

—కామరాజు

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 13



ఆధారాలు

అడ్డము

2. పొడుగువల్ల ఉపాయం స్ఫురిస్తుంది.
3. ఇది ఎవరిది? జవాబుగా పడవే అవ చచ్చు.
6. ఈ వద్యంవలన అల్లరి తప్పదు.
7. ఏదైనా చాటించటముకు ఇది వేస్తారు.
8. ఇది తెలిస్తే రహస్యం తెలిసిపోయి నట్లే
10. కాలితో చేసేదికోరు.
11. అద్దంలో చూసేదాని శత్రువు విషాదంగా వినిపిస్తుంది.
12. కతులలో కోణాలో వక్రమైపోతుంది.
14. తులాపాలాంటిదే.
18. రవముతో కూడినది దగ్గర
19. జనము చెల్లాచెదరైనది.
20. కొంచెము తేడాతో చుక్క.
21. స్థూలంగా చేసి సూక్ష్మంగా చూస్తే తగిలేది.

నిలువు

1. వరిగత్తిం అనేవారికి ఒద్దిక నిపిస్తుంది.
2. దుర్వాసుని రొండ కకుంతల చేసిన పొరపాటు వలన కలిగినది.
4. వేటాడేవాడు వేటకు వెళ్ళే అడవి.
5. కలికికి కొమ్ములు తిరిగి పంతోషం వచ్చి చెదిరింది.
9. ములుకులాంటి పలుకువలన దుఃఖించు
10. అద్భుతమైనది.
13. మూడు స్వరాలమధ్య ఊ వచ్చి గడుసైంది.
15. నోట్లో నీళ్లు.
16. నకలు కాదు.
17. మన్నన ఉన్న జాతి.

గతవారం గొలుసుకట్టుకు జవాబులు

అ. నాగలి, ఆ. పారిజాతం. ఇ. కిటికీ, ఈ. పాయ, ఉ. పదిలము, ఊ. వేలు, ఎ. తపుడు, ఏ. అరువు, ఐ. ఖగోళము, ఒ. పాదుకలు, ఓ. పెరుగు, ఔ. కరవాలము, అం. వరుస, అః. మణిపురము, క. కోరు. ఖ. వినోదము, గ. బావ, ఘ. పోటక, చ. టోపీ, ఛ. టపా, జ. అభిరాముడు, ఝ. ముడమ, ట. మూక, ఠ. వర్తులము, డ. కలువ.

వీటిలో ఆయా అంకె గడులలోని ఆయా అక్షరాలు వరుసగా కలిపి చదివితే "నా పాటియ పదివేవురు గోపాలురు కలరు సమర కోవిద బాహాటోపా భిరాము మూర్తులు..." వరకు భారతపద్యం వస్తుంది. (దుర్యోధనుడు కృష్ణుని సహాయం కోరి వచ్చిన ఘట్టంలోనిది.)

అదీ ఇదీ

రహదారి దారి

1961 నాటికి మనదేశంలో 1,44 000 కిలోమైళ్ళ పెద్ద రహదారులు, 2 35.000 కిలోమైళ్ళ గ్రామీణమార్గాలూ ఉంటాయి. అంటే సగటున నూరు చదరపుమైళ్ళ ప్రాంతానికి 36 మైళ్ళరోడ్లు. వచ్చే ఇరవైఏళ్లలో వీటిని రెట్టింపు చేయడానికి ఒక పెద్దపథకం వేశారు. దానిప్రకారం 2,76,000 మైళ్ళ రోడ్లు వేయడానికి ఐదువేలకోట్ల రూ. లు అవ్వుతుందని అంచనా. ఈ పథకాన్ని కేంద్ర రహదార్లశాఖ సూత్రప్రాయంగా ఆమోదించింది. చూడవలసింది ఒకటే: ఈ దార్లు వేయడానికి ఇంత డబ్బు సముపార్జనదారి.

పదిలక్షల గాలిపటాలు


ఉత్తరాదిన సంక్రాంతికి గాలిపడగలు ఎగురవేయడం ఒక ఆచారం. ఆబాలగోపాలం ఈ వేడుకలో పాల్గొంటారు. మొన్న పండుగనాడు ఒక్క అహమదాబాద్ నగరంలోనే పదిలక్షలగాలిపటాలు అమ్ముడుపోయాయి. రంగురంగుల గాలిపటాలు ఒకదానితో ఒకటి పోటీచేస్తూ ఒకటి కొకటి పేటీ చేసుకొంటూ ఆకాశాన్ని గంద్రగోళం చేసేసరికి, పక్షులన్నీ బెంబేలెత్తిపోయి చెట్లమీదకు చేరుకుని చూస్తూ ఉండిపోయాయి.

ఋణగ్రహణం

వడ్డీకి అప్పులు ఇచ్చే ఒక పఠానుకు, ఎందుకో ఇద్దరు పెద్ద మనుషుల ముఖారవిందాలు నచ్చక అప్పు ఇవ్వనన్నాడు. అయితే తీరికే ఇవ్వవలసిందని వాళ్ళిద్దరూ కొలాబా(బొంబాయి)లోని థామస్ వీధిలో అతన్ని అటకాయించి 170 రూపాయిలు దోచుకున్నారు.

* * *

ఆల్గా అనే జాతికి చెందిన నాచునుండీ గాని మొక్కలనుంగాని తీసిన ఒక రసాయనిక ద్రవ్యం కలిసిన నీటిని, అత్యవసర సందర్భాలలో రక్తం బదులుగా ఉపయోగించి మానవ శరీరంలోకి ఎక్కించి ఆపద గడవవచ్చునని జాపనీస్ శాస్త్రజ్ఞులిద్దరు ప్రకటించారు.



చిత్రం: ఎగ్గొని శ్యామసుందర్, గుత్తి.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, 8 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad